Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




| విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 | సంచిక : 70 | శుక్రవారం | ఫిబ్రవరి 13, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 01 | Issue No : 70 | Friday | 13 FEBRUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## శాసనసభలో ప్రభుత్వ కుట్ర



- అందుకే ఏకైక ప్రతిపక్ష పార్టీ లిఅయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు
- మండలిలో మంచి సంఖ్యా బలం ఉంది
- అక్కడ ప్రజా సమస్యలపై గట్టిగా గొంతెత్తాలి
- ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించాలి
- లడ్డూ ప్రసాదం విషయంలో చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టించి దానికి రెక్కలు కట్టారు
- వైయస్సార్‌సీపీపై నిరంతరం బురద జల్లుతూ దుష్ప్రచారం చేస్తున్నారు
- లడ్డూ వ్యవహారంలో సమాధానం చెప్పాల్సింది, ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబే
- చంద్రబాబు హయాంలోనే ట్యాంకర్ల సరఫరా
- రిజెక్ట్ అయినా నెయ్యి మళ్లీ టీటీడీలోకి వచ్చింది చంద్రబాబు హయాంలోనే
- సీబీఐ సిట్ ఛార్జిసీటుకు సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే
- కూటమి ప్రభుత్వ పాలనంతా స్కామ్‌ల మయం
- విశాఖలో రూ.5 వేల కోట్ల భూమిని చంద్రబాబు తన బంధువుకు కట్టబెట్టారు
- గతంలో ఏనాడూ, రాష్ట్రంలో అలా జరగలేదు
- ఏ ముఖ్యమంత్రి ఇలా బరితెగించలేదు
- వీటన్నింటినీ మండలిలో గట్టిగా నిలదీయాలి
- పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : శాసనసభ, మండలి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమయ్యారు. సభలో అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన మండలి సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏమన్నారంటే"

2 మిగతా..



## వైసీపీ వర్సెస్ మంత్రి లోకేష్

## మండలిలో రచ్చ రచ్చ...

- యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం
- ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది
- విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం
- ఐదు కంపెనీల ద్వారా 65వేల మందికి ఉద్యోగాల కల్పన
- భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు
- విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు
- ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి
- అప్పుడు ఏ చర్చకైనా సిద్ధం
- పరిశ్రమలకు 99 పైసలకే భూ కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో మండలిలో వాడీవేడి చర్చ
- వైసీపీ సభ్యుల ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చిన మంత్రి లోకేష్
- మండలి నుంచి వైసీపీ సభ్యుల వాకౌట్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం. ఐదు కంపెనీల ద్వారా 65వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. భూముల కేటాయింపుల్లో మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు. విమర్శించాలనుకుంటే కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు. ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి. అప్పుడు ఏ చర్చకైనా సిద్ధమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పరిశ్రమలకు 99 పైసలకే భూ కేటాయింపులపై ప్రశ్నోత్తరాల సమయంలో మండలిలో వాడీవేడి చర్చ జరిగింది. వైసీపీ సభ్యుల ఆరోపణలకు మంత్రి ధీటుగా సమాధానం ఇచ్చారు. గత 20 నెలల కాలంలో పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, ఇతర సంస్థలకు 99 పైసలకు కేటాయించిన భూముల వివరాలు, కుదుర్చుకున్న ఎంవోయూలు, పరిశ్రమల వారీగా భూముల కేటాయింపులు, ధరల వివరాలపై శాసనమండలిలో వైసీపీ సభ్యులు తూమాటి మాధవరావు, వరుదు కల్యాణి, డా.పండుల రవీంద్రబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

2 మిగతా..

## వీధుల నుండి పార్లమెంటు వరకు, పోరాటం కొనసాగుతుంది

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

న్యూఢిల్లీ : వీధుల నుండి పార్లమెంటు వరకు, తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హెచ్చరించారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సార్వత్రిక సమ్మె కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా 30 కోట్ల మంది సమ్మెలో భాగస్వామ్యమయ్యారు. గురువారం కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. వీధుల నుండి పార్లమెంటు వరకు, తమ పోరాటం కొనసాగుతుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ వాణిజ్య ఒప్పందం, కార్మిక చట్టాలు, మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టాన్ని లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ట్రేడ్ యూనియన్లు, రైతులు, కార్మికులు వీధుల్లో ఆందోళన చేపట్టారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు."

2 పేజీలో..



## ఫ్రాన్స్ నుంచి 114 రాఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డిఏసి అమనుతి



న్యూఢిల్లీ : ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ అనే ఏరోస్పేస్ కంపెనీ నుంచి 114 రాఫెల్ యుద్ధ విమానాలను కొను గోలు చేయాలనే రక్షణశాఖ ప్రతిపాదనకు కేంద్రం అనుమతించింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ భారత పర్యటన కొన్ని రోజుల ముందు కేంద్రం యుద్ధవి మానాల కొనుగోలుకు అనుమతించడం గమనార్హం. డిఏసి (డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్) ఆమోదం తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన ఉన్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సిసిఎస్) తుది ఆమోదం తెలపాల్సి ఉంది.

- మిగతా 2లో..



## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు

వివరాలు 2లో..



## బడ్జెట్ సమావేశాల్లోపు తల్లికి వందనం బకాయిలు చెల్లించాలి

### శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : తల్లికి వందనం పెండింగ్ బకాయిలు బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు చెల్లించాలని మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి రూ. 15 వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం, మొదటి ఏడాది పూర్తిగా ఎగనామం పెట్టడమే కాకుండా రెండో ఏడాది కేవలం రూ. 13వేలే ఇచ్చి చేతులు దులిపేసుకుందని.. 15 శాతం మందికిపైగా విద్యార్థులకు రూ. 8 వేలు, రూ. 9 వేలు మాత్రమే ఇచ్చారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. కంపెనీల ఏర్పాటు పేరుతో రాష్ట్రంలోని విలువైన భూములను 99పైసలకే చంద్రబాబు తన బినామీలకు ఇష్టారాజ్యంగా దారాదత్తం చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం భూకేటాయింపుల విషయంలో నిబంధనలు పాటించడం లేదని ఆరోపించారు.

2 మిగతా..

ఆయన ఇంకా ఏమన్నారంటే..

**భూములు ఉచితంగా రాసిచ్చేస్తే పారిశ్రామికాభివృద్ధి జరిగిపోతుందా?**

శాసనమండలి ప్రశ్నోత్సరాల సమయంలో రెండు అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. కంపెనీల ఏర్పాటు పేరుతో 99 పైసలకే భూములు ఇష్టారాజ్యంగా కట్టబెట్టడంతోపాటు సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యుడు, ఎంపీ భరత్‌కి చెందిన గీతం కాలేజీ రూ. 5వేల కోట్ల



## సంక్రాంతి లక్కీడ్రా కేసులో అంబటికి రిమాండ్


ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : సంక్రాంతి లక్కీ డ్రా కేసులో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. 2023లో సత్తెనపల్లిలో సంక్రాంతి సంబరాల సందర్భంగా అంబటి లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్ల ద్వారా పింఛనుదారుల నుంచి రూ.200 చొప్పున అక్రమంగా వసూలు చేసి, వారికి బలవంతంగా లాటరీ టికెట్లు అంటగట్టారన్న ఆరోపణలు ఉన్నాయి.

2 లో

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన సినీ నిర్మాత బండ్ల గణేష్

- సీఎం చంద్రబాబు కోసం తిరుమలకు పాదయాత్రగా వెళ్లి మొక్కు చెల్లింపు
- పాదయాత్ర తీరును అడిగి తెలుసుకున్న సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో బండ్ల గణేష్ గురువారం కలిశారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై 2023లో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపింది. సీఎం చంద్రబాబు జైలు నుంచి విడుదలై ముఖ్యమంత్రి అయితే తిరుమలకు పాదయాత్రగా వస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. 2024లో జరిగిన ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు 4వసారి సీఎం అయ్యారు. సంకల్ప యాత్ర పేరుతో షాద్‌నగర్ ఇంటి నుంచి జనవరి 19న పాదయాత్ర చేపట్టి ఈ నెల 10వ తేదీన తిరుమలకు చేరుకున్నారు. 23




రోజుల పాటు 535 కి.మీ మేర బండ్ల గణేష్ పాదయాత్ర సాగింది.

- మిగతా 2లో..

ప్రజాభూమి

శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026


## సంపాదకీయం

# దివాలా పథకాలకు అడ్డుకట్ట వేసేదెవరు

ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా..అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పుడు జీతాలు కూడా అప్పులు చేసి ఇవ్వాల్సి వస్తోంది. విపక్షంలో ఉన్నవారు మరిన్ని ఉచిత పథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఏమేమి చేశామో అని కాంగ్రెస్ వివరించింది. విపక్ష బిఆర్ఎస్ మాత్రం ఇవ్వని జాబితా చదివింది. తులం బంగారం ఇద్దామా..స్కూటీలు ఇద్దామా..పెన్షన్లు నాలుగు వేలు ఇద్దాం అంటూ నిలదీశారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. ఇకపోతే ఇప్పటి లక్షా 25కోట్ల అప్పులు చేశారని అంటున్నారు. పెన్షన్ల బకాయిలు చెల్లించడం లేదు. ఏపీలో జగన్ కూడా ఇదే తరహాలో ఫలానా పథకం ఆగిపోదని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు కూడా చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంప ముంచుతున్నా ,రాష్ట్రాలు దివాలా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ఉచితాలను చితాలు మరచి ఎప్పటి కప్పుడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేనప్పుడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకొచ్చాక వాటినే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడం కన్నట్లు పథకాలను ఉచితాలను ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పుకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కడం సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వలేనంటే మళ్ళీ అప్పులు బేబరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయకపోవడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికలు ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే పథకాల అమలు చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఓటు కొనుక్కోవడం. ఓటు అమ్ముకోవడంగా అని చెబితే వినే వారెవరూ లేరు. ఉచితాల పందేరంలో రాజకీయ నాయకులకు బందుప్పు కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పులు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పుడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఓటర్లకు ఆశ పెట్టి తాత్కాలిక లబ్ధిని చేకూర్చడం ఎంతవరకు సబబో నేతలు ఆలోచన చేయడం లేదు. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా ఫలితం లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను ఖాళీ చేస్తూ తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించడం లేదు. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఆధునిక భారతదేశ ఆధారిత యుగంలోకి జారిపోతోందని ప్రధాని నరేంద్ర మోడీ ఒకా నొక సందర్భంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించలేమని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గతంలో హెచ్చరించారు. అనాడు దీనిని అనేక రాజకీయపార్టీలు కూడా వ్యతిరేకించాయి. మోడీకి సంక్షేమం పట్ల సానుకూల వైఖరి లేదని విమర్శించారు. కానీ ఎంపీ ఎన్నికల్లో బీజేపీ ఆ తర్వాత ఏదాది మధ్యప్రదేశ్‌లో లక్ష్మిమోహనాపథకం క్రింద మహిళలకు నెలకు రూ.1250 చొప్పున చెల్లిస్తూ, క్రమంగా దాన్ని రూ. 3వేల వరకు పెంచుతామని భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. మొన్న మహారాష్ట్రలో కూడా ఇదేవిధంగా ఇలాంటి పథ కాన్నే ప్రకటించారు. బీహార్‌లో కూడా ఇలాంటి పథకంతోనే గట్టెక్కారు. అంతకు ముందు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూడా అంతేచేసింది. దీన్నిబట్టి ఉచితాలను వ్యతిరేకించినవారే సమయానుకు కూలంగా వాటిని మళ్లీ తెరపైకి తెస్తున్నారు. నగదుబదిలీ వల్ల ప్రజల వినియోగ సామర్థ్యం పెరిగి ఆర్థిక వ్యవస్థకు ఎంతో కొంత తోడ్పాటునందించగలదనే వాదన ఒకటి ఉన్నది. అయితే ఉచిత మంత్రం అన్నిసార్లూ అందరికీ ఉపయోగపడదన్నది నిన్న మొన్నటి ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో జగన్ వంటి వారి ఓటమిని ఆపలేకపోవచ్చు. అందుకే అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి స్థాయికి తీసుకొన్ని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఏపీల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించకపోతే పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. ఎన్నికల సంఘం కూడా ఈ పథకాల ప్రకటనలను నిషేధించాలి. ఒకసారి ఉచిత పథకాలు ప్రవేశ పెట్టాక వాటిని సమీక్షించుకునేం దుకు ఏ ప్రభుత్వం ముందుకు రావడం లేదు. కిలో రూపాయి బియ్యం ఇందుకు ఉదాహరణ.

### వైసీపీ వర్సెస్ మంత్రి లోకేష్

# మండలిలో రచ్చ రచ్చ...

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5 కంపెనీలకు 99 పైసలకు భూమి కేటాయించాం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు 99 పైసలకే మొత్తం భూములు కేటాయించాం. ఏయే కంపెనీ ఎన్ని ఉద్యోగాలు కల్పించనుందో కూడా ప్రభుత్వ సమాధానంలో పొందుపర్చాం. కాగ్నిజెంట్ కు భూమి కేటాయించినప్పుడు 8వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కానీ భూమిపూజ సమయంలో 25వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఎనర్జీ, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఐఎన్ఐ, ఐటీ అండ్ కామర్స్, ఏపీసీఆర్డీయే, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్, టెక్స్ టైల్, ఎడ్యుకేషన్, హెల్త్ పాలసీల కింద ఆయా సంస్థలకు భూములు కేటాయించడం జరిగింది. ఐదు కంపెనీలకు మాత్రమే 99 పైసలకు భూములు కేటాయించాం.

**పరిశ్రమలకు భూములు కేటాయింపుపై వాడీవేడి చర్చ**

విశాఖలో కోట్లాది రూపాయల విలువైన భూములను 99 పైసలకే ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఎలా కేటాయిస్తారంటూ వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. దీనిపై మంత్రి నారా లోకేష్ ధీటుగా సమాధానం ఇచ్చారు. మంత్రి స్పందిస్తూ.. హైదరాబాద్ లో రహేజా మైండ్ స్పేస్ కు ఆనాడు 97 ఎకరాలను చంద్రబాబు గారు కేటాయించారు. వారు 21 బిల్డింగ్ ల ద్వారా 10వేల మిలియన్ స్వేర్ ఫీట్ నిర్మాణం చేశారు. నేడు ఒక్క మైండ్ స్పేస్ లోనే ఐటీ రంగంలో లక్ష మంది పనిచేస్తున్నారు. అనేక ప్రముఖ కంపెనీలు అక్కడ కొలువుదీరాయి. రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలు జీసీసీలకు అవసరమైన భవనాలు నిర్మించి అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. వారు ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తారు. వారికి పారదర్శకంగా భూములు కేటాయించాం. బెంగళూరులో ఏఎన్ఎస్ఆర్ సంస్థ నిర్మించిన జీసీసీ సెంటర్ ను నేను స్వయంగా చూశా. ఈ ఒక్క కంపెనీ 150 జీసీసీలను నిర్మించడం జరిగింది. సుమారు లక్షా 40వేల మంది ఆయా జీసీసీల్లో పనిచేస్తున్నారు. భూముల కేటాయింపు విషయంలో ప్రతి కంపెనీని అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, మంత్రుల సంఘం క్షుణ్ణంగా సమీక్షించడం జరుగుతుంది. అనంతరం కేబినెట్ ఆమోదంతో భూములను కేటాయించడం జరుగుతుందన్నారు.

**క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూముల కేటాయింపు**

గతంలో 99 పైసలకే వేరే కంపెనీకి భూమి ఇచ్చారని ఆరోపించారు. నిరూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్ చేస్తే పారిపోయారు. క్రెడిబులిటీ ఉన్న కంపెనీలకే 99 పైసలకు భూములు ఇస్తున్నాం తప్పే ఆయారాం గయారాం కంపెనీలకు ఇచ్చేందుకు మేం సిద్ధంగా లేం. అంతకుముందు వైసీపీ సభ్యుల తీరును మంత్రి అచ్చెన్నాయుడు తప్పుబట్టారు. పరిశ్రమలకు భూముల కేటాయింపులపై చర్చకు సిద్ధమని, ప్రశ్నోత్తరాలు గంటలోనే ముగించాలని నిర్ణయం తీసుకున్నందున బీఏసీలో చర్చించి ఈ అంశంపై లఘు చర్చ చేపట్టాలని చెప్పారు. ప్రశ్నకు సంబంధం లేనివి అడగడం వల్ల సమయం వృధా అవుతోందన్నారు.

**భూముల కేటాయింపు విషయంలో**

**వైసీపీ పిల్ పై కోర్టు మొట్టికాయలు వేసింది :** మంత్రి లోకేష్ సమాధానం సమాధానం పట్ల వైసీపీ సభ్యులు అభ్యంతరం లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. టీసీఎస్, కాగ్నిజెంట్, మదర్సన్, రహేజా, ఏఎన్ఎస్ఆర్ సంస్థలకు భూములు ఇవ్వకూడదా అంటూ ప్రశ్నించారు. భూముల కేటాయింపుపై వైసీపీనే కోర్టులో పిల్ వేయించారని, కోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు. విశాఖలో రహేజా రియల్ ఎస్టేట్ సంస్థకు 99 పైసలకే 27.1 ఎకరాలను ఎలా కేటాయిస్తారని వైసీపీ సభ్యులు మాధవరావు, వరుదు కల్యాణి ప్రశ్నించారు. అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి 99 పైసలకే భూములు కట్టబెట్టాలని ప్రయత్నించారని ఆరోపించారు. వైసీపీ సభ్యుల ఆరోపణలను మంత్రి లోకేష్ ధీటుగా తిప్పికొట్టారు. తాము 5 కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించామని, ఆరో కంపెనీ పేరు ప్రస్తావించినందున ఆధారాలు బయట పెట్టాలని, ఆరోపణలు చేసి బయటకు వెళ్లడం కాదని సవాల్ చేశారు. లేనిపక్షంలో తమ ప్రకటనను ఉపసంహరించుకోవాలని మంత్రి లోకేష్ పట్టుబట్టారు. ఉర్సాకు తాము ఎలాంటి భూములు కేటాయించలేదని మరోసారి స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ.. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకే పరిశ్రమలకు తక్కువ రేటుకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఉర్సా విషయంలో వైసీపీ సభ్యుల ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు.

**లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి**

వైసీపీ సభ్యుల అరుపులు నేపథ్యంలో మంత్రి లోకేష్ కలుగచేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ సభ్యులు వినేందుకు ఓపిక పడితే సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు అరుస్తున్నారు. సమాధానం చెప్పాలా, వద్దా? నేడు దేశానికి వస్తున్న రూ.100 పెట్టుబడుల్లో 25.3 రూపాయలు ఏపీకి వస్తున్నాయన్నారు. వైసీపీ సభ్యులు అరుపులపై స్పందిస్తూ.. లెక్కల్లోకి వెళితే 151 కాస్తా 11 అయ్యాయి. టీం 11 తయారైంది. దీనిపైనా చర్చిద్దామా? 2014 నుంచి 2019 వరకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరించిందో చూశాం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచింది. అమర్ రాజాను రాష్ట్రం నుంచి తరిమేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ ఎక్కడికీ వెళ్లలేదు. వైసీపీ సభ్యులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదు. ఆర్సెల్లార్ మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వస్తుంది. మేం భూములు కేటాయించాం. పర్యావరణ అనుమతులు వచ్చాయి. 17 నెలల్లోనే మేం వారిని రాష్ట్రానికి తీసుకువచ్చాం. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ రాబోతోంది. విశాఖలోనే రెండో స్టీల్ ప్లాంట్ ను నిర్మించబోతున్నాం. వైసీపీ సభ్యులు ఎందుకు కంగారు పడుతున్నారు. అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతాం. మాధవరావు గారికి కొంచెం బీపీ ఎక్కువైంది. బీపీ బిళ్లలు ఇవ్వండి. అప్పుడే కామ్ గా ఉంటారు.

**ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది**

ఏపీకి పరిశ్రమలు రాకూడదనే లక్ష్యంతో వైసీపీ ఉంది. పరిశ్రమలు తరిమేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. టీసీఎస్ కు భూమి ఇవ్వడం తప్పా అని నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భూములు కేటాయిస్తున్నాం. పక్కరాష్ట్రాలతో పోటీ పడాల్సిన అవసరం ఉంది. విశాఖలో ఐటీ ఎకో సిస్టమ్ లేదు. ఇది నిజం. వైసీపీ ఐదేళ్ల కాలంలో విశాఖకు ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదు. మేం 18 నెలల్లోనే అనేక పరిశ్రమలను విశాఖకు తీసుకువచ్చాం. విశాఖలో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేస్తున్నాం. ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నాం. 1994-2004 మధ్య చంద్రబాబు గారు అతి తక్కువ ధరకు ఆనాడు హైదరాబాద్ లో భూములు కేటాయించారు. అందుకే ఐఎస్ బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, టీసీఎస్ హైదరాబాద్ లో ఉన్నాయి. నేడు హైదరాబాద్ జీసీసీ కేపిటల్ అయ్యిందంటే దానికి కారణం ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేయడం వల్లే.

**యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం**

ఏపీఐఐసీని కాదని రియల్ ఎస్టేట్ సంస్థలకు ఎందుకు భూములు కేటాయిస్తున్నారని వైసీపీ సభ్యుల ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. ఆనాడు పశ్చిమ బెంగాల్ లో టాటా నానో ఫ్యాక్టరీని తరిమేశారు. దీంతో ఆనాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోదీ గారు 99 పైసలకే భూమి ఇస్తామని ఆఫర్ చేయడంతో ఆ ఫ్యాక్టరీని గుజరాత్ కు తీసుకెళ్లారు. దీంతో మొత్తం ఎకో సిస్టమ్ ఏర్పడింది. దానిని ఆదర్శంగా తీసుకుని విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. ఏపీఐఐసీ ఎప్పుడూ ఐటీ భవనాలు నిర్మించలేదు. మిలీనియం టవర్స్ ఒక్కటే నిర్మించారు. ఆ భవనాన్ని ఇప్పటికే లీజ్ కు ఇవ్వడం జరిగింది. లీజ్ వల్ల వచ్చే ఆదాయం చాలా తక్కువ. అందుకే భూమిని అభివృద్ధికి ఇవ్వాలని పాలసీగా పెట్టుకున్నాం. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో మేం పనిచేస్తున్నాం. ప్రభుత్వానికి రెండు రూపాయలు ఆదాయం తగ్గినా పర్వాలేదు.. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు మేం కల్పిస్తాం. ఇది మా విధానం. ఆదాయం ఎక్కువ కావాలనుకుంటే అది మీ పాలసీ. ఉద్యోగాల కల్పన అనేది మా ప్రభుత్వ పాలసీ. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లను అభివృద్ధి చేస్తాం. ప్రైవేట్ పార్క్ లను కూడా ప్రోత్సహిస్తాం. సత్వా గ్రూప్ విషయానికి వస్తే.. ఒక్కసారి హైదరాబాద్ వెళ్లి చూడాలి. ఇవన్నీ క్రెడిబులిటీ ఉన్న కంపెనీలు. ఐదారు రాష్ట్రాల్లో అభివృద్ధి చేస్తున్నారు. గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ కార్యాలయాలు నిర్మిస్తారు. దీంతో ఎకో సిస్టమ్ ఏర్పడుతుంది. అప్పుడే జీసీసీలు వస్తాయి. విశాఖలో గ్రేడ్-ఏ ఐటీ ఆఫీస్ స్పేస్ లేదు.

**విశ్వసనీయత ఉన్న కంపెనీలకే**

**రూ.99 పైసలకు భూములు కేటాయించాం :** మొదట దావోస్ సమావేశంలో నేను కాగ్నిజెంట్ సీఈవో రవి గారిని కలిసినప్పుడు 99 పైసలకే భూమి ఇస్తానని నేను కమిట్ అయ్యాను. ఇది నా టెక్నిక్. మొన్నటి దావోస్ కు వెళ్లినప్పుడు విశాఖలో ఎకో సిస్టమ్ అభివృద్ధిపై అడిగారు. ఐటీ కంపెనీలను తీసుకురావడమే కాదు.. మొత్తం ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తేనే ఇవి సస్టైన్ అవుతాయి. విశ్వసనీయత ఉన్న కంపెనీలకే రూ.99 పైసలకు భూములు కేటాయించాం. మరిన్ని కంపెనీలను తీసుకువస్తాం. ఇప్పటికే ఐదేళ్లు నష్టపోయాం. 18 నెలల్లో ఎవరూ ఊహించని విధంగా పెద్దపెద్ద కంపెనీలను తీసుకువచ్చాం. 99 పైసలకే భూములు కేటాయించిన ఐదు కంపెనీలు 65వేల మందికి ఉద్యోగాలు కల్పించబోతున్నాయి. విశాఖలో ఒక్క ఐటీ రంగం ద్వారా 2029 నాటికి 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇవన్నీ వైసీపీ వారికి నచ్చకపోవచ్చు.

**విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన లక్ష్యం**

భూముల కేటాయింపుల్లో పారదర్శకత లేదని, విశాఖలో వారి కుటుంబానికి ఏ విధంగా భూములు కేటాయిస్తారంటూ విపక్ష నేత బొత్స ప్రశ్నించారు. ఇందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. ఐదు కంపెనీలకు మాత్రమే మేం 99 పైసలకు భూములు కేటాయించాం. ఉర్సాకు భూముల కేటాయింపై ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేదు. ఇంకొకరికి ఎవరికో భూమి ఇచ్చారన్నారు. అసలు కేటాయింపే జరగలేదు.. వాకౌట్ చేస్తారు. విపక్ష నేతలు సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. ఒక్క ఐటీ ఉద్యోగం వల్ల పరోక్షంగా ఐదారుగురికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. 65వేల ఐటీ ఉద్యోగాల వల్ల సుమారు మూడున్నర నుంచి నాలుగున్నర లక్షల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. 50వేల ఐటీ ఉద్యోగాలు రావడం వల్ల సిటీలో డైరెక్ట్ గా సుమారు బిలియన్ డాలర్లు ప్రతి ఏడాది ఆ ఎకానమీకి వస్తుంది. మా లక్ష్యం 5 లక్షల ఐటీ ఉద్యోగాలు. తద్వారా 10 బిలియన్ డాలర్ల మేర ఎకనామిక్ యాక్టివిటీస్ విశాఖలో జరగాలనేది మా లక్ష్యం.

**భూముల కేటాయింపుల**

**విషయంలో కప్ టీ గురించి నన్ను విమర్శించవచ్చు**

వైసీపీ సభ్యులు ఎందుకు వాకౌట్ చేశారో అర్థం కాలేదు. బొత్స గారికి అదొక ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వచ్చి ఆ తలుపు నుంచి వెళతారు. మేం చాలా పారదర్శకంగా భూ కేటాయింపులు చేశాం. వారి దగ్గర నుంచి ఏం తీసుకున్నారని ఆరోపించారు. నన్ను విమర్శించాలనుకుంటే ఒక్క విషయంలో విమర్శించవచ్చు. నేను బాంబే హౌస్ కు వెళ్లాను. టాటా సన్స్ ఛైర్మన్ చంద్ర గారు ఒకసారి కలవాలని చెప్పారు. నేను బాంబే హౌస్ కు వెళ్లాను. బాంబే హౌస్ లో కప్ టీ ఇచ్చారు.

నన్ను విమర్శించాలనుకంటే కప్ టీ గురించి విమర్శించవచ్చు. నో ప్రాబ్లమ్. కాగ్నిజెంట్ విషయంలో కూడా నన్ను విమర్శించవచ్చు. వాళ్లు నాకు ఓ కప్ కేక్ ఇచ్చారు. దావోస్ లో వారి ఆఫీసుకు వెళ్లినప్పుడు ఆ రోజు నా పుట్టినరోజు. వారు మర్యాదపూర్వకంగా కప్ కేక్ లో క్యాండిల్ పెట్టి నాతో బ్లో చేయించారు. సింపుల్. అంతేగానీ ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారు. ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యం. మేం ఎక్కడా లాలూచీ పడాల్సిన అవసరం లేదు. ఒక్క కియా పరిశ్రమ వల్ల ఆ ప్రాంత రూపురేఖలు మారాయి. క్లస్టర్ విధానంలో మేం ముందుకు వెళ్తున్నాం. మేం ప్రతి పరిశ్రమను గ్రౌండింగ్ చేస్తాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఒక కప్పు కాఫీ కంటే నేను వారి వద్ద ఎక్కువ తీసుకుని ఉంటే నిరూపించాలి. అప్పుడు ఏ చర్యకైనా నేను సిద్ధమని సవాల్ చేశారు. వైసీపీ సభ్యులు ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదని చెప్పారు.

### బడ్జెట్ సమావేశాల్లోపు తల్లికి

# వందనం బకాయిలు చెల్లించాలి

విలువ చేసే 55 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటే దాన్ని క్రమబద్ధీకరించే ప్రక్రియకు తెరలేపింది. పక్క రాష్ట్రాల్లో బహిరంగ వేలం ద్వారా పరిశ్రమలకు భూములు ఇస్తుంటే ఇక్కడ మాత్రం చంద్రబాబు తన అనుయాయకులకు బినామీలకు ప్రభుత్వ భూమిని 99 పైసలకే ధారాదత్తం చేస్తున్నాడు. దీనిపై మండలిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సూటిగా సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు. భూ కేటాయింపుల విషయంలో ప్రభుత్వం నిబంధనలు పాటించడం లేదు. లూలూ, సత్వా, ఉర్సా తదితర కంపెనీలకు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రాసిచ్చేస్తున్నారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులకు ఉచితంగా 55 ఎకరాలు రాసిచ్చేస్తే రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి జరిగిపోతుందా? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటినా కొత్తగా ఒక్కరికీ సామాజిక పింఛన్లు మంజూరు చేయలేదని వారే ఒప్పుకున్నారు. ఎప్పుడిస్తారంటే.. స్పష్టమైన తేదీ ప్రకటించకుండా ఇస్తామని చెప్పి తప్పించుకుంటున్నారు. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం రూ. 15 వేలు ఇస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మోసం చేసింది. ఏ ఒక్కరికీ రూ. 15 వేలు ఇవ్వకపోగా 15 శాతం మందికి పథకాన్ని వర్తింపజేయలేదని నిలదీశాం. పైగా చాలా మంది ఖాతాల్లో కేవలం రూ. 7 వేలు రూ. 8 వేలు, రూ. 9 వేలు జమ చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకున్న విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకొచ్చాం. దీనిపై ప్రశ్నిస్తే సరిగా సమాధానం చెప్పడం లేదు. అబద్ధం చెబుతున్నారని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్షం తరఫున ఏ ప్రశ్న అడిగినా ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతుంది. ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు పోతోంది. బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే లోపు తక్షణం తల్లికి వందనం బకాయిలు చెల్లించాలి. వైయస్సార్సీపీ హయాంలో ఠంచన్‌గా అమలు చేసిన అమ్మ ఒడి పథకానికి పేరు మార్చి పూర్తిగా నిర్వీర్యం చేసేశారు. ప్రభుత్వ చర్యల కారణంగా చాలామంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు.

## ఫ్రాన్స్ నుంచి 114 రాఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు డిఏసి అమనుతి

**తాజాగా ఫ్రాన్స్ నుంచి కొనబోయే విమానాలతో కలిసి దేశంలో రాఫెల్ విమానాల సంఖ్య 176కి చేరుకుంటుంది. భారత వైమానిక దళం ఇప్పటికే 36 రాఫెల్ జెట్‌లను నడుపుతుంది. గత సంవత్సరం భారత నావికాదళం 26 నావికా వేరియంట్‌లకు ఆర్డర్లు ఇచ్చింది.**

## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నోటీసులు

**నెల్లూరు : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నోటీసులు జారీ చేశారు. గుమ్మలదిన్నెలో బాలిక మృతిపై నిరాధార ఆరోపణలు చేశారని, ఈ నెల 14న ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. నెల్లూరులోని ఆయన నివాసంలో నోటీసులు అందజేశారు. కాగా నెల్లూరు జిల్లాలో జరిగిన అక్రమ మైనింగ్ కేసులో కాకాణి ఇప్పటికే జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు.**

## వీధుల నుండి పార్లమెంటు వరకు, పోరాటం కొనసాగుతుంది : ఖర్గే

లక్షలాది మంది శ్రమిస్తున్న రైతులు, కార్మికులు మరియు కార్మికుల భవిష్యత్తును తాకట్టు పెట్టిన ప్రజా వ్యతిరేక 'ట్రాప్ డీల్'ను మేము గట్టిగా వ్యతిరేకిస్తున్నాము. విదేశీ ఒత్తిడికి లంగి, మోడీ ప్రభుత్వం దేశంలోని కోట్లాది మంది యువత జీవితాలను దెబ్బతీసింది" అని మండిపడ్డారు. "అబ్కీ బార్ ట్రంప్ సర్కార్" అని నినాదాలు చేసిన వారు భారతదేశ జాతీయ ప్రయోజనాలకు హాని కలిగించారని, దీనికి అతిపెద్ద వ్యతిరేకత మన కార్మికులు, చిన్న వ్యాపారులు మరియు సామాన్య ప్రజల నుండి వస్తుందని ఖర్గే అన్నారు. "వీధుల నుండి పార్లమెంటు వరకు, మా పోరాటం కొనసాగుతుంది" ఖర్గే హెచ్చరించారు.మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులను ప్రయోజనాలను విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రధాని వారి గురించి ఆలోచిస్తారా లేదా ఇప్పటికీ కార్మికులు, రైతులు తమ చేతుల్లోనే ఉన్నారంటూ కూర్చుంటారో అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన సినీ నిర్మాత బండ్ల గణేష్

రెండ్రోజుల క్రితం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని బండ్ల గణేష్ తన మొక్కును చెల్లించుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అమరావతిలో సీఎం చంద్రబాబును కలిశారు. తిరుమల నుండి తీసుకువచ్చిన శ్రీవారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. బండ్ల గణేష్‌ను సీఎం చంద్రబాబు ఆత్మీయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు. పాదయాత్ర సాగిన తీరును సీఎంతో బండ్ల గణేష్ పంచుకున్నారు. దారి పొడవునా పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి తనతో నడిచారని, వారి ప్రోత్సాహంతో తాను మరింత ఉత్సాహంగా పాదయాత్ర చేస్తూ తిరుమలకు చేరుకున్నానని బండ్ల గణేష్ తెలిపారు.

## సంక్రాంతి లక్కీడ్రా కేసులో అంబటికి రిమాండ్

ఈ వ్యవహారంపై జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు కోర్టులో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం మరో కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న అంబటిని, పోలీసులు పీటీ వారెంట్‌పై ఇవాళ గుంటూరు కోర్టులో హాజరుపరిచారు. కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం. కుముదిని, ఆయనకు 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో అంబటిని తిరిగి రాజమండ్రి జైలుకు తరలించారు.

### శాసనసభలో

# ప్రభుత్వ కుట్ర

**ప్రజల తరఫున గొంతు వినిపించకూడదనే ప్రధాన ప్రతిపక్షంగా వైయస్సార్‌సీపీని గుర్తించడం లేదు:**

అందరూ యుద్ధంలో ఉన్నారు. నా కంటే మీకే ఇంకా బాగా తెలుసు. అందుకే మీరు కూడా బెటర్‌గా పోరాడతారు. మనకు అసెంబ్లీలో బలం తక్కువ. అక్కడ మన గొంతు వినపడకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ఉంది. సభలో ఉన్న ఏకైక ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే. అయినా ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదు. ఎందుకంటే, మనకు ఆ గుర్తింపును ఇస్తే, విపక్షనేతకు కూడా సీఎంకు ఎంత సమయం ఇస్తారో దాదాపుగా సమయం మాట్లాడే అవకాశం ఇవ్వాల్సి వస్తుంది. అలా ఇవ్వడం ఇష్టం లేదు కాబట్టే, మన పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తలేం కాబట్టి, ఇక్కడ మీడియాతో మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా, అన్నీ వివరిస్తున్నాం.

కౌన్సిల్‌లో మనకు బలం ఉంది. కాబట్టి మనకు మాట్లాడే అవకాశం వస్తుంది. మనకు మైక్ ఇస్తారు కాబట్టి, ప్రజల సమస్యలను గట్టిగా వినిపించే వీలుంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీ మీకు తెలుసు. సబ్జెక్టుల వారీగా పూర్తి అవగాహన పెంచుకోండి. అప్పుడే మనం గట్టిగా మాట్లాడగలం. దేనికైనా మంచి ప్రిపరేషన్ అవసరం. అవగాహన పెంచుకుంటే బాగా మాట్లాడగలుగుతాం. ఏ అంశంపై మాట్లాడినా తగిన ఆధారాలు, సాక్ష్యాలు చూపి మాట్లాడాలి. అప్పుడే మన గొంతు బలంగా పోతుంది.

అంబటి రాంబాబు, జోగిరమేష్ ఇళ్లపై దాడులు, విడదల రజిని, బొల్లా బ్రహ్మనాయుడు, భూమన కరుణాకర్‌రెడ్డిపై దాడులు కానీ, కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై అక్రమ కేసులు.. ఇవన్నీ కూడా లడ్డూ వ్యవహారంలో ప్రశ్నించడాన్ని తట్టుకోలేక చంద్రబాబు చేసినవే. చివరకు చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని మనం గుళ్లలో పూజలు చేసినా, చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారు. ఏకంగా భౌతిక దాడులు చేస్తున్నారు. ఒక అబద్ధం సృష్టించి, దానికి రెక్కలు కట్టి ప్రచారం చేయడం తొలిసారి చూస్తున్నాం. అసలు కల్తీ నెయ్యి సరఫరాకు, వైయస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదు.

**సీబీఐ ఛార్జిషీటుకు సమాధానం చెప్పాల్సింది, చేసిన తప్పులకు క్షమాపణ చెప్పాల్సింది చంద్రబాబే:**

లడ్డూ వ్యవహారానికి సంబంధించిన పరిణామాలను ఒకసారి చూస్తే.. ఈ వ్యవహారంలో ఆరోపణలకు సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే. లెంపలేసుకోవాల్సిందీ చంద్రబాబే. ఒకసారి జరిగిన తీరు చూస్తే, రాష్ట్రంలో మార్చి 16, 2024న ఎన్నికల కోడ్ వస్తే, మే 13న, పోలింగ్ జరిగింది. మే 15న టీటీడీలో నెయ్యి సరఫరాకు సంబంధించిన టెండర్లు ఓకే చేసి, ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ ఇచ్చారు. జూన్ 4, ఎన్నికల ఫలితాలు వచ్చాయి, ప్రభుత్వం మారింది. చంద్రబాబు సీఎం అయిన తర్వాతనే నెయ్యి సరఫరా ప్రారంభమైంది. జూన్ 12, 20, 25 జూలై 4న మొత్తం నాలుగు ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ సరఫరా చేసింది. అవన్నీ ల్యాబ్ పరీక్షల్లో పాస్ అయ్యాయి.ఆ తర్వాత జూలై 6, 12 తేదీల్లో వచ్చిన నాలుగు ట్యాంకర్లు నెయ్యి నాణ్యత పరీక్షల్లో ఫెయిల్ కావడంతో వెనక్కి పంపారు. జూలై 23న ల్యాబ్ రిపోర్టు రావడంతో, జూలై 25న నాలుగు ట్యాంకర్లను వెనక్కు పంపించారు. అయితే ఆ ట్యాంకర్లను జూలై 27న శ్రీకాళహస్తిలో వైష్ణవి డెయిరీకి సమీపంలో పార్క్ చేశారు. ఆ తర్వాత అవే ట్యాంకర్లు మరో డెయిరీ పేరుతో ఆగస్టు, సెప్టెంబరులో తిరిగి టీటీడీకి పంపారు. అలా వచ్చిన నెయ్యిని వాడారని, సీబీఐ ఛార్జ్‌షీట్‌లో కూడా రాసింది. వెనక్కి పంపిన ట్యాంకర్లు తిరిగి టీటీడీలోకి వస్తే, జరిగిన పరిణామాలు, జరిగిన తేదీలు చూస్తే మొత్తం ఇవన్నీకూడా చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరిగాయి. మరి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా?

నిజానికి 2014-19 మధ్య ప్రీమియర్ డెయిరీ నెయ్యి సరఫరా చేసింది. ఆ కంపెనీ 2019లో సరఫరా ఆపేసింది. కానీ, దాన్ని కేవలం మన ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారు. అంతకు ముందు సరఫరాకు సంబంధించి ప్రస్తావించడం లేదు. టీటీడీలో నెయ్యి సేకరణకు టీటీడీలో ఒక పటిష్ట విధానం ఉంది. నెయ్యి తెచ్చిన ట్యాంకర్లు కేంద్ర ప్రభుత్వం అక్రిడిటెడ్ ల్యాబ్ నుంచి సర్టిఫికెట్ తీసుకురావాలి. అలా వచ్చిన ట్యాంకర్‌లోని నెయ్యిని మళ్లీ టీటీడీ కూడా పరీక్షిస్తుంది. ఆ రిపోర్టు కూడా పాజిటివ్‌గా ఉంటేనే, లోపలికి పంపిస్తారు. ఇదే పద్ధతిలో నాణ్యత లేక మన హయాంలో 18 సార్లు ట్యాంకర్లు వెనక్కి పంపాం. అంతకు ముందు చంద్రబాబు హయాంలో కూడా 2014--19 మధ్య 15 ట్యాంకర్లు వెనక్కి పంపారు. మరి ఇలాంటి పద్ధతి ఉన్నప్పటికీ కూడా దొడ్డిదారిన రిజెక్ట్ చేసినవి, తిరిగి టీటీడీకి వచ్చాయంటేం, దానికి సమాధానం చెప్పాల్సింది చంద్రబాబే కదా? మరి వీటన్నింటినీ మన పార్టీకి, మన ప్రభుత్వ కాలానికి ఆపాదించి రోజూ బురదజల్లుతున్నారు.

సీబీఐ ఛార్జిషీటులో అభియోగాలు ఎదుర్కొంటున్న కంపెనీలు 2014--19 మధ్య కూడా సప్లై చేశాయి. ప్రీమియర్ డెయిరీ 2016, 2017, 2018 లో కూడా నెయ్యిని సప్లై చేసింది. కానీ, కేవలం మన ప్రభుత్వానికి ఆపాదించి కుట్రలు చేస్తున్నారు. మరోవైపు కూటమి ప్రభుత్వం స్కామ్‌ల మయంగా మారింది. ఎక్కడికక్కడ యథేచ్ఛగా దోపిడి చేస్తున్నారు. రూ.5 వేల కోట్ల విలువైన భూమి 54 ఎకరాలు గీతమ్ వర్సిటీకి ఇచ్చేశారు. ఏ ముఖ్యమంత్రి తన సొంత బంధువులకు ఎవరూ ఇలా ఇచ్చుకోలేదు. ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కొత్త నినాదం వినిపిస్తోంది. అదే 'క్యాష్.. సూట్‌కేసు.. రాజేష్.. లోకేష్.'. ఇది బాగా వినిపిస్తోంది. ఈ అంశాలన్నింటిపైనా సభలో గట్టిగా గొంతు వినిపించాలి. పోరాడాలి. చిత్తశుద్ధితో కష్టపడి పని చేయండి. కళ్లు మూసి తెరిచేలోపు మూడేళ్లు గడుస్తాయి. వచ్చేది మన ప్రభుత్వమే. ఇప్పుడు కష్టపడి పని చేస్తున్న వారందరికీ, తగిన గుర్తింపు ఉంటుంది. పనితీరు ఆధారంగా మీకు మీ పదవులు తిరిగి వస్తాయి కూడా. అలాగే ఇంతకన్నా మంచి పదవులు కూడా దక్కే అవకాశం మీకు ఉందని వైయస్ జగన్ వివరించారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శుక్రవారం, ఫిబ్రవరి 13, 2026


వైభవంగా శ్రీ సువర్చల సహిత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం

# మహా రాజద్వారం ప్రారంభోత్సవం




## 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చేతులమీదుగా మహా రాజద్వారము ప్రారంభోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ, స్థానిక 44వ డివిజన్ చెరువు సెంటర్ కొండ ప్రాంతంలో ఉన్న శ్రీ సువర్చల సహిత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దేవస్థానం, శ్రీ గంగా అన్నపూర్ణ సమేత స్వయంభూ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం మహా రాజద్వారం (ఆర్చి) ప్రారంభోత్సవం 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చేతుల మీదుగా జరిగింది. గురువారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛాటనలు, ఆశీర్వచనాల మధ్య ఎంతో వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి మాట్లాడుతూ ఎన్నో దేవాలయాల సమాహారమైన ఈ ఆలయాల రాజద్వారాన్ని తాను ప్రారంభించడం తన పూర్వజన్మ



సుకృతంగా భావిస్తున్నానని చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆలయాలను దర్శించుకుని తరించాలని ఆమె కోరారు. 44వ డివిజన్ తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ ఆలయాలకు మహా రాజ ద్వారాన్ని ఏర్పాటు చేసిన ఆలయాల పాలకవర్గానికి , దాతలకు అభినందనలు తెలియజేశారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ స్వామి వార్ల ఆలయాలకు ఎంతో విశిష్టత ఉందని, ఈ ప్రాంతం అభివృద్ధికి ఎంతో చరిత్ర ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహదేవు అప్పాజీ రావు, మరుపిళ్ళ రాజేష్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు తదితర ప్రముఖులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సువర్చలా సహిత ప్రసన్న ఆంజనేయ స్వామిదేవస్థానం కమిటీ - 2025 గౌరవ అధ్యక్షులు ఉప్పలపాటి శివ ప్రసాద రాజు, అధ్యక్షులు డా|| కాకర్లపూడి వెంకట రమణ రాజు, ఉపాధ్యక్షులు సామంతపూడి వెంకట వరప్రసాద రాజు(మున సబు), కళ్ళేపల్లి నరసరాజు, ప్రధాన కార్యదర్శి తూములూరి కామయ్య శాస్త్రి, సహాయ కార్యదర్శులు కుండనాల అనంత నాగు, ఉప్పలపాటి రాయపరాజు, కోశాధికారి నారిండి కిషోర్ కుమార్, కార్యవర్గ సభ్యులు అడిగోపుల రంగయ్య, మందపాటి రాజేంద్ర ప్రసాద్, కాకర్లపూడి రాఘవ రాజు, ఉప్పలపాటి విజయ రాఘవ వర్మ, నరెడ్ల రామారావు, వలివర్తి భావన్నారాయణ రాజు, కారంశెట్టి వెంకట రాధాకృష్ణ మూర్తి, కోట వెంకట గురునాధ రావు, చిట్టూరి రంగారావు,పరిమి మల్లేశ్వరరావు, కోకా సాయి ప్రసాద్,గంధం అంజిబాబు, తిరుమల రాజు ప్రదీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రికి పాత శివాలయం ముస్తాబు..

### మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు పూర్తి.. పాత శివాలయం ఈవో నటరాజన్ షణ్ముగం

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

వన్ టౌన్ లోని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో నటరాజన్ షణ్ముగం తెలిపారు. గురువారం మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను దేవాలయ ప్రాంగణంలో ఈవో నటరాజన్ షణ్ముగం, ప్రధానార్చకులు రాచకొండ నాగరాజు శర్మ, మురళి నంబూద్రి, రాఘవేంద్ర శర్మ ఆవిష్కరించారు. అనంతరం ఈవో నటరాజన్ షణ్ముగం, ప్రధానార్చకులు రాచకొండ నాగరాజ శర్మ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం నాడు వేలాదిగా భక్తులు స్వామి దర్శనానికి తరలివచ్చే అవకాశాలు ఉన్న దృష్ట్యా వారికి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్నారులకు పాలు,బిస్కెట్లు, యాత్రికులకు మంచినీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించామని 13న బలిహరణ 14వ తేదీ రావణబ్రహ్మ వాహన పై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 15వ తేదీ మహాశివరాత్రి లింగోద్భవ సమయంలో స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరిపిస్తామని తెలిపారు. శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు. 16 సాయంత్రం నాలుగు గంటలకు ఏకకాలంలో ఒకే రథంపై శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, వసంత మల్లికార్జున స్వామి వార్ల రథోత్సవం కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ నేతృత్వంలో జరుగుతుందని వివరించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు 19, 20 తేదీలలో జరిగే స్వామివారి పవళింపు సేవలతో ఈ ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయని స్పష్టం చేశారు. సమావేశంలో ఫెస్టివల్ ఆఫీసర్ నాగరాజు, అర్చకులు కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ, దేవస్థానం సిబ్బంది అప్పారావు, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

### కూటమి కార్పొరేటర్ల హర్షాతిరేకం



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ,పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అద్భుతమైన పనితీరుతో పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పలువురు కూటమి కార్పొరేటర్లు హర్షతిరేఖాలు వ్యక్తంచేశారు. నియోజకవర్గాల వారీగా గుడ్ గవర్నెన్స్ లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గంనకు రాష్ట్రంలోనే మొదటి స్థానం రావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల వారీగా గుడ్ గవర్నెన్స్ లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి మొదటి స్థానం వచ్చిన నేపథ్యంలో బుధవారం పలువురు కూటమి కార్పొరేటర్లు 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి,49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్, 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి, 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, 48వ డివిజన్ కార్పొరేటర్ అత్తులూరి ఆదిలక్ష్మి, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీ, 54వ డివిజన్ కార్పొరేటర్ హర్షద్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి సారథ్యంలో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. నియోజకవర్గ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో, విద్యాలయాల అభివృద్ధిలో, వైద్య సదుపాయాల కల్పనలో, కొండ ప్రాంతంలో మెట్లు, మంచినీరు, పలుసేవా కార్యక్రమాలతో పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే ముందు నిలిచిందన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో గతంలో మూలన పడిన నక్షత్రశాలను, గాంధీ హిల్ అభివృద్ధి చేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. గంటల వ్యవధిలోనే సీఎం రిలీఫ్ ఫండ్లను లబ్ధిదారులకు అందజేస్తున్నారనీ వారు చెప్పారు. నియోజకవర్గంలో సుజనా మిత్ర టీం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. అందుకే రాష్ట్రంలో నియోజకవర్గాల పనితీరులో మొదటి స్థానం పశ్చిమ నియోజకవర్గానికి వచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. తామంతా సుజనా చౌదరి నాయకత్వంలో పశ్చిమ నియోజకవర్గాన్ని ఎల్లవేళలా అభివృద్ధిలో ముందు నిలిచేలా కృషి చేస్తామని వారు చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు అత్తులూరి పెదబాబు, తెలుగుదేశం నాయకులు మైలవరపు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నైపుణ్యాలను ఉపయోగించుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి




### జే ఆర్ సి కళాశాల 15 వసంతాల వార్షికోత్సవ వేడుకలలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ

### వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆర్డీవో బాలకృష్ణ యువనేత శ్రీరామ్ చిన్నబాబు మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

విద్యార్థులు ముఖ్యంగా మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా నైపుణ్యాలను ఉపయోగించుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఇలకియా అన్నారు.పట్టణంలోని జే ఆర్ సి కళాశాల 15 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీనియర్ విద్యార్థులకి, జూనియర్ విద్యార్థులు



కు పట్టణంలోని కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఎన్టీఆర్ జిల్లా జా యింట్ కలెక్టర్ ఇలక్కియా పాల్గొ న్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మహిళలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితం కాకుండా, మీ యొక్క నైపుణ్యాలని ఉపయోగించుకొని, మీ భవిష్యత్తు కి బంగారు బాటలు వేసుకోవాలి అని ఆలాగే మహిళలు అన్ని రంగాల లో ప్రవేశిస్తూ తమకి ఒక గుర్తింపు తెచ్చుకోవాలని తెలియచేసారు. ఈ సందర్భంగా జెఆర్సి లో 2025 మార్చ్ పబ్లిక్ పరీక్షలలో అన్ని గ్రూపులలో టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకి, కళాశాల యాజమాన్యం అద్వర్యం లో ఏర్పాటుచేసిన గోల్డ్ మెడల్స్ అందచేశారు. మరియు జే ఆర్ సి అనుబంధం సంస్థ విశ్వభారతి డిగ్రీ కాలేజీ లో వివిధ గ్రూపులలో కృష్ణా యూనివర్సిటీ పరిధి లో ప్రధమ స్థానం మరియు టౌన్ ఫస్ట్ సాధించిన విద్యార్థులకి గోల్డ్ మెడల్స్ తో సత్కరించారు. గోల్డుమెడల్స్ అందుకున్న విద్యార్థులు అందరూ మహిళలు కావటం చాలా సంతోషాన్ని ఇచ్చింది అని తెలియచేసారు.

యువ నేత నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీరామ్ ధనుంజయ (చిన్నబాబు )మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో ఉన్నత విద్యను అభ్యసిం చి ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ విద్యార్థుల నైతిక విలువలు పాటిస్తూ, తల్లి దండ్రలకి గురువులని గౌరవిస్తూ, ప్రతి ఒక్కరు ఉద్యగాలు కల్పించే స్థాయి కి ఎదగాలి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జేఆర్సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు ,పాలకమండల సభ్యులు పెనుకొండ వెంకట రాజీవ్, కొత్త మాసు మల్లికార్జునరావు, డాక్టర్ ఎస్ ఈశ్వరయ్య శెట్టి, పెనుకొండ వెంకట సతీష్ ,అప్పన ఉదయభాస్కర్ ,చౌడవరపు రమేష్, ప్రిన్సిపాల్ అబ్బులు, వైస్ ప్రిన్సిపాల్ కెఎన్ రమేష్, లైఫ్ స్కిల్స్ కాలేజీ ప్రిన్సిపాల్ టి వెంకటేశ్వర్ రాజు ,విశ్వ భారతి వైస్ ప్రిన్సిపాల్ జె తిరుపతిరావు, ఏవో వి వి ఎల్ నా రాయణరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



# సేంద్రియ సాగుతో డబుల్ ధమాకా!

- ఇటు రైతుకు, అటు వినియోగదారులకూ మేలు
- ఆరోగ్యకర వ్యవసాయ ఉత్పత్తులతో సుస్థిర ఆదాయం
- మామిడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- రాయితీపై ఫ్రూట్ కవర్లు పంపణీ-
 ఉద్యాన పథకాలను సద్విని యోగం చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ పద్ధతులను అవలంబించడం ద్వారా అటు రైతులకు, ఇటు వినియోగదారులకు 'డబుల్ ధమాకా' లాంటి మేలు జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ తిరువూరు ఆర్డీవో కె.మాధురితో కలిసి రెడ్డిగూడెం మండలం, రంగాపురం



గ్రామంలో పర్యటించి, మామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థల (ఎఫ్‌పీవో) అభ్యుదయ రైతులతో మాట్లాడి ఫ్రూట్ కవర్ల వినియోగం, ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా మామిడి కాయలకు ఫ్రూట్ కవర్లు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మామిడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ఉద్యాన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఫ్రూట్ కవర్లు వల్ల ఎలాంటి మచ్చ లేని, మంచి రంగుతో పరిమాణంలో మామిడి దిగుబడి ఉంటుంద న్నారు. హెక్టారుకు 15 వేల కవర్లను 50 శాతం రాయితీతో ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇలాంటి మామిడికి మార్కెట్లో మంచి రేటు ఉంటుందని, వినియోగదారులకు కూడా మంచి నాణ్యమైన ఆరోగ్యకర పండ్లు లభిస్తాయన్నారు. నిమ్మకాయ సైజులో కాయ ఉన్నప్పుడు కవర్ కట్టడం వల్ల పండ్ల ఈగలు, ఇతర కీటకాలు కాయను ఆశించలేవని.. దీనివల్ల రైతుకు పురుగు మందుల ఖర్చు బాగా తగ్గుతుందని, రసాయన అవశేషాలు లేని పండ్లు ఉత్పత్తి అవుతాయని వివరించారు.

మామిడి రైతులు కూడా 100 శాతం ప్రకృతి సేద్య విధానాలను అనుసరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం కృషితో ప్రభుత్వం మామిడి సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు మామిడి రైతులు ధన్యవాదాలు తెలియజేశారు. మామిడి రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న కోడి పేనుపై దృష్టిసారిస్తున్నామని, శాస్త్రవేత్తల సహకారంతో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## తాడువాయిలో ఘనంగా శ్రీ.శ్రీ.శ్రీ వీరేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలు.



ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ.శ్రీ.శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుపుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసామని ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పనూతల పుల్లారావు విలేకరులకు తెలిపారు. ఈ ఉత్సవాల లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశామని, ఈ ఐదు రోజులు జరిగే ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. అలాగే మూడవ రోజు భారీ ఊరేగింపు మరియు అన్నదాన కార్యక్రమం కూడా ప్రతి సంవత్సరం లాగే జరుగుతుందని అన్నారు. అలాగే ఐదు రోజులు భక్తులకు మంచి మంచి సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆలయ కమిటీ వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఏవో,పూజారి తదితరులు పాల్గొన్నారు.

## వంగూరులో రైతు కోసం సుఫలయాత్ర.

- శ్రీ శ్రీ శ్రీ చిన్నజీయర్ స్వామి పాదయాత్ర రెండవ పాదం.
- హాజరైన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.


ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

పెదవేగి మండలం, వంగూరు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం వంగూరు గ్రామంలోని రామాలయం నందు గురువారం జరిగిన సుఫల రైతు పాదయాత్రకు ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు హాజరయ్యారు. పాదయాత్ర



నిమిత్తం తొలుత రామాలయానికి వచ్చిన శ్రీ చిన్నజీయర్ స్వామి వారికి అప్పలనాయుడు ఘనంగా స్వాగతం పలికారు. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులను ఉద్దేశించి స్వామి వారు ప్రసంగించారు. మన కోసం, మన ఊరి కోసం, రైతు సంక్షేమం కోసం ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన్నుని అన్నంగా మార్చే రైతు పాదమే రామపాదమన్నారు. రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ పాదయాత్ర వంగూరు రామాలయం నుండి పెదవేగి మండలం మీదుగా దిబ్బ గూడెంలో ఉన్న రైతు నాయకులు ఉప్పలపాటి చక్రపాణి వ్యవసాయ క్షేత్రం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ భక్తులు, రైతులు , పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఎప్పుడు?



ప్రజా భూమి ప్రతినిధి–పెదపాడు

మహాశివరాత్రి పండుగను ఈ ఏడాది ఫిబ్రవరి 15న (ఆదివారం) జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు. మాఘ బహుళ చతుర్దశి తిథి ఫిబ్రవరి 15 సాయంత్రం 5:05 గంటలకు ప్రారంభమై, మరుసటి రోజు 16వ తేదీ సాయంత్రం 5:34 గంటలకు ముగుస్తుంది. శివరాత్రి పూజకు ప్రధానమైన 'నిశిత కాలం' 15వ తేదీ అర్ధరాత్రి ఉండటంతో గంగాజలంతో లేదా పంచామృతాల(పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర) తో లింగానికి అభిషేకం చేస్తే శుభప్రదమని వేద పండితులు అంటున్నారు.

### బీమా ఉద్యోగుల సమ్మె

## నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

భారత దేశ వ్యాప్తంగా గురువారం జరిగిన సార్వత్రిక సమ్మెలో భాగంగా స్థానిక ఎల్ ఐ సి మూడవ తరగతి ఉద్యోగులు సమ్మె లో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సంఘ అధ్యక్షులు మురళీ కృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తున్న నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ కార్యదర్శి సురేంద్రన్ మాట్లాడుతూ 87% సభ్యత్వం ఉన్న తమ ఉద్యోగుల సంఘానికి గుర్తింపును పునరుద్ధరించాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు ఎర్రమిల్లి నరసింహా రావు మాట్లాడుతూ విదేశీ ప్రత్యక్ష




పెట్టుబడులు 100 శాతం పెంచడాన్ని నిరసిస్తూ, గ్రూప్ ఇన్సూరెన్సు పాలసీలలో కూడా జి ఎస్ టి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏజంట్ల సంఘ నాయకులు ఏలియా మాట్లాడుతూ ఏజెంట్ల వ్యవస్థ లో ఓపెన్ ఆర్కిటెక్చర్ విధానం తీసుకు వచ్చే ప్రయత్నాలు విరమించు కోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జగదీష్ మాట్లాడుతూ ఎల్ ఐ సీ లో ఖాళీ గా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. విజయ కుమార్ మాట్లాడుతూ డిసిన్వెస్ట్మెంట్ ద్వారా ఎల్ ఐ సి ని ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో ఐ ఎస్ ఎన్ రాజు, బాలాజీ, లెనిన్ బాబు తదితరులు మాట్లాడారు. ఈ సమ్మెలో సమావేశంలో మూడవ తరగతి ఉద్యోగులు పూర్తిగా పాల్గొనగా ఏజంట్లు, అధికారులు సంఘీ భావం ప్రకటించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వరలక్ష్మిని తెదేపా నాయకుల పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండల విలేఖరి కడిపి పాపారావు, మరియు అతని మాతృమూర్తి వరలక్ష్మిలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు విశ్రాంతి తీసుకుంటున్నారు. కామవరపుకోట మండల తెలుగుదేశం నాయకులు విలేకరి పాపారావు స్వగృహానికి వెళ్లి ఇరువురిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోనేరు వెంకట సుబ్బారావు,ఘంటా సుదీర్ బాబు, నెక్కలపు సూర్యనారాయణ, చాన్ భాషా, గోరింక సతీష్, బిరుదు గడ్డ రాజేష్, గోధుమ మధు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం, జనగణమన ప్లే అవుతుంటే ఖచ్చితంగా నిలబడాల్సిందే..

### కేంద్రం కొత్త రూల్

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

మన భారతదేశంలో అధికార కార్యక్రమాలు జరిగినప్పుడు, జెండా ఎగరవేసే సమయంలో అలాగే రాష్ట్రపతి లేదా గవర్నర్ వంటి ప్రముఖ వ్యక్తులు ప్రసంగాలు చేస్తున్న సందర్భంలో కచ్చితంగా వందేమాతరం పూర్తి వర్షన్ పాడాల్సిందే అని తాజాగా కేంద్రం కొన్ని కొత్త రూల్స్ తీసుకు వచ్చింది. పైన పేర్కొన్న సందర్భాలలో కచ్చితంగా వందేమాతరం తప్పనిసరి చేస్తూ కేంద్రం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. మరోవైపు ఒకే ఈవెంట్ లో వందేమాతరం మరియు జనగణమన పాడాల్సి వస్తే మొదటగా వందేమాతరమే పాడాలి అని స్పష్టం చేసింది. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ కూడా లేచి నిలబడాల్సిందే అని.. మన జెండాకు అలాగే మన వందేమాతరం వంటి దేశభక్తి గీతాలకు కచ్చితంగా గౌరవం ఇవ్వాల్సిందే అని స్పష్టం చేసింది. వందేమాతరం జనగణ మన ఇవి రెండు ప్లే అవుతున్నప్పుడు ప్రతి ఒక్కరూ కూడా లేచి నిలబడాల్సిందే అని హెచ్చరించింది. ఒకవేళ సినిమాలు, డాక్యుమెంటరీ లేదా న్యూస్ రీల్ వంటి సమయంలో మధ్యలో వందేమాతరం వంటివి వస్తే థియేటర్లలో నిలబడాల్సినటువంటి అవసరం లేదు అని తెలిపింది. కాగా ఈరోజుల్లో చాలామంది జాతీయ గీతాలు పట్ల అలాగే దేశ జెండాను గౌరవించని కొన్ని సందర్భాలు సోషల్ మీడియాలో చూస్తూ ఉన్నాం. దీంతోనే కేంద్రం కొన్ని విషయాలు తప్పనిసరి చేస్తూ తాజాగా కొన్ని కొత్త రూల్స్ కేంద్రం తీసుకువచ్చింది.

## నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి.కె.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మిక హక్కులు హరించే విధానాలను ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. మండల కన్వీనర్ రాజులపాటి చంటి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు, కుశలవ కార్మికులు, ఆశ వర్కర్లు, మండలంలోని అంగన్వాడీ టీచర్లు, మిడ్ డే మీల్స్ వర్కర్లు, ఆశ వర్కర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేశారు.

## బిజెపి సీనియర్ నేత రఘుబాబు సేవలు సరస్మరణీయం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

బిజెపి సీనియర్ నాయకులు, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు, స్వర్గీయ ఎస్ టి పి రఘు రామానుజాచార్యులు( రఘు బాబు) సేవలు చిరస్మరణీయమైనవని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన స్వర్గీయ రఘుబాబు సంతాప సభ గురువారం జరిగింది. ఈ సభలో బిజెపి రాష్ట్ర వీడియో సెల్ కన్వీనర్ ఉన్నమట్ల కబర్ది, దక్షిణ మధ్య రైల్వే బోర్డు యూజర్స్ కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్, బిజెపి నాయకులు శ్రీనివాసరావు, నాలంబాబి, కనకరాజు, సూరిబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొని రఘుబాబు సేవలు కొనియాడారు.

### వైద్య సిబ్బంది కారణంగా

## మాతా, శిశు మరణాలు సంభవిస్తే, సంబంధిత సిబ్బందిపై చర్యలు

- జిల్లాలో మాతా, శిశు మరణాలు పూర్తిగా నివారించాలి
- గర్భిణీల ఆరోగ్య పరిరక్షణపై గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషియన్స్ తో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణ అందించాలి
- మాతా, శిశు మరణాల నివారణపై అధికారులు, వైద్యులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష

ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

జిల్లాలో మాతా, శిశు మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్యులు, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక గౌతమీ సమావేశపు హాలులో గురువారం మాతా, శిశు మరణాల నివారణపై జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో అధికారులు, వైద్యులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 3 మాతృ మరణాలు, 36 శిశు మరణాలు సంభవించాయని, జరిగిన ప్రతీ



మరణంపై సవివరమైన మెడికల్ ఆడిట్ జరగాలన్నారు. వీటిపై సమగ్ర విచారణ చేసి వైద్య సిబ్బంది కారణంగా మరణాలు సంభవించాయని తేలితే సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో మాతా శిశు మరణాలు నివారించడంలో భాగంగా గర్భిణీల ఆరోగ్య పరిరక్షణపై గైనకాలజిస్ట్ లు పీడియాట్రిషియన్స్ తో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు శిక్షణ అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులకు దీర్ఘకాలిక వ్యాధులు, రక్తహీనత, డయాబెటిస్, బిపి, తదితర ఆరోగ్య పరీక్షలను ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ముందుగానే చేయించి, అందుకుతగిన విధంగా చికిత్స అందేలా చూడాలన్నారు. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉండేలా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు ముందునుండే గర్భిణీ ఆరోగ్యపరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల్లో చివరివరకు వేచి చూడకుండా గర్భం దాల్చిన నాటి నుండే ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలని, ఒకవేళ గర్భవతి అయితే ఇబ్బంది ఉన్నప్పుడు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది రోగులకు సేవా భావంతో సేవలందించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పిల్లలు పుట్టినప్పుడు తల్లి పాలు ఇచ్చేవిధానం, ఆరోగ్య లక్షణాలు, తదితర విషయాలను బాలింతలకు అవగాహన కల్పించాలని జిల్లా ఐసిడియస్ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా ప్రధాన హాస్పిటల్ లో పుట్టిన శిశువులకు తగు జాగ్రత్తలు, వైద్యసేవలు అందించుటకు అవసరమైన అధునాతన వైద్య పరికరాలు పై నివేదిక అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. నెలలు నిండని ప్రసవం కేసులపై వైద్యులు అధ్యయనం చెయ్యాలని అన్నారు. ఈ సందర్భంగా జిలాలో గత సంవత్సరం సంభవించిన 3 మాతృ మరణాలు, 36 శిశు మరణాలపై కేసుల వారీగా కలెక్టర్ సంబంధిత వైద్యులతో సమీక్షించారు. సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ఎస్ డా. బి.పాల్ సతీష్ కుమార్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.యు.శోభ, ఐసిడిఎస్ పిడి పి.శారద, డెమో శ్రీనివాస రావు, జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్రవేణి, ప్రభుత్వ, ప్రవేటు ఆసుపత్రుల వైద్యులు, కమిటీ సభ్యులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు లో ఏపీ ఎన్ జి ఓ ల సమ్మె




ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

భారత దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక మరియు ఉద్యోగ సంఘాలు జాతీయ సార్వత్రిక సమ్మె సందర్భంగా అఖిల భారత్ రాష్ట్ర ఉద్యోగ సమాఖ్య పిలుపు మేరకు మన రాష్ట్రం మరియు జిల్లా కార్యవర్గం ఇచ్చిన కార్యాచరణ లో భాగంగా భోజన విరామ సమయంలో పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయం,వద్ద సంఘీభావం తెలియ చేసిన ఏపీ ఎన్జీ జీవో పాలకొల్లు యూనిట్ అధ్యక్షులు గుడాల హరిబాబు కార్యదర్శి గుబ్బల ప్రసాదు. కోశాధికారి కిరణ్మయి. సతీష్ రెడ్డి. ముచ్చర్ల శ్రీనివాసు. రాజేష్ బాబు. బాలచంద్రుడు. అమలేశ్వర రావు. దివాకర్ బాబు. నాగరాజు.యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్. పెన్షనర్స్ సంఘ నాయకులు ప్రతాపరాజు. అజయ్ కుమార్. కంచి సత్యనారాయణ. మహిళా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట యాజమాన్యంపై రైతులకు శిక్షణ

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో మొక్కజొన్న పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఎం. ఉషాకుమారి మొక్కజొన్న సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ, జీవన ఎరువులు వినియోగించాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గి భూసారం పెరుగుతుందని తెలిపారు. ప్రతి మూడు పంటలకు ఒకసారి 20 కిలోల ముడి జింకు భూమిలో కలియదున్నాలని, జింక్ లోపం కనిపిస్తే ఎకరాకు 400 గ్రాముల జింక్ సల్ఫేట్‌ను వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక దశల్లో పంటకు నీటి కొరత రాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ కదం తొక్కిన కార్మికులు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి కదం తొక్కిన కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని కార్మిక సంఘాలన్నీయు కదం తొక్కాయి. తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమములో అంగనవాడీలు సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి తెల్లం, పూర్ణావతి ఆశ వర్కర్స్ రమణ ప్రశాంతి, చిన్నదుర్గం వివో ఏ లు రమణ నరసింహా




రావు మంగతాయారు మిడ్ డే మిల్ వర్కర్లు మురళి శ్రీ మంగ అనసూయ సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు, రైతు సంఘం మండల కార్య దర్శి సిరి బత్తుల సీతారామయ్య, సుంకవల్లి శేషగిరి కోటపాటి రమేష్ నేలటూరి అప్పారా వు నేలటూరి నిర్మల ఎంఎల్ పార్టీ నాయకులు భూషణం కటకం నాగేశ్వరరావు సిపిఐ నాయకులు శ్రీను ను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కారం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల గట్టుపై గల స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ముందుగా మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం, స్నపన సేవలు, విశేష అలంకరణలు, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. గణేష్ దంపతులు చెవసగబడిన నూతన పంచలోహ విగ్రహాలకు సంప్రోక్షణ, ప్రత్యేక అభిషేకాలు చేపట్టారు. అనంతరం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండపారాధన కార్యక్రమాలు



భక్తిశ్రద్ధలతో సాగాయి. ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాస మూర్తి పూజా కార్యక్రమాలు, కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారని ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గత 60 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం విశేషంగా కళ్యాణోత్సవం నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలి

### అసెంబ్లీలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

ఏపీ అసెంబ్లీ సమావేశాల రెండో రోజు క్వశ్చన్ అవర్ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గిరిజనుల సమస్యలపై గళమెత్తారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల విద్యా, ఉద్యోగ అవకాశాల రక్షణ కోసం జీవో నెంబర్ 3ని వెంటనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ ఆశయాలను గుర్తు చేస్తూ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనుల ప్రత్యేక భాష, సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆదివాసీల విభిన్న జీవన విధానాన్ని గుర్తించి, నాడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గిరిజన పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేశారని గుర్తు చేశారు.



**వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి:**

ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, ఉభయ గోదావరి జిల్లాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారని, వారు ఇప్పటికీ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన యువతకు మెరుగైన విద్య, వైద్యం మరియు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**ప్రభుత్వానికి విన్నపం**

జీవో 3 అమలులోకి వస్తేనే గిరిజనుల సామాజిక భద్రత బలోపేతం అవుతుందని, ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని బాలరాజు సభలో విన్నవించారు.

ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధి

# జాతర మహోత్సవం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం.

- శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి.
- ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు.

ప్రజా భూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు పేర్కొన్నారు. ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధిలో అత్యంత వైభవంగా జరిగిన జాతర మహోత్సవం సందర్భంగా గురువారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు హాజరై ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఏలూరు దక్షిణపు వీధిలో ఎంతో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని కమిటీ సభ్యులంతా ఐక్యమై వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. మంచి మంచి సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించే దక్షిణపు వీధి జాతర మహోత్సవం



విజయవంతంగా జరగడంలో రెడ్డి అప్పలనాయుడు సహకారం ఎంతో కీలకమైందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సామాజిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలకు నిరంతరం మద్దతు అందించిన రెడ్డి అప్పలనాయుడుని ఈ సందర్భంగా వారు కొనియాడారు. జాతర నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కరణం గణేష్, ఏలూరు సర్వజన సమ్మేళన దక్షిణపు వీధి జాతర కమిటీ గౌరవ అధ్యక్షులు చలువాది బ్రహ్మయ్య,జాతర కమిటీ అధ్యక్షులు అద్దేపల్లి వెంకటేశ్వరరావు, మరియు జాతర కమిటీ సభ్యులు నగిరెడ్డి కాశీ నరేష్, పందు నాయుడు, స్థానిక జనసేన నాయకులు కూనిశెట్టి మురళి కృష్ణ, బోండా రాము నాయుడు, జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎర్రించి ధర్మేంద్ర, బెజవాడ నాగభూషణం కుమార్, వివిధ డివిజన్లో ఇన్చార్జులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

## బలివే వీరేశ్వర స్వామి ఆలయంలో భద్రతా ఏర్పాట్లపై సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ముసునూరు మండలం బలివే గ్రామంలోని వీరేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 15న మహా శివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు రానున్న నేపథ్యంలో ఏలూరు జిల్లా ఎస్పీకె. ప్రతాప్ శివ కిషోర్, ట్రైనీ జయ శర్మ, జాయింట్ కలెక్టర్అశోక్ గౌడ్, సబ్ కలెక్టర్ వినూత్న తదితర అధికారులు దేవాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ అధికారులకు పలు సూచనలు చేశారు. తమ్మిలేరు నుంచి ఆలయం వరకు బందోబస్తు, క్యూ లైన్ల నిర్వహణ, లోపలికి––బయటకు వెళ్లే మార్గాలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు, ప్రత్యామ్నాయ రహదారులు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ వాహనాలకు మార్గం ఖాళీగా ఉంచాలని తెలిపారు. తోపులాటలు జరగకుండా కట్–ఆఫ్ పాయింట్లు ఏర్పాటు చేసి జనసందోహాన్ని నియంత్రించాలని ఆదేశించారు. డ్రోన్, సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.తమ్మిలేరు వద్ద స్నానాలు చేసే భక్తుల భద్రతకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ద్విచక్ర వాహనాలను ఆలయం వరకు అనుమతించకుండా పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలిపివేయాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్, ఎన్సిసి,వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకునేలా అన్నిశాఖలుసమన్వయంతో పనిచేయాలని అధికారులును ఆదేశించారు.

## మామిడికుదురులో అగ్ని ప్రమాదం.. 11 గృహాలు దగ్ధం



ప్రజాభూమి ప్రతినిధి – మామిడికుదురు

మామిడికుదురు ఆల్ క్యాస్ట్ కాలనీలో గురువారం ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదంలో 11 తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమై 14కుటుంబాలునిరాశ్రయులైనారు. వీరంతా వ్యవసాయ కూలీ వేటపై ఆధారపడి జీవనోపాధి పొందుతుంటారు. సర్వము కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. గ్యాస్ సిలిండర్ నుంచి వచ్చిన మంటల ద్వారా అగ్నిప్రమాదం సంభవించినట్లు సానికులు తెలిపారు. సమయానికి రాజోలు అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులో పెట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సుమారు 11 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు అధికారులు నిర్ధారించారు.అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ లు బాధిత కుటుంబాలకు వసతి, పునరావాస సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మార్వో సునీల్ కుమార్ సంఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలకు హైస్కూల్ నందు పునరావాసం ఏర్పాటు చేసి భోజన సదుపాయాలు సమకూర్చారు. పంచాయతీ కార్యదర్శి డి. కృష్ణాజీ, మండల టిడిపి అధ్యక్షుడు బోనం బాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర్ రాజు వర్మ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మొల్లేటి శ్రీనివాస్ సందర్శించి బాధిత కుటుంబాలకు సహాయ చర్యలు పర్యవేక్షించారు.

## సమ్మెలో పాల్గొన్న అవుట్సోర్సింగ్ సిబ్బంది కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి సిపిఎం

ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం


మండలంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలంలోని అన్ని రంగాల కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సుమారు 300 మంది కార్మికులతో స్థానిక సాయిబాబా మందిరం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. సీ.ఐ.టీ.యూ. కో కన్వీనర్ కొమరం రామకృష్ణ అధ్యక్షతన బస్టాండ్ ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ కన్వీనర్ పాయం సీతారామయ్య నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేసారు. అన్ని రంగాల కార్మికులందరికి కనీస వేతనం 26 వేలు చెల్లించాలని అన్నారు.ఉపాధి హమి పథకంలో పాత పద్దతిని కొనసాగించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.అన్ని రంగాల కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని భారాన్ని ఇచ్చే



ప్రయత్నం చేస్తున్నాయని అలా చేస్తే సహించేది లేదని ఈ రకమైన ధోరణి విడనాడాలని అన్నారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని అన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు, పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. విశాఖ ఉక్కు, ప్రభుత్వ రంగ సంస్థ ప్రైవేటికరణ చెయ్యొద్దని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య, రైతుసంఘం నాయకులు మేకల నాగేశ్వరావు, సర్పంచులు నాగమణి, శంకర్, రామారావు, ఎంపీటీసీ లు అమ్మాజి, జయసుధ, సీఐటీయూ నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, మరియు అన్ని రంగాల నాయకులు ఆశా నాయకులు లక్ష్మి ప్రసన్న, వి.ఓ. ఏ.నాయకులు మణి,మహేష్, భద్రమ్మ, శానిటైజర్ బుచ్చమ్మ, సీత, వి. ఆర్. ఏ నుండి కామేష్, గ్రామ పంచాయితీ వర్కర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పంచారామ క్షేత్రం అయిన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఈనెల 15వ తేదీన జరిగే మహాశివరాత్రి మహోత్సవాలు జరుపుకునేందుకు సర్వం సిద్ధం అయింది. 12వ తేదీ నుంచి ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు 16వ తేదీ వరకు జరుగుతాయి. ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు( రాము), ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఏర్పాటు చేశారు. పోలీస్ బందోబస్తు సి ఐ రజిని కుమార్ నేతృత్వంలో పరివేక్షిస్తున్నారు. ఉత్సవాలను ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సూర్యకుమారి దంపతులు ప్రారంభిస్తారు. ఉత్సవాల సమయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా శివదేవుని చిక్కాల గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత శివదేవ స్వామి వారు దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలు 13వ తేదీ నుంచి ప్రారంభమై 17వ తేదీ వరకు నిర్వహించినట్లు దేవస్థానం కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా పలు సంస్కృత కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## స్వచ్ఛ రథం నిర్వహణ కోసం
# అర్హులైన వారినుండి దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి – అమలాపురం


డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంబాజీపేట, రాజోలు, మామిడికుదురు, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం, సఖినేటిపల్లి, ఆత్రేయపురం, అయినవిల్లి, కొత్తపేట, అమలాపురం, ఉప్పలగుప్తం మరియు పి.గన్నవరం మండలాలలో ఒక యూనిట్ గా స్వచ్ఛ రథం నిర్వహణ కోసం దరఖాస్తులు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతోందని జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి మండలాన్ని ఒక యూనిట్ తీసుకోవడం జరిగిందని కావున విడివిడిగా దరఖాస్తులు చేసుకోవా లన్నారు. వర్తించే గరిష్ట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (మోడల్–1 కి రూ.25,000/నెల, మోడల్ ×× కి రూ.21,000/నెల),దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ (టెండర్ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజు ల్లోపుగా నిర్దేశించామన్నారు. స్క్రాప్టిలింగ్, ఘన వ్యర్థాల సేకరణ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణలో కనీసం మూడు సంవత్సరాల ధృవీకరించదగిన అనుభవం



కలిగి ఉండాలన్నారు. స్క్రాప్ లేదా పునర్వినియోగపరచదగిన పదార్థాల నిర్వహణ కోసం చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్సు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు దారుడు దరఖాస్తును ఆధార్ పాన్ కాపీ. నివాసం లేదా సంస్థ రిజిస్ట్రేషన్ రుజువు. అనుభవ ధృవీకరణ పత్రం మరియు సహాయక పత్రాలు సమర్పించాలన్నారు. స్క్రాప్ డీలింగ్/MRF ఆపరేషన్ కోసం ట్రేడ్ లైసెన్స్, కలిగి ఉండాలన్నా రు.+జీఎస్టీ రిజిస్ట్రేషన్ వర్తిస్తే గత మూడు సంవత్సరాల టర్నోవర్ స్టేట్ మెంట్ మరియు IT రిటర్న్. సమర్పించాలన్నారు. స్వచ్ఛ రథం కోసం ప్రతిపాదిం చబడిన వాహనం వివరా లు RC కాపీ, డ్రైవింగ్ లైసెన్స్, కాలుష్య ధృవీకరణ పత్రం, బీమాధృవీకరణ పత్రం, ఫిట్ నెస్ సర్టిఫికేట్ తో పాటుగా బ్యాంక్ పాసుబుక్ ఉమ్మడి ఆపరేషన్ వివరాలు సమర్పించాలన్నారు. అధికారుల నుండి నెలకు వయబిలిటీ గ్యాప్ ఫండిం గ్ పొందడానికి బిడ్డర్ కోట్ చేసిన మొత్తంసీలింగ్ )– పరిమితి మోడల్–1 కి రూ.25,000/–, మోడల్–×× కి రూ:21000/–, మించ కూడదన్నారు.పాస్ పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ మరియు సంప్రదింపు వివరాలు సమర్పించాలన్నారు దరఖాస్తు దారుడు రూ.10,000/– డిమాండ్ డ్రాఫ్ట్ ను పూఁఖా చిరు నామాతో దరఖాస్తు తో పాటు సమర్పించాలని ఈ సొమ్ము తిరిగి చెల్లించబ డదన్నారు.టెండర్ ఆమోదించుటకు గాని రద్దుపరచుటకు గాని మరియు వాయిదా వేయుటకు గాని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి మరియు కన్వీనర్ వారికి పూర్తిబబ అధికారశీ కలద న్నారు.ఇతర వివరాల కొరకు కార్యాలయపు చరవాణి 9247862775 నందు సంప్రదించవలెనని ఆమె ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## గిరిజనులకు చెందాల్సిన పోస్టులను జనరల్ డీఎస్సీలో కలపటం రాజ్యాంగ విరుద్ధం

ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు



షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు చెందాల్సిన డీఎస్సీ పోస్టులను జనరల్ లో కలపటం రాజ్యాంగ విరుద్ధమని జిఎస్పి ఒక ప్రకటనలో ఆరోపించింది. ఈ విషయంపై షెడ్యూల్ ఏరియాలో గిరిజనులకు మాత్రమే చందాల్సిన, 3 వేల ,ఉపాధ్యాయ పోస్టులను జనరల్ డిఎస్సీలో కల్పడంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిందని జిఎస్పీ నాయకులు గుర్తు చేశారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థ పై నమ్మకం కోల్పోయి పరిస్థితి ఏర్పడిందని హైకోర్టు కీలక వాక్యాలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇకనైనా తప్పు తెలుసుకుని గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి న్యాయం చేయాలని జి.ఎస్.పి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బంధం ప్రసాద్, పైడా రమేష్, మిర్యాల శ్రీనివాసరావు ,కుడియం శివరాజ్, తెల్లం వెంకట వినోద్, కారం నాగేశ్వరరావు, సూర్యం, వెంకటేశ్వర్లు తదితరులంతా ఉన్నారు.

# కోటి ఫలితాలిచ్చే మహా శైవక్షేత్రం... కోటిపల్లి ఛాయాసోమేశ్వ స్వామి!

- గోదావరి పుణ్యస్నానం స్వామివారి దర్శనంతో సకల పాపాలు విముక్తి.
- ఏకశిలానంది నిత్యజలాలతో ఊరుతూ కోటేశ్వరస్వామి వార్ల దర్శనం.
- భక్తులను ఆకట్టుకునేలా సోమగుండం చెరువుమధ్యలో మహాశివుని విగ్రహం.
- రామచంద్రపురం, కాకినాడ డిపోలో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు.
- 30 పడవవులు,30 మంది గజఈతగాళ్లు సిద్ధం.
- భక్తులకోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు
- భారీ బందోబస్తు ఔట్ పోస్టు పోలిస్టేషన్ ఏర్పాటు
- మహాశివరాత్రికి భారీ ఏర్పాట్లు.


ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

గౌతమీ గోదావరి నదీతీరాన కోటిపల్లిలో వేంచేసియున్న సోమేశ్వర స్వామి ఆలయం మహాశైవక్షేత్రంగా వెలుగొందుతుంది. ఇక్కడ గోదావరినదిలో పుణ్యస్నానమాచరించి సోమేశ్వరస్వామివారిని దర్శించుకుంటే సకల పాపాలు పోతాయని ప్రసిద్ధి. పరమశివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాశివరాత్రి రోజున కోటిపల్లి శివుడ్ని దర్శనం చేసుకుంటే కోటిఫలితాలు దక్కుతాయనేది హిందువుల నమ్మకం, కోటిపల్లి గోదావరివద్ద నదిలో విష్ణు తీర్థ. బ్రహ్మతీర్థ వంటి అనేక నదులు అంతర్వాహినీలుగా ప్రవహిస్తున్నాయని పురాణాలు చెబుతున్నాయి. అందుకే దీన్ని కోటితీర్థ క్షేత్రంగా పిలుస్తారు. ఇక్కడ గోదావరిలో స్నానం చేస్తే రేవా తీరంలో తపస్సు చేస్తే వచ్చే పుణ్యఫలం, జాహ్నవీ నదిలో స్నానం చేస్తే వచ్చే మరణఫలం, కురుక్షేత్ర పుణ్యభూమిలో దానం చేస్తే వచ్చే ఫలం కలుగుతాయనేది అనాదిగా వస్తున్న నమ్మకం. కోటి గోవులు, కన్యాదానాలు, నూరు అశ్వమేధ యాగాలు, మూడుకోట్ల శివలింగాల ప్రతిష్ఠ ఇచ్చే ఫలం కోటిపల్లి గోదావరి స్నానం ఇస్తుందంటారు. దేవతలు, మానవులు తాము చేసిన గురు స్త్రీ సంగమ దోషానికి, మాతృసంగమ దోషానికి పశ్చాత్తాపంతో ఈనదిలో సంకల్ప సహితంగా స్నానమాచరించి శావ దోష పరిహారాలనుంచి విముక్తి పొందిన కారణంగా ఇక్కడ గౌతమీనదికి మాతృ గమనహరి గురుతల్పహరిగా పేరుపొందింది. అలాగే ఈ నదీతీరంలో పితృదేవతలకు జరిపే శ్రాద్ధకర్మలు, తర్పణాలవల్ల వారికి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని పలువురి నమ్మకం.

**శ్రీఛాయా సోమేశ్వరుని ఇతిహాసం....**

పూర్వకాలంలో చంద్రుడు గురువత్ని అయిన తారను తన వశం చేసుకుంటాడు. దాంతో శాపానికి గురై తన సహజమైన ఛాయను కోల్పోయి క్షయ వ్యాధిబారిన పడతాడు. గురుపత్ని సంగమదోషం వల్లే ఇలా జరిగిందని భావించి పశ్చాత్తాపంపడి తపస్సు చేయగా వైకుంఠనాథుని సూచనలతో కోటిపల్లి వచ్చి ఇక్కడ సోమేశ్వరుడ్ని ప్రతిష్ఠించి శాపవిముక్తి





పొంది తన సహజ ఛాయను తిరిగి పొందుతాడు. అందుకే కోటిపల్లికి ఛాయా సోమేశ్వరునిగా పేరొచ్చింది. ఇక్కడున్న లింగం భోగలింగం. ఒకే గర్భాలయంలో శివకేశవులిద్దరూ ఒకే గోపురంకింద సోమేశ్వరునిగా సిద్ధిజనార్ధనస్వామిగా కొలువబడుతున్నారు. ఇదే ప్రాంగణంలో కాల భైరవస్వామి, నవగ్రహాలు, ఏకశిలానంది. నిత్యం జలాలతో ఊరుతూ ఉండే కోటేశ్వరస్వామివార్లు దర్శనమిస్తారు. ఆలయం ఎదుట సుమారు పదిఎకరాల విస్తీర్ణంలో సోమగుండం చెరువు, చెరువు మధ్యలో కోటిపల్లి వచ్చే భక్తులకు దర్శనమిచ్చే మహాశివుని విగ్రహం ఆకర్షణగా ఉంటుంది. అలాగే ఆలయం పక్కనే దాతల విరాళంతో ఏర్పాటుచేసిన ప్రత్యేక గోశాల ఆకట్టుకుంటుంది.

**మహాశివరాత్రికి అన్ని ఏర్పాట్లు పూర్తి**

కోటిపల్లి మహాశివరాత్రికి వచ్చే భక్తులకోసం ఉత్సవకమిటీ సభ్యులు, వాసంశెట్టి సుభాష్ సేవాసమితి సభ్యులతో కలిసి ఈఓ జొన్నాడ భీమశంకరం, ఆలయ ఇన్స్పెక్టర్ ఆర్.బాలాజీ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయంవద్ద ప్రత్యేక ఏర్పాట్లు పూర్తిచేసారు.స్నానఘట్టాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులకు కావలసిన తాగునీరు, వైద్యశిబిరాలు ఆర్డిఓ దేవరకొండ అఖిల పర్యవేక్షణలో ఎండిఓ ఎస్. శ్రీనివాస్, తహశీల్దార్ పి.శ్రీరామ్ ప్రసాద్, ఈఓపీఆర్డి గౌరీశంకర్, కార్యదర్శి గుత్తుల వెంకటరమణలు పూర్తిచేసారు. శివరాత్రి ఉత్సవాలు ఈనెల 14శనివారం నుండి 16వ తేదీ సోమవారం వరకు మూడురోజుల పాటు జరుగుతాయి. 14న సాయంత్రం 4గంటలకు డోలుసన్నాయి మేళం, కోలాటం, కేరళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసి మంత్రి వాసంశెట్టి సుభాష్, సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి నత్యంలచే స్వామివారి రథోత్సవం, గ్రామోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు. 15వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 3.30గంటలకు గోదావరి జలాలను మేళతాళాలతో తీర్థపుబిందె తీసుకువచ్చి బాలభోగం జరిపి సోమేశ్వరునికి అభిషేకం చేసి అనువంశిక ధర్మకర్త, గోవా రాష్ట్ర గవర్నర్, విజయనగరం మాన్సాస్ ట్రస్ట్ అధినేత పూనపాటి అశోకగజపతిరాజు పేరిట అభిషేకాలు, లక్షబిళ్వార్చన జరిపి భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తారు. అలాగే రాత్రి ఆలయ ముఖమండపంపై సహస్ర దీపారాధనకు ఏర్పాట్లు పూర్తిచేసారు. అలాగే 16వ తేదీ సోమవారం కావడంతో శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు అధికసంఖ్యలో దర్శనానికి వస్తారని అంచనా వేసి తగిన ఏర్పాట్లు చేసారు. మహానివేదన, ధూపసేవ, ఆస్థానసేవ, నీరాజన మంత్రపుష్పాలు ఏర్పాటు చేసారు. ఆర్టీసీ ప్రత్యేకబస్సులు నడపడం, ట్రాఫిక్కు పామర్రు పోలీసులు పర్యవేక్షిస్తారు. శివరాత్రికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి భక్తులకోసం విధుల్లో చేరిన ఉద్యోగులు, సిబ్బంది పర్యవేక్షిస్తారు. అఖిల ఉత్సవకమిటీ చైర్మన్ హోదాలో విశిష్టఅతిధులుగా రాష్ట్రమంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ నిషాంతి, జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్సీ తోట త్రిమూర్తులు, సత్యం ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం డీఎస్పి రఘువీర్, రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ కె. రామచంద్రమోహన్, అడిషినల్ కమీషనర్ పి.చంద్రకుమార్, రీజనల్ జాయింట్ కమీషనర్ వి.త్రినాధరావు, డిప్యూటీ కమీషనర్ డీఎల్వి. రమేష్బాబు, జిల్లా దేవాదాయశాఖ అధికారి వి.సత్య నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిస్వంత్ రాయ్, ఎంపీపీ వంవన నాగమణి సుబ్బారావు, జెడ్పిటిసి ఓబిలినేని శ్రీవరలక్ష్మి రాజ్ కుమార్, సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబుల పర్యవేక్షణలో కొనసాగనుంది. దేవాదాయశాఖ సిబ్బంది 25 మంది. రెవెన్యూశాఖ సిబ్బంది 50 మంది, మండల పరిషత్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది మూడురోజులపాటు ఆలయం పక్కన గోశాల వద్ద ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు సేవలందించ నున్నారు. ఉచిత, ప్రత్యేక దర్శనాల పేరిట క్యూలైన్లు ఏర్పాటు చేసారు. రామచంద్ర పురం, కాకినాడ ఆర్టీసీ డిపో మేనేజర్ ల ఆధ్వర్యంలో పాతబస్టాండ్ సెంటర్ వద్ద సిబ్బంది వివిధ రూట్లనుండి బస్సులు నడపడానికి ప్రత్యేక ఏర్పాట్లు పూర్తిచేసారు. అలాగే భక్తులు స్నానాలు కోసం రెండు జల్లుస్నానఘట్టాలను ఏర్పాటు చేసారు. 30పడవలు, 30 మంది గజఈతగాళ్ళను సిద్ధంచేసారు. గోదావరిరేవులో సీసీకెమెరాలు ఏర్పాటు చేసి సీఐ వెంకటనారాయణ, ఎస్ఐ జి.సోమేంద్ర ఔట్పోర్టు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. శివరాత్రి భక్తులకు కావలసిన వసతులన్నీ కల్పించి శాఖలవారీగా అధికారులు కోటిపల్లి చేరుకుని మూడురోజులు తమ సిబ్బందితో ఎప్పటికప్పుడు ఏవిధమైన ఆటంకం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నారు.

## క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలు(ఊబరైజేషన్) పై రైతులకు అవగాహన



ప్రజాభూమి, ఎన్ పి కుంట

క్యాబ్ బుకింగ్ తరహాలో రైతులకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వెలిచెలమల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేణుగోపాల్ పొలంలో పొలంబడి కార్యక్రమంలో భాగంగా నీటి యాజమాన్యం, పురుగు మందులు మరియు ఎరువుల యాజమాన్యం పై అవగాహన కల్పించిన తర్వాత కిసాన్ డ్రోన్ ఊబరైజేషన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఊబరైజేషన్ లో భాగంగా రైతులు ఓలా, ఉబర్, రాపిడో మాదిరిగా వ్యవసాయంలో కిసాన్ డ్రోన్స్, ట్రాక్టర్లు, మిగతా యంత్ర పరికరాలు కూడా ఆన్లైన్లో బుక్ చేసుకుని వారికి తగిన సమయంలో వాటిని బాడుగకు వాడుకోవచ్చు అని అన్నారు. ముఖ్యంగా రైతు సోదరులు ఊబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ ను ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకొని, రైతు వారి పేరు, ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, రైతు వివరాలు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయితే ఓటిపి వస్తుందని, ఓటిపి వచ్చిన తర్వాత లాగిన్ అయితే అక్కడ అందుబాటులో ఉన్న పరికరాలు, వివరాలు కనిపిస్తాయని, ఆ పరికరాలను నమోదు చేసుకున్నట్లయితే సంబంధిత పరికరాలు ఉన్న యజమానికి మెసేజ్ వెళుతుంది. వాళ్లు ఒకే చేసినట్లయితే వీళ్లకు యాక్సెప్ట్ అయినట్లు మెసేజ్ వస్తుందని తెలియజేశారు. వాళ్లు నిర్దేశించిన సమయం ప్రకారం వచ్చి వాళ్ళు చెప్పిన పని డ్రోన్ అయితే స్ప్రేయింగ్ చేయడం, ట్రాక్టర్లు మరియు మిగతా పరికరాలు పొలం దున్నటం వంటి పనులు సకాలంలో చేయడం జరుగుతుంది. కాబట్టి రైతు సోదరులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కిసాన్ డ్రోన్స్, యంత్ర పరికరాలను వారికి కావలసిన సమయంలో తక్కువ ధరకు బాడుగకు పొంది, పెట్టుబడి తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు, రైతు సేవా కేంద్ర సిబ్బంది రాధ, నారాయణస్వామి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జాతీయ అంధత్వ నివారణ సంస్థ, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మున్సిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న టువంటి 24 మంది విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. దృష్టిలోపం ఉన్న పిల్లలు విద్యాభ్యాసం కొనసాగించుటలో ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి సందర్భంలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించి పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేశారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉచితంగా పరీక్ష నిర్వహించి కంటి అద్దాలు అందజేయడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, సీనియర్ ఉపాధ్యాయులు సిద్దగిరి శ్రీనివాస్ లు, బాలకృష్ణ పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడికి సన్మానం



ప్రజాభూమి, ఎన్.పి కుంట

మండల పరిధిలోని జడ్పీ హైస్కూల్ నందు వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సందీప్ కుమార్ కు పాఠశాల సిబ్బంది విద్యార్థులు ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ బోర్డులో శ్రీ సత్య సాయి జిల్లా క్రికెట్ జట్టు అద్భుత విజయం సాధించిన సందర్భంగా ఆ జట్టు కెప్టెన్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడికి పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయుల జట్టులో ఉండి జట్టును ముందుండి నడిపించి రాష్ట్రస్థాయి విజేతగా నిలిపిన సందీప్ కుమార్ కు ఉపాధ్యాయులు శివయ్య, రమణయ్య, విద్యార్థులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

## కంటిపట్ల విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి

### -ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప



ప్రజా భూమి, ధర్మవరం

కంటిపట్ల విద్యార్థులు తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప తెలిపారు. ధర్మవరం పట్టణంలోని కొత్తపేటలో గల ఎస్ పి సి ఎస్ మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కంటి పరీక్షలలో 22 మంది పిల్లలకు కంటి దోషం ఉన్నందున, వారందరికీ పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి చేతుల మీదుగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, సురేష్, భాస్కర్, వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని ఇద్దరు లబ్ధిదారులకు మొత్తం సుమారు రూ. 6 లక్షల 26 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,.. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పేద, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు అత్యవసర వైద్య చికిత్స అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధిని సమర్థంగా వినియోగించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఎవరైనా అత్యవసర వైద్య సహాయం అవసరమైతే, వారు పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజా సేవా తపన, ఆరోగ్య రంగ అభివృద్ధిపై చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ వల్లే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలో అనేక మంది పేద ప్రజలు ప్రాణాలను కాపాడుకుంటూ, అవసరమైన వైద్య సేవలను సకాలంలో పొందగలుగుతున్నారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు పర్వదినాల సమయంలో బ్యారికెడింగ్, సీసీటీవీ ల పక్కాగా ఏర్పాట్లు ఉండాలి

### జనం గుమిగూడె అవకాశం ఉన్న దేవాలయాల్లో ముందస్తు ప్రణాళికలు సమన్వయంతో సిద్ధం చేసుకుని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి: జిల్లా కలెక్టర్, జిల్లాఎస్పీ





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము

బ్రహ్మోత్సవాలు, జాతరలు, పర్వదినాల్లో దేవాలయాల్లో ఎక్కువ మంది ప్రజలు గుమిగూడె అవకాశం ఉన్న సందర్భాల్లో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని పోలీస్, రెవెన్యూ, ఫైర్, శానిటేషన్ తదితర యంత్రాంగానికి తెలిపి సమన్వయం చేసుకొని నిర్వహించాల్సి ఉంటుందని, పూర్తి బాధ్యతగా దేవాదాయ శాఖ, మైనారిటీ సంబంధిత అధికారులు వ్యవహరించాలని గురువారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ జగదీష్ సంయుక్తంగా పేర్కొన్నారు. కొన్ని జిల్లాల్లో ముఖ్యమైన పండుగలు, బ్రహ్మోత్సవాల్లో గతంలో కొన్ని అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నవి అని అన్నారు. ప్రణాళిక లోపం కారణంగా కొన్నిసార్లు తొక్కిసలాట జరగడం, సామాన్య భక్తులకు అందుతున్న సేవల్లో అలసత్వం చోటు చేసుకోవడం వలన భక్తుల ఆందోళన చెంది గందర గోల పరిస్థితులు తల ఎత్తుతున్నాయని, అలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో జరగనున్న శివరాత్రి పర్వదిన సందర్భంగా ఎక్కువ మంది గతంలో దర్శించుకున్న భక్తుల సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేసి ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ముస్లిం మైనారిటీ సోదరులు, హిందూ భక్తులు మత సామరస్యంతో ఉండేలా ప్రజలు, అధికారులు సహకరించాలని అన్నారు. అలాగే ముస్లిం దర్గా మసీదు ఉత్సవాలు , రంజాన్ వేడుకలు , క్రిస్టియన్ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా దేవాదాయ, మైనారిటీ శాఖ అధికారులు, ఈఓ లు పోలీస్ వారి సమన్వయంతో తగినంత బందోబస్తు ఏర్పాటు ఉండేలా చూడాలని, భక్తులకు అన్ని ఏర్పాట్లు ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి అలసత్వం దేవాదాయ శాఖ, మైనారిటీ శాఖ నుండి ఉండరాదని, సమాచార మార్పిడి త్వరితగతిన పోలీస్, రెవెన్యూ, సంబంధిత అధికారులు చేర్చేలా ఏర్పాటు ఉండాలని అన్నారు. ఇలాంటి బ్రహ్మోత్సవాలు, జాతరలు, పర్వదినాల్లో ఎక్కువ మంది ప్రజలు గుమిగూడె అవకాశం ఉన్న సందర్భాల్లో ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని పోలీస్, రెవెన్యూ, ఫైర్, శానిటేషన్ తదితర యంత్రాంగానికి తెలిపి సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని, పూర్తి బాధ్యతగా దేవాదాయ శాఖ అధికారులు వ్యవహరించాలని అన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ బ్యారికెడింగ్, క్యూ లైన్ మేనేజ్మెంట్, సీసీ కెమెరాల ఏర్పాటు వాటిని పోలీస్ వారికి అనుసంధానం ఉండేలా చర్యలు తీసుకోవాలని, తగినంత లైటింగ్ ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ తదితర ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. సెక్యూరిటీ ఆడిట్ చేసి చేపట్టిన చర్యలపై నివేదిక సమర్పించాలని అన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం కొరకు ఎన్ని అవసరం ఉన్నా స్వచ్ఛ భారత్ కింద మంజూరు చేస్తామని అన్నారు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ శాశ్వత బ్యారికెడింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు ఉండాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, ఫైర్, మైనార్టీ, హెల్త్ శానిటేషన్ శాఖలు దేవాదాయ శాఖ అధికారులతో సమన్వయంతో అన్ని దేవాలయాలు మసీదులలో తదితర ముఖ్య ప్రాంతాల్లో సెక్యూరిటీ ఆడిట్ ఒక నెలలో పూర్తి చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించ రాదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ భక్తులు లోపలికి, బయటికి వెళ్ళే మార్గాలను రద్దీ ఎక్కువగా ఉండి తొక్కిసలాట జరుగకుండా ఫ్రీ గా క్యూ లైన్ కదిలేలా సక్రమంగా ఏర్పాటు నిర్వహణ ఉండాలని అన్నారు. త్రాగునీరు ఏర్పాటు, బ్యారికెడింగ్ పక్కాగా ఉండాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు ఉండాలని సూచించారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ రథోత్సవం జరిగే వాటికి ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్నామని, కలెక్టర్, ఎస్పీ సూచించిన అంశాలను తప్పక అమలు చేస్తామని అన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆయా పుణ్యక్షేత్రాల్లో జరిగే ధార్మిక కార్యక్రమాల్లో కనీస సదుపాయాలు ఉండే విధంగా ముందస్తుగా సరైన ప్రణాళిక చర్యలు తీసుకునే విధంగా దేవాదాయ, మైనారిటీ, క్రిస్టియన్ సమాజ యాజమాన్య సంస్థలకు సూచించడంతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాలను అమలు చేస్తూ పర్యవేక్షణ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ దేవాలయాల ఎండోమెంట్ అధికారులు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధానిలో బాలయ్య బిజీ బిజీ

### -హిందూపురం అభివృద్ధిపై మంత్రులతో మంతనాలు --ఎకో పార్క్ అభివృద్ధిపై ఉపముఖ్యమంత్రితో చర్చలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు వివిధ శాఖల మంత్రులను కలిసి చర్చలు సాగించారు. హిందూపురం నియోజకవర్గ అభివృద్ధిపై ఉప ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు నారాయణ, జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ లతో వేరువేరుగా బాలకృష్ణ కలిసి చర్చలు జరిపారు. ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ తో పట్టణంలోని సూరప్ప కుంటలో అభివృద్ధి చేయనున్న ఎకో పార్క్ అభివృద్ధికి నిధులపై చర్చించారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ వెనువెంటనే అక్కడి నుండి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి ఆరా తీశారు. శాసనసభ సమావేశాలకు హాజరైన స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గురువారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు మంత్రులతో సమావేశమయ్యారు. డిప్యూటీ సీఎంతో సమావేశమైన నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పంచాయతీరాజ్, అటవీ శాఖల నుండి నిధులు అధికంగా ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా సూరప్పకుంట ఎకో పార్క్ అభివృద్ధికి నిధులు త్వరగా విడుదల చేయాలని పవన్ తో కోరగా అందుకు స్పందించిన డిప్యూటీ సీఎం వెంటనే ఎకో పార్క్ కు సంబంధించిన నివేదికలు తెప్పించుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అలాగే సోమందేపల్లి నుండిగ తూముకుంట వరకు నాలుగు వరుసలు రహదారి ఏర్పాటు కు సంబంధించి ఆర్.అండ్.బి రహదారుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో సమావేశమై వెంటనే పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ త్వరగా చేపట్టాలని కోరారు. అలాగే చిలమత్తూరు మండలం టేకులోడు వద్ద పారిశ్రామిక వాడ అభివృద్ధికి పరిశ్రమలు త్వరగా వచ్చేలా చూడాలని ఆ శాఖ మంత్రి టీజీ భరత్ ను కోరారు. దీనికి తోడు గొల్లపల్లి నుండి మడకశిరకి వెళ్లే హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ కాలువను వెడల్పు చేయడానికి నిధులు త్వరగా ఇవ్వాలని మంత్రి రామానాయుడుకు నివేదించారు. అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణంకు నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. మంత్రులను కలిసిన వారిలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తో పాటు, నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పి ఏ వీరయ్యలు ఉన్నారు. కాగా డిప్యూటీ సీఎం కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి హిందూపురం నియోజకవర్గ సంబంధించిన పంచాయతీరాజ్, అటవీ శాఖ సంబంధించిన పనులపై ఆరా తీశారు. సూరప్పకుంట లో ఎకో పార్కు అభివృద్ధి సంబంధించిన నివేదికలు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా ధర్మవరంలో భారీ ర్యాలీ ప్రదర్శన - సిఐటియు




ప్రజా భూమి, ధర్మవరం

కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన నాలుగు 4 లేబర్ కోడ్లు, రద్దు చేయాలని. 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని, సిఐటియు ఇతర 12 ప్రజా సంఘాలు కలిపి తలపెట్టిన జాతీయ సమ్మెను ధర్మవరం ప్రాంతంలో సిఐటియు, ఏపీ రైతు సంఘం, ఏపీ చేనేతకార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల కార్మికులు భారీగా పాల్గొని ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ అయుబ్ ఖాన్, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు భాషా, రైతు సంఘం నాయకులు ఏ మారుతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేష్ మాట్లాడుతూ.. నూతన ఉపాధిచట్టం (జి వి బి రామ్ జి) పథకాన్ని రద్దు చేయాలని ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును కొనసాగించాలని , ఉపాధి హామీ పథకం సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ రూ.20.000 ఇవ్వాలని, అన్నిపంటలకు గిట్టుబాటుధరలు కల్పించాలని, అంగన్వాడి ,ఆశ, మిడ్ డే మీల్స్ ,వివో ఏ, ఆర్పి సమగ్ర శిక్ష నేషనల్ హెల్త్, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ రంగ ఉద్యోగులుగా గుర్తించాలని, బిల్డింగ్ ,ముఠా, ఆటో, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ కు, పిఎస్, ఈ ఎస్ ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ముఖ్యంగా కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు అమలు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు నష్టం కలిగించే చట్టాలను రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ, జేవీ, రమణ, ఎస్, రఫీ. షేక్షావలి, అంగన్వాడీ నాయకులు చంద్రకళ, దీన, అరుణ, పోతక్క, సరస్వతి మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఎం బాబు, ముకుంద, లక్ష్మీ ఓబులేసు ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ కార్మిక నాయకులు బొగ్గు నాగరాజు విద్యార్థి సంఘ నాయకులు నిరంజన్ అమన్, బత్తలపల్లి, సికేపల్లి ,కనగానపల్లి, రామగిరి మండల అంగన్వాడి వర్కర్స్, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్, ప్రైవేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం... సిపిఐ నేత ముసుగు మధు.




ప్రజా భూమి, ధర్మవరం

కార్పొరేట్, ప్రైవేట్ శక్తులకు ఊడెగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ఇకనైనా మార్పు తెచ్చుకొని కార్మికుల సమస్యల పరిష్కారానికి వెనువెంటనే కృషి చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ధర్మవరం పట్టణంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కళాజ్యోతి సర్కిల్ నందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేతి వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్,మీటర్ రీడర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ తదితరులు పాల్గొని నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేటు, ప్రైవేటు కొమ్ముగాస్తు కార్మిక లోకాన్ని మరింత బానిసలుగా మార్చే కుట్రకు తెరలేపారని మండిపడ్డారు. అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు ను తెచ్చి కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో మోడీ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఇప్పటికే అనేక రంగాలను నిర్వీర్యం చేసి కార్పొరేట్ చేతుల్లో పెడుతున్నారని, కార్పొరేట్ లో లక్షల కోట్లకు అధిపతి అవుతున్నారే తప్ప ,కార్మికులు కార్మికులుగానే ఉంటున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని అమలు చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని మండిపడ్డారు. కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం రూ.26,000 ఇవ్వాలని ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం కూడా అమలు పరచకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని వారి ప్రశ్నించారు. వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని అదేవిధంగా ఎనిమిది గంటల పని దినాలు ఉంటే దాన్ని 12 గంటలు పనులు చేసుకునే విధంగా చట్టాన్ని తీసుకొచ్చి కార్మికుల శ్రమ దోపిడికి కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందని వారు దుయ్యబట్టారు.ఈ రాష్ట్రంలో సంఘటిత అసంఘటిత కార్మికులు సమస్యలు ఏమాత్రం కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని పాపను పోలేదని తెలిపారు. ప్రభుత్వ రంగంలో ఉన్నటువంటి కాంట్రాక్ట్ ఔర్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే ప్రభుత్వాలు ఏమాత్రం కూడా పట్టించుకోలేదని విమర్శించారు.

## పంట నమోదు చేసుకోండి -కత్తెర పురుగు నివారణతో జాగ్రత్తలు తీసుకోవాలి

### -జిల్లా వ్యవసాయ అధికారి జి.కృష్ణయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి.కృష్ణయ్య సూచించారు. హిందూపురం మండలం పోచనపల్లిలో జిల్లా వ్యవసాయ అధికారి రైతులను పంట నమోదు (క్రాప్ రిజిస్ట్రేషన్) చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలో భాగంగా శివలింగప్ప పొలంలో సాగు చేస్తున్న మొక్కజొన్న, రాగి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు (ఫాల్ ఆర్మీ వారం) నివారణ చర్యలపై రైతులకు సూచనలు ఇచ్చారు. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఎకరానికి 80 గ్రాములు లేదా లీటరు నీటికి 0.4 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. సరైన మోతాదులో మందులు వాడితేనే పురుగు నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ ఫిబ్రవరి 28 అని గుర్తు చేశారు. తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాజేష్, రైతులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి రోజు అసెంబ్లీకి వెళ్లాలి - సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పాలి

## - జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి,పులివెందుల





మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు ప్రతిరోజు వెళ్లాలని, అసెంబ్లీలో రాష్ట్ర సమస్యలు పులివెందుల సమస్యలపై గళం విప్పాలని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. గురువారం ఆయన టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి పులివెందులలో అనేక సమస్యలు ఉన్నా యని వాటిని అసెంబ్లీలో చర్చిస్తే మేము కూడా అడిగేం దుకు బాగుంటుం దన్నారు. ప్రతిపక్ష హోదా ఒకరి ఇచ్చేది కాదని ప్రజలే తీర్పు నీకు ఇచ్చారని ఆయ న అన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా అసెంబ్లీలో మాట్లాడేందుకు నీకు అవకాశం ఉందన్నారు. నువ్వు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకుండా నాకు మైక్ ఇవ్వరు అని నువ్వు అంతకు నువ్వే అను కుంటే ఎట్లా అని ఆయన అన్నారు. పులివెందుల లో బ్రాహ్మణపల్లి,చిన్న రంగాపురం,పెద్ద రంగాపు రం, వైయస్సార్ కాలనీ పలు ప్రాంతాలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని అసెంబ్లీలో చర్చిస్తే పులివెందులకు మేలు జరుగుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి మైకు నీకు ఇవ్వని పక్షంలో అప్పుడు నేను అసెంబ్లీ సమావేశాలను బాయ్ కాట్ చేసి వెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి పులివెందులకు ప్రత్యేక నిధులు తెస్తామన్నారు. మీరు కూడా అసెంబ్లీలో ప్రస్తావిస్తే పని సులువు అవుతుందన్నా రు. ఎంపీ అవినాష్ రెడ్డి సమస్యలు ఏమి లేనట్లు పార్లమెంటులో నాటుకోడి మాంసం ధరలు ఎక్కువ ఉన్నాయ్ అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కోళ్లను పెంచేది కూడా రైతులే అని అన్నారు. కోడి మాంసం రేటు పెరిగితే రైతులకు మేలు జరుగు తుందన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి రైళ్లు ఆపడం బిఎస్ఎన్ఎల్ టవర్లు పెట్టడం ఇలాంటి సమస్యల మీద కాకుండా ఫ్యాక్టరీలు పెట్టే విధంగా సమావే శంలో చర్చించాలన్నారు. గతంలో అరటి ధరలు టన్ను 3000 పోతే జగన్మోహన్ రెడ్డి వచ్చి రాద్ధాం తం చేయడం జరిగిందన్నారు. ఈరోజు అరటి ధర టన్ను 25 వేల రూపాయలు ఉన్నాయన్నారు. దీని వెనక ముఖ్యమంత్రి, కలెక్టర్, మేము చేసిన కృషి ఎంతో ఉందన్నారు. అరటి ధరలు 25 వేలు పోవుతుండడంతో రైతులు ఆనందంగా ఉన్నార న్నారు. ఇప్పుడు ఎట్లా జగన్మోహన్ రెడ్డి మీరు అసెంబ్లీకి వెళ్లడం లేదు కదా ఇప్పుడు తోటల దగ్గరికి వచ్చి రైతులతో మాట్లాడితే మీకే తెలుస్తుం ది అన్నారు. ఈరోజు ఎర్రబల్లి చెరువుకు నీళ్లు పుష్కలంగా ఉన్నాయన్నారు. కొంతమంది నాయ కులు ఎర్రబల్లి చెరువుకు నీళ్లు వస్తే హరిజన వాడలో ఇల్లు కట్టుకుంటామన్నారు. అలాంటి వాళ్లే ఈరోజు వచ్చి మాకు ఎర్రబల్లె చెరువుకు నీళ్లు రాకుండా చేయండి తోటలు మునిగిపోతున్నాయని చెప్పడంతో నీటిని నిలుపుదల చేయడం జరిగింద న్నారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి రాష్ట్ర సమస్యలు పులివెందుల సమస్యలపై గల విప్పాలని మరొకసారి కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా, కడప పార్లమెంటు తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆక్కులగారి విజయ కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

## ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపిన సిఐటియు, ఎఐటియుసి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియ రద్దు చేయాలని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడి ఆశా వర్కర్లకు ఈఎస్ఐ , పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంకరించుకోవాలని సిఐటియు పులివెందుల ఏరియా కార్యదర్శి గఫూర్, అంగ న్వాడి వర్కర్స్ సిఐటియు పులివెందుల ఏరియా కార్యదర్శి సలీమా డిమాండ్ చేశారు గురువారం స్థానిక పులివెందుల సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతి రేక విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. కార్పొరేట్ల సేవలో నిమగమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా 4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకై ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్రోద్యమ కాలం నాటి చట్టాలను రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమైన చర్యని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఆర్థిక ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, ఈ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ కార్మిక వర్గం కష్టజీవులు అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుధా, మమత, స్రవంతి, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాష ,రైతు సంఘం పులివెందుల ఏరియా కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో భాగంగా సిద్ధవటంలో ర్యాలీ


ప్రజాభూమి, సిద్దవటం:




మండల కేంద్రమైన సిద్దోటం పోలీస్ కూడలి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహిం చారు మండల కేంద్రమైన సిద్ధవటంలో గురు వారం సిఐటియు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పోలీస్ లైన్ కూడలి నుండి ర్యాలీగా వచ్చి తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు అరవింద్ మాట్లాడుతూ కార్మికులు బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలని భూమిలేని పేదలకు పట్టా భూములు మంజూరు చేయాలని ధనవంతులకే భూములు కేటాయించి నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలో ప్రైవేటీకరణ రద్దుచేసి సమాన పనికి సమాన వేతనం మంజూరు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా సూర్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

ప్రజాభూమి, సిద్దవటం:



ఉమాదేవి సమేత శ్రీ నీలకంతేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో వెలసిన శ్రీ సూర్య భగవానుడి తొలి వార్షికోత్సవం సంద ర్భంగా ఛాయా దేవి, సంధ్యాదేవి సమేత సూర్యనా రాయణ స్వామి వార్ల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం సూర్య దేవుని తొలి వార్షికోత్సవం సందర్భంగా ఛాయాదేవి సంధ్యాదేవి సమేత సూర్యభగవానుల ఉత్సవ మూర్తులకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చైతన్య శర్మ మాట్లాడుతూ సూర్య భగవాన్ స్వామి తొలి వార్షికోత్సవం సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం కంకణ ధార జిలకర బెల్లం మాంగల్య ధారణ, బ్రహ్మ ముళ్ళు వంటి పూజలు నిర్వహించి ఉత్సవమూర్తుల విగ్రహాలకు కళ్యాణం నిర్వహించామని వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త బాబు అన్నప్రసాదాలు వితరణ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ పాక సురేష్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మరియు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ

ప్రజాభూమి, సిద్దవటం:



మండల కేంద్రమైన సిద్ధవటం వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం యూరి యా పంపిణీ చేయడం జరిగిందని అగ్రిక ల్చర్ ఏవో రమేష్ రెడ్డి తెలిపారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 220 యూరియా బస్తాలు, కమ్మ పాలెం, జంగాల పల్లి, వెలుగుపల్లి సిద్ధవటం గ్రామాలకు సంబం ధించిన రైతులకు యూరియా పంపిణీ చేపట్టామని రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని , రైతులు తమ పంటలకు సరిపడే యూరియా మాత్రమే తీసుకొని వెళ్లాలని అన్నారు యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు సంబంధించి యూరియా అవసరమైన రైతులు పొలానికి సంబంధించిన రైతు పాసు పుస్తకము ఆధార కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు మండల ఎస్సై హారిక ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రభాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ అంజి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జోలికొస్తే ఖబర్దార్ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలకు సిపిఐ, ఏఐటీయూసీ హెచ్చరిక

## లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే పాలక ప్రభుత్వాలు, కాలగర్భంలో కలిపేస్తామన్న కార్మిక వర్గం ఏఐటీయూసీ,


ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల ఏఐటియుసి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక పోరుమామిళ్ల గ్రామపంచాయతీ ఆఫీస్ నుండి ర్యాలీ ప్రారంభించి, పట్టణ పురవీధుల్లో మోడీ డౌన్,మోదీ డౌన్ అన్న నినాదంతో ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ గా ఆర్టీసీ బస్టాండ్ వరకు చేసి అనంతరం రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఆగ్రహం చెందారు. పోరుమామిళ్ల ఏఐటీయూసీ, ఆశ,ఆటో హమాలీ, భవన నిర్మాణం, తోపుడు బండ్లు, పంచాయతీ వర్కర్లు, అధిక సంఖ్యలో పాల్గొని, కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కడప, విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలని, 85 వేల మంది మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించడం, ప్రభుత్వ ఉద్యోగులు వలే ఆశా కార్మికులతో నిరంతరం పనిచేయించుకోవడం,, గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్ వేతనాలు, స్వచ్ఛభారత్ కార్మికులకు ఎనిమిది నెలల వేతనాలు, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తోపుడుబండ్ల, భవనం,ఆర్పీలు వీఆర్ఏలు,తదితర రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హమాలి , స్వచ్ఛభారత్, వెలుగులో పని చేస్తున్న, విద్యుత్తు, రైతుకు, ఎరువులు పురుగులు మందులు అందుబాటులోకి తీసుకురావాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, టైమ్‌స్కేల్ తదితర ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి కేశవ, జాకొబ్, మహమ్మద్ రఫీ,అధ్యక్ష కార్యదర్శులు పీరయ్య, సఫా,ఆటో,నరసింహులు, చంద్ర, సుబ్బు, ప్రభాకర్, ఆశా కార్మికులు రిజ్వాన, వెంకట లక్ష్మమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు నాగేష్, ఓబులమ్మ, ఇన్ సాబ్, స్వచ్ఛభారత్ కార్మికులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్టీయు సామాజిక సేవా కమిటీ కన్వీనర్ గా చంద్రశేఖర్ ఆచారి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




హక్కులను,బాధ్యతలను రెండు కళ్ళుగా భావించి,ఉపాధ్యాయ విద్యారంగ సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్న ఎస్టియు సామాజిక సేవలో సైతం తన వంతు పాత్ర పోషిస్తుందని ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి పేర్కొన్నారు.సామాజిక స్పృహ మెండుగా కలిగిన జి.చంద్రశేఖర్ ఆచారి లాంటి ఒక మంచి ఉపాధ్యాయుడు ఎస్టీయూలో చేరడం చాలా సంతోషించదగిన పరిణామం అన్నారు. కాశినాయన మండలంలోనే కాకుండా,పోరుమామిళ్ల ప్రాంతంలో కూడా సామాజిక సేవలో విశేషకృషి చేస్తున్న కాశినాయనమండలం మూలపల్లెకు చెందిన ఉపాధ్యాయుడు జి.చంద్రశేఖర్ ఆచారి ఎస్టీయూలో చేరిన సందర్భంగా పోరుమామిళ్లలోని ఎస్టీయూభవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, పనిచేస్తున్న పాఠశాలను సుమారు రెండు లక్షల సొంత నిధులు వెచ్చించి,సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు,పనిచేస్తున్న గ్రామం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,అనాధలు,అభాగ్యులు ఎందరికో చంద్రశేఖర్ ఆచారి అండగా నిలుస్తున్నారన్నారు. రీజనల్ సామాజిక సేవా కమిటీ కన్వీనర్ జి.చంద్రశేఖర్ ఆచారి మాట్లాడుతూ నీతి,నిజాయితీలు పట్టుదలతో పనిచేస్తూ ఒక మంచి ఉద్యమ నేపథ్యం కలిగిన ఎస్టియు ద్వారా తన సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృత పరుస్తానన్నారు.తనను గుర్తించి, తనపై నమ్మకంతో సామాజికసేవా కమిటీ కన్వీనర్ గా నియమించిన ఎస్టియు నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా శాయశక్తుల పనిచేసి సంఘానికి,వృత్తికి మంచి పేరు తెస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాఆర్థిక కార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిలర్లు వాకా చంద్రశేఖర్, ఓ.చంద్రహాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు బాలరాజు,ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,కాశి నాయన మండలశాఖ ప్రధాన బాధ్యులు నారాయణ,ప్రదీప్,పీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# అంధులకు అన్నదానం, పండ్లు పంపిణీ

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న వీరనారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైఎస్ సమతమ్మ వివాహ దినోత్స వం సందర్భంగా చేనేత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో అంధులకు అన్నదానం, పండ్ల పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగామున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, నూరభాష్ రాష్ట్ర అధ్యక్షులు రసూల్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, లు హాజరై ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అంధులకు పంపిణీ చేశారు. అనంతరం వారికి అన్నాన్ని వడ్డించి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ అవినాష్ రెడ్డి సమతమ్మ లు నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని వీరారెడ్డి, కనక,సంపత్, మహేష్, నట్టుశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల గ్రంథాలయం తనిఖీ

ప్రజాభూమి, పులివెందుల



పట్టణంలోని గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ గురువారం తనిఖీ చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన వార్షిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. లైబ్రేరియన్ కు మెంబర్ షిప్ పెంచమని సూచించారు. అలాగే గ్రంథాలయాలకు పాఠకులు అధిక శాతం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రంథాలయాధికారికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి, లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

# ఫ్రీహోల్డ్ పేరుతో ఆడుకుంటున్న కూటమి సర్కార్!

ప్రజా భూమి తొండూరు:



ఆంధ్రప్రదేశ్ లో కూటమి సర్కార్ ఏర్పడిన తర్వాత వివిధ రకాల సాకులతో లక్షలాది ఎకరాలను నిషేధిత జాబితాలో ఉంచింద్ని ప్రభుత్వం ఏర్పడిన 20 నెలలైంద్ని వైసిపి ప్రభుత్వం భూ దోపిడీకి పాల్పడిందని అనుమానిస్తుంటే,దానిపై ఈపాటికి నెగ్గు తేల్చి ఉండాల్ని అలాగని ఆ పని చేయలేద్ను అధికారులకి వచ్చి రాగానే ప్రైవేట్ భూముల్ని కూడా ఫ్రీహోల్డ్ జాబితాలో వేసింద్ని దీంతో క్రయవిక్రయాలు ఆగిపోయాయ్ని మరోవైపు ఫ్రీహోల్డ్ భూములపై తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తున్న రెవెన్యూ అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నట్లుగా తరచూ ప్రభుత్వ అనుకూల మీడియాలో వార్తలు చూస్తుంటాన్ని నెలలోపు సమస్యలన్నీ పరిష్కరించి,ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారుల్ని ఆదేశించినట్లు రెండువేల క్రితం నుంచి పలుమార్లు వింటూ ఉన్నాన్ని ఫ్రీహోల్డ్ గడువు ముగిసిన నేపథ్యంలో మరొసారి నెలపాటు కొనసాగిస్తూ రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చార్ను ఇలా గడువు ముసినప్పుడల్లా పొడిగిస్తూ పోవడం చంద్రబాబు సర్కార్ కు సరదాగా మరిందని ముఖ్యంగా రైతులు మండిపడుతున్నార్ను

# పిందె కట్టని మామిడి పూత

ప్రజా భూమి తొండూరు:



మండలంలో మామిడి చెట్లకు పూతలు విరబూసిన పూతలు చూసి మామిడి రైతులు ఈ ఏడాది పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న ఇంతవరకు చెట్లలో పిందె కట్టలేదని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నార్ను మండలంలోని మామిడి తోటలను ఉద్యాన అధికారులు పరిశీలించి మామిడి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. పలువురు మామిడి వ్యాపారులు అన్నిచోట్ల పూత విరబూసిందని మొత్తం పంట ఒకేసారి వస్తుందని దీంతో ధరలు ఆశాజనకంగా ఉండవని అతి తక్కువ ధరకే వ్యాపారులు మామిడి చెట్లు అడుగుతున్నారని చెట్లకు విరబూసిన పూత కాయలుగా మారుతుందా లేదా అని రైతులలో ఆందోళన నెలకొంది. ఇప్పటికైనా ఉద్యాన అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి మామిడి తోటలను పరిశీలించి రైతులకు పంట దిగుబడి బాగా వచ్చే విధంగా సలహాలు,సూచనలు ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# నిరుపేదలకు అండగా కూటమి ప్రభుత్వం

## చెక్కును అందిస్తున్న హరి ప్రసాద్, కుప్పాల వెంకటసుబ్బయ్య

ప్రజాభూమి, సిద్దవటం:



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్టీఆర్ భరోసా ద్వారా అనారోగ్యాలతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టడం శుభ పరిమాణమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మాట్లాడుతూ ఎంతోమంది అనారోగ్యాలతో బాధపడుతూ వైద్యం కోసం లక్షలు ఖర్చు పెట్టుకున్న కుటుంబాలకు ఆసరాగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒక భరోసా కల్పించామని ఒంటిమిట్ట మండలంలోని నరసన గారి పల్లె చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి అనారోగ్యాలతో ఎన్నో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం కోసం డబ్బులు ఖర్చు పెట్టుకుందని వారి కుటుంబానికి భరోసాగా 2,31,480,00 రూ, చెక్కు అందించామని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చెప్పిన వాగ్దానాల ప్రకారం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు పరిచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుచ్చిపై సోమస్కందమూర్తిగా ఊరేగిన శ్రీకపిలేశ్వర స్వామి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి)



తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఐదో రోజైన గురువారం ఉదయం శ్రీ కామాక్షి సమేత శ్రీ సోమస్కంధమూర్తి తిరుచ్చిపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల



నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. మహాదేవుడైన కపిలేశ్వరస్వామిని బ్రహ్మోత్సవ వేళ ఈ తిరుచ్చి వాహనంపై దర్శించే భక్తుల కోరికలు నెరవేరతాయని ఐతిహ్యం.అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. వాహన సేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, విశేషంగా భక్తులు పాల్గొన్నారు.

# తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు -మంగళం డిపో అభివృద్ధిపై వినతి పత్రం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



తుడా కార్యాలయంలో గురువారం తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డిని తిరుపతి జిల్లా మంగళం ఆర్టీసీ రీజనల్ డిపో మేనేజర్ సురేంద్ర కుమార్ మరియు అసిస్టెంట్ మేనేజర్ శ్రీమతి కె. సంధ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళం ఆర్టీసీ డిపోకు సంబంధించిన పలు అభివృద్ధి పనులపై వారు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తో చర్చించారు.ప్రధానంగా డిపో డెవలప్మెంట్ మరియు బ్యూటిఫికేషన్ పనుల నిమిత్తం తుడా సహకారం అందించాలని కోరుతూ వారు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. మంగళం ఆర్టీసీ డిపో పరిసరాలను మరింత ఆహ్లాదకరంగా మార్చేందుకు చేపట్టాల్సిన బ్యూటిఫికేషన్ పనులను వివరించారు. ప్రయాణికులకు మరియు సిబ్బందికి మెరుగైన సౌకర్యాల కల్పన కోసం డిపోలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని తుడా ఛైర్మన్ ను కోరారు. వినతి పై సానుకూలంగా స్పందించిన తుడా ఛైర్మన్, నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# దేవళం వేణుగోపాల్ చిత్రపటానికి నివాళులర్పించిన తుడా ఛైర్మన్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి



జనసేన నేత హేమ కుమార్ తండ్రి దేవళం వేణుగోపాల్ దశదిన కార్యక్రమానికి హాజరై, నివాళులర్పించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తిరుపతి జనసేన పార్టీ నాయకులు హేమ కుమార్ తండ్రి శ్రీ దేవళం వేణుగోపాల్ ఇటీవల స్వర్గస్తులైన విషయం తెలిసిందే. గురువారం తిరుపతిలో నిర్వహించిన వారి దశదిన కార్యక్రమానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరయ్యారు. వేణుగోపాల్ చిత్రపటానికి డాలర్స్ దివాకర్ రెడ్డి ఘన నివాళులర్పించి,హేమ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నేతలు, స్థానిక నాయకులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ మూలస్థానమ్మ తల్లికిపట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట లో మూలస్థానమ్మ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న పులివర్తి సుధా రెడ్డి కి పూర్ణకుంభ స్వాగతం పలికిన అర్చకులు, కూటమి



ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు. మూలస్థానమ్మ తల్లిని దర్శించుకుని , ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి . అనంతరం వేద ఆశీర్వచనం అందించిన పండితులు, అమ్మవారి తీర్థప్రసాదాలను పులివర్తి సుధా రెడ్డికిఅందించారు.సందర్భంగా ఆమె మాట్లడుతూ చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు , కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# ఏకీకృత కుటుంబ సర్వే ధృవీకరణ

## -ఎంపీడీవో వెంకటరత్నమ్మ

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడుకండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల పరిధిలోని కంచనపుత్తురు లో మండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో సామాజిక సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం సందర్శించి ఏకీకృత కుటుంబ సర్వే వివరాలను సమగ్రంగా పరిశీలించి ధృవీకరించారు. గ్రామంలోని కుటుంబాల నమోదు వివరాలు, సంక్షేమ పథకాల అర్హతలు, ఆధార్ అనుసంధానం, ఆదాయ ప్రమాణాలు తదితర అంశాలను అధికారులు సవివరంగా పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు సరైన సేవలు చేరేలా ఏకీకృత కుటుంబ సర్వే కీలక ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సర్వే ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని అధికారులు కోరారు.

# మోహినీ అవతారంలో జగన్మోహనాకారుడు గా శ్రీ కళ్యాణ వెంకన్న..!





ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

శ్రీనివాసమంగాపురం శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం ఉదయం 8 నుండి 9 గంటల వరకు మోహినీ రూపంలో శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై శ్రీనివాసుడు పల్లకీలో, తిరుచ్చిపై చిన్ని కృష్ణుడు ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. పల్లకీ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, కేరళ కళాకారుల వాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**మోహినీ అవతారం -- మాయా మోహ నాశనం..:**ఈ అవతారం ద్వారా జగత్తు అంతా మాయామోహానికి లొంగివుందని, అదంతా తన లీలేనని స్వామి వారు తెలియజేస్తున్నారు. తన భక్తులుకానివారు ఈ జగన్మాయకు లోను కాక తప్పదని స్వామివారు ఈ రూపంలో చాటి చెబుతున్నారు వాహన సేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, కంకణబట్టార్ బాలాజీ రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ముని కుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**గరుడ వాహనం --:** రాత్రి 7 గంటలకు విశేషమైన గరుడవాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారు కటాక్షించనున్నారు.

**గరుడ వాహనం -- సర్వపాప ప్రాయశ్చిత్తం :** పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా దాస ప్రపత్తికి తాను దాసుడనని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియచేస్తున్నారు.

# వైభవంగా ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం రాత్రి 7 గంటలకు జరుగనున్న శ్రీవారి గరుడ సేవలో అలంకరించేందుకు ఉదయం శ్రీ గోవిందరాజస్వామి ఆలయం నుండి ఆండాళ్ అమ్మవారి మాలలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గోదా కల్యాణయాత్ర పేరిట నిర్వహించే ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ యాత్ర శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది.



ఆలయం నుండి ఎస్వీ గోసంరక్షణశాల, తాటితోపు, పెరుమాళ్లపల్లి మీదుగా అంబారీపై మాలల ఊరేగింపు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది.భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా అంబారీపై మాలలు ఆలయానికి చేరుకున్నది. అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా ఆండాళ్ అమ్మవారి మాలలను శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి మూలవిరాట్‌కు అలంకరించారు. అనంతరం రాత్రి జరిగే శ్రీవారి గరుడ సేవలో ఈ మాలలను స్వామివారికి అలంకరించనున్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, స్థానిక ఆలయాల డెప్యూటీ ఈవోలు వరలక్ష్మీ, శాంతి, ఏఈవో గోపినాథ్, ఇతర ఉన్నతాధికారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ఫిబ్రవరి 13న స్వర్ణ రథోత్సవం :** శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన శుక్రవారం స్వర్ణ రథోత్సవం వైభవంగా జరుగనుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 8 నుండి 9 గంటల వరకు గజవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

# ఘనంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ లో క్రీడా సంబరాలు

## - ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

గత మూడు రోజులుగా ఉమ్మడి చిత్తూరుజిల్లాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు మరియు ఉద్యోగస్తులకు జరుపబడిన స్పోర్ట్స్ మీట్ నందు వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించబడి పురుషుల విభాగంలో సీనియర్స్, జూనియర్స్ మరియు మహిళల విభాగాలలో ప్రతిభ కనబరచి విన్నర్స్ మరియు రన్నర్స్ గా గెలిచినవారికి ఈ దినము తిరుపతి పట్టణము నందలి "కచ్చపి ఆడిటోరియం" నందు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఐఏఎస్ చేతుల మీదుగా ట్రోఫీలను బహూకరించడం జరిగినది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా కలెక్టర్ గారు క్రీడల ప్రాముఖ్యత గురించి ప్రసంగిస్తూ,ఈ క్రీడా సంబరంలో పాల్గొనడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. విధుల నిర్వహణతో పాటు క్రీడలు కూడా జీవితంలో అత్యంత ముఖ్యమైనవి. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు మరియు టీమ్ వర్క్ ను నేర్పుతాయి. ఈ క్రీడా దినోత్సవాన్ని చాలా అద్భుతంగా, క్రమశిక్షణలో నిర్వహించిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు నా ప్రత్యేక అభినందనలు. మూడు రోజుల నుండి ఎంతో ఉత్సాహంగా, క్రీడాస్ఫూర్తితో ఆడిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని చూస్తే నాకు చాలా గర్వంగా ఉంది. గెలుపోటములను సమానంగా స్వీకరించడం క్రీడల్లోనే నేర్చుకోగలము. ఇక్కడ ప్రతిభ కనబరిచిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారిని రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని, మన జిల్లాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులకు, భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. క్రీడాకారులందరికి శుభాకాంక్షలు!. ఈ స్పోర్ట్స్ మీట్ నందు డిప్యూటి కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్లు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు, చిత్తూరు మరియు తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మినిస్టీరియల్ మరియు ఆఫీసు సబార్డినేట్ కాడర్ ల నుండి (200) మంది ఈ క్రింద తెలుపబడిన వివిధ క్రీడా విభాగాలలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ అసిస్టెంట్ కమీషనర్లు శ్రీనివాసచారి మరియు బాలకృష్ణన్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు శ్రీనివాస్ మరియు నాగ మల్లేశ్వర రెడ్డి అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటిండెంట్లు వాసుదేవ చౌదరి మరియు సుబ్రమణ్యం లు, చిత్తూరు మరియు తిరుపతి జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో కందాడు, వికృతమాలలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్:డాక్టర్ ఎం.నాగరాజు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి)



టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం ఏర్పేడు మండలం పాపానాయుడుపేట పిహెచ్సీ పరిధిలోని కందాడు, వికృతమాల గ్రామాల్లో పింక్ బస్సుల ద్వారా ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ ఎం.నాగరాజు తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో మెడికల్ ఆఫీసర్ జి.లావణ్య, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ కె.శ్రీదేవి, సూపర్వైజర్లు సుబ్రహ్మణ్యం, మంజుల, ఎంఎల్ హెచ్ పిలు లక్ష్మీనరసమ్మ, రమ, ఏఎన్ఎంలు భక్తవత్సలమ్మ, నిర్మల, లలిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయ వంతంగా ముగిసిన ఆధ్యాత్మిక మహా పాదయాత్ర

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నుంచి నుంచి శ్రీనివాస మంగాపురం వరకు కాలినడకన పట్టు వస్త్రాలు తీసుకు వెళ్లి సమర్పించిన చెవిరెడ్డి కుటుంబం. పల్లెల మీదుగా ఆధ్యాత్మికత యాత్ర సాగుతుండగా కర్పూర హారతులు పట్టిన మహిళలు-ఉదయం 6 గంటలకు బయలు దేరిన ఆధ్యాత్మిక మహా పాదయాత్ర. నిరాట



కంగా యాత్రను సాగించి మధ్యాహ్నం 1.30 గంటలకు శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంకు చేరుకున్న యాత్ర ఆలయం వద్ద సాదర స్వాగతం పలికిన టీటీడీ అధికారులు.,ఆలయంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు అందజేసిన చెవిరెడ్డి కుటుంబం. తమతోపాటు వందలాదిగా వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనం .తన వెంట నడిచి వచ్చిన భక్తులు అందరికీ దగ్గరుండి దర్శనం చేయించిన చెవిరెడ్డి భక్తులు అందరు దర్శనం చేసుకున్న తరువాత స్వామి దర్శనం చేసుకున్న చెవిరెడ్డి - దర్శనానంతరం చెవిరెడ్డికి తీర్థం, ప్రసాదాలు అందించిన అధికారులు, పండితులు.



# రైతులు ప్రకృతి వ్యవసాయం పై మొగ్గు చూపాలి

## రైతులు సాంకేతిక పరిజ్ఞానం, ఎఫ్ పి ఓలు, రైతు సంఘాల ద్వారా సమిష్టి వ్యవసాయం చేయాలి-: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి





ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా -- సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో పాల్గొని దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఏ ఎన్ జి ఆర్ ఏ యు ), తిరుపతి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా -- సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీమతి డా శారద జయలక్ష్మి దేవ, వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలసి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పాల్గొని వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కిసాన్ మేళా -- సమగ్ర వ్యవసాయం కార్యక్రమంలో, రైతులు విత్తనం వేయడం నుండి కోత దాకా సంప్రదాయ పద్ధతులకే పరిమితం కాకుండా సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ఈఓలు), రైతు సంఘాలు ద్వారా సమిష్టిగా వ్యవసాయం చేస్తే ఆదాయం పెరగడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. 10--15 మంది రైతులు కలసి సాగు, కొనుగోలు, మార్కెటింగ్ నిర్వహిస్తే లాభదాయకత పెరుగుతుందని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సంవత్సరానికి సుమారు 20,000 నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. అలాగే మైక్రో ఇరిగేషన్ పరికరాలు, వ్యవసాయ యాంత్రీకరణ సాధనాలు, రుణ సౌకర్యాలు తదితర మద్దతు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. రైతులు ఇతరులు ఏమి పండిస్తున్నారో అనుసరించడం కాకుండా వ్యవసాయ అధికారులను, శాస్త్రవేత్తలను సంప్రదించి శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలి అని సూచించారు. గతంలో అనుభవించిన పంట నష్టాల ఉదాహరణలను ప్రస్తావిస్తూ, సరైన సలహాలు తీసుకోకపోతే ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం ప్రభుత్వం మరియు అధికారులు గ్రామాలకే చేరుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రైతులు పంటల వైవిధ్యీకరణ (డైవరిఫికేషన్) వైపు దృష్టి సారించి, సహజ వ్యవసాయం (ప్రకృతి వ్యవసాయ) పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. అధిక ఎరువుల వినియోగం వల్ల ఖర్చులు పెరగడం, భూసారం తగ్గిపోవడం, దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని పేర్కొంటూ యూరియా వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. పశుసంపద ఉన్న రైతులు సహజ వ్యవసాయానికి మారితే దీర్ఘకాలంలో లాభదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల ద్వారా శాస్త్రవేత్తలు, సిబ్బంది రైతులకు ఆధునిక సాంకేతికతలు, కొత్త పంట రకాలపై వివరాలు అందించారు. ప్రైవేట్ సంస్థలు, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అధికారులు వి, సత్యనారాయణ దామోదర్ నాయుడు, శివ నారాయణ, గోవిందరాజులు శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెంచయ్య చౌదరి వివిధ జిల్లాల నుండి వ్యవసాయ ఉద్యానవన శాఖ అనుబంధ సంస్థల ప్రతినిధులు, అధికారులు,విద్యార్థులు, పెద్ద ఎత్తున రైతు సంఘ నాయకులు రైతులు ఎన్జీరంగా విశ్వవిద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# పిచ్చాటూరులో సార్వత్రిక సమ్మె ర్యాలీ - లేబర్ కోడ్లను రద్దు చేయండి..సిఐటియు

## కనీస వేతనం 26000 ఇవ్వాలి - స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా పిచ్చాటూరు మండల కేంద్రంలో సాయిబాబా గుడి నుండి బస్టాండ్ వరకు సి ఐ టి యు , ఏఐటియుసి, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్ధన్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం కార్మికుల కు ఉన్న చట్టాలను రద్దుచేస్తూ కార్పొరేట్ కంపెనీలు అనుకూలంగా నూతన చట్టాలు పేరుతో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మికులకు ఎనిమిది గంటల పని దినాన్ని 10 నుంచి 12 గంటలకు పెంచడం దుర్మార్గమని విమర్శించారు స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు తక్షణమే లేబర్ కోర్టులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేయాలని రైతు పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలకు చట్ట పరిధిలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం దుర్మార్గమన్నారు నూతనంగా తీసుకొచ్చిన పథకంలో వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసే విధంగా ఉందని ఆవేదన చెందారు గతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ప్రస్తుతం 60 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం 40% భరించడం వల్ల సంవత్సరానికి ?4,000 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడే అవకాశం ఉందని ఆందోళన వెలుబుచ్చారు ఎంత భారీ స్థాయిలో నిధులు పట్టలేని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ఆటకెక్కించేందుకు ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉన్న హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమైనారని విమర్శించారు .లేబర్ కోడ్లు వల్ల కార్మికులకు తమ జీతాల పెంపుపై యాజమాన్యాలతో చర్చలకు వీలు లేకుండా కార్మిక సంఘాలు పెట్ట లేకుండా దుర్మార్గంగా చట్టాలను సవరించాలని దుయ్యబట్టారు. కార్మికులకు పని గంటలు పెంచడమే కాక మహిళా కార్మికులను కూడా రాత్రి వేళల్లో పని చేసేందుకు అనుమతించడం అత్యంత దుర్మార్గం అని విమర్శించారు. తక్షణమే మోడీ ప్రభుత్వం కార్మిక లకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్లను రద్దుచేసి పాత పద్ధతిలోనే కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను భవిష్యత్తులో కార్మిక సంఘాలను ఐక్యం చేసి ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వాలు కార్మిక కోడ్లను రద్దుచేసి అంగన్వాడీ, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్లకు, కనీస వేతనం చట్టం ప్రకారం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లకు ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో తీవ్రమైన పోరాటాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. నాగలాపురం పిచ్చాటూరు కెవిబి పురం నారాయణ వనం మండలాల నుండి అంగన్వాడి ఆశ గ్రీన్ అంబాసిడర్లు పంచాయతీ కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు భారీ స్థాయిలో ర్యాలీ సాయిబాబా గుడి నుండి ర్యాలీగా పాల్గొని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ముగించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కృష్ణవేణి కళ్యాణి నాగభూషణ అమ్మ పూర్ణమ్మ శివ శంకరి భారతి ప్రమీల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాణి వైదేహి ఏఐటీయూసీ నాయకులు సుభాష్ పంచాయతీ కార్మిక సంఘం నాయకుడు జానకిరామ్ సిఐటియు నాయకులు ముని శంకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు శంకరయ్య లక్ష్మయ్య బత్తెమ్మ రైతు సంఘం నాయకులు వెంకటయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# విడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి



తిరుపతి జిల్లా నాగలాపురం మండలం వేంబాకం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా కేవైసీ, సికేవైసీ, రీకేవైసీ, సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూకో బ్యాంక్ మేనేజర్ విష్ణు కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేవైసీ రీకేవైసీ చేయించుకోవడం వల్ల ఎలాంటి నిరంతరాయం లేకుండా అకౌంట్ ను కొనసాగించుకోవచ్చన్నారు. అదేవిధంగా ఇన్సూరెన్స్ 1.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,2.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన గురించి వివరించారు. అనంతరం ఏపీజీబీ మేనేజర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి,ఆధార్ అకౌంట్ నెంబర్ మొదలైన వాటి గురించి అడిగినట్లయితే ఇవ్వకూడదని తెలిపారు.అనంతరం విడ్స్ క్లస్టర్ కోఆర్డినేటర్ చెంచయ్య మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్,బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ వేసుకోవాలన్నారు. ఇన్సూరెన్స్ వేసుకున్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కార్తీక్, జానకిరామయ్య, క్రాంతి కుమార్ తరితరులు పాల్గొన్నారు.

# అధికార నంది వాహనంపై దర్శనమిచ్చిన వాల్మీకేశ్వర స్వామి

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి



నాగలాపురం మండలం సురుటుపల్లి లోని శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి మహోత్సవాలలో ఐదవ రోజైన గురువారం ముక్కంటీసుడు అధికార నంది వాహనంపై ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. యాగశాలపూజ స్వామి అమ్మవార్లకు అభిషేకం జరిగింది. సాయంత్రం యాగశాల పూజ, పూర్ణాహుతి కార్యక్రమాలు వైభవంగా జరిగింది. ఉభయ దారులు మాజీ సురుటపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం ముని చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు యాగశాల పూజలో పాల్గొన్నారు. ప్రదోష మండపంలో మరగదాంబిక అమ్మవారికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి అభిషేకాలు అలంకరణలు మంగళ హారతులు ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత పర్యవేక్షణలో ఇచ్చారు. ఉభయ దారులు ఏవీఎం మునిచంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారి మహా హారతులు అందుకున్నారు. అనంతరం స్వామి వారు అధికార నంది వాహనంపై ఆశీనులై మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భజనల మధ్య ఆలయ ప్రాకారోత్సవం లో దర్శనమిచ్చారు. అనంతరం స్వామి అమ్మవారు మాడవీధులలో ఊరేగుతూ ఇంటింటా కర్పూర హారతులు అందుకుంటూ భక్తులకు కనువిందు చేశారు. ఆలయంలో భక్తులకు ప్రసాదాల వినియోగం జరిగింది, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శ్రీనివాసులు నాయుడు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ

ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రగతి సంస్థ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో దేవుడి పెళ్లి రోజున ప్రతి యేటా సామూహిక వివాహాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆది దంపతులకు పెళ్లి జరిపే రోజు వివాహాలు జరిగితే ఆ జంటలు కలకాలం ఆనందంగా, అన్యోన్యంగా ఉంటాయని ప్రజల విశ్వాసం. కానీ ఈ పర్వదినాన బాల్య వివాహాలు చోటు చేసుకోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తోంది. మన నమ్మకాలకు, విశ్వాసాలకు అమూల్యమైన బాల్యాన్ని బలి ఇవ్వడం (బాల్య వివాహాలు చేయడం) చట్ట రీత్యా నేరం. బాల్య వివాహాలకు పాల్పడితే కుటుంబ సభ్యులు, బంధువులు, పూజారి మొదలు క్యాటరింగ్ చేసిన వారి వరకు ప్రతి ఒక్కరూ శిక్షార్హులే. 2009 నుంచి మాస్ మ్యారేజెస్ సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలన కొరకు ప్రగతి సంస్థ చేస్తున్న కృషి గురించి ఈ సందర్భంగా ఆయన వివరించారు. శివరాత్రి దేవుడి పెళ్లి, సామూహిక వివాహాల సమయంలో పట్టణం నలుమూలలా చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి గవర్నమెంట్ డిపార్టుమెంటులతో కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపివో శాంతి దుర్గ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకుంటే కలిగే అనర్థాల గురించి, అంగన్వాడి సేవలు గురించి వివరించారు. మెడికల్ ఆఫీసర్ శివకుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే ఆరోగ్య పరమైన, మానసిక సమస్యల గురించి, టీనేజి ప్రెగ్నెన్సీ గురించి, మాతా శిశు మరణాలు గురించి వివరించారు. ప్రిన్సిపాల్ మాధవి లత మాట్లాడుతూ చిన్న వయసులో ఆకర్షణలకు లోనై బాల్య వివాహాల బారిన పడకుండా పిల్లందరూ చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. సీఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలపై వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలి, బాల్య వివాహాలపై ఉపేక్షించేది లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రగతి సంస్థ సిబ్బంది లక్ష్మి నారాయణ, చంద్ర శేఖర్, జయలక్ష్మి, బోస్, ప్రభాకర్ రాజేశ్వరమ్మ, సుమలత, కోటయ్య, లత, మోహన్ బాబు. తదితరులు పాల్గొన్నారు

# పాచి పట్టిన కొళాయిలతో శుభ్రత లోపం

## ఏపీ టూరిజం బస్టాండ్ పహిరి గోడ వద్ద మున్సిపల్ శాఖ అధికారులు నిర్లక్ష్యం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీ కాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా ఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుసంధానంగా ఉన్న ఏపీ టూరిజం బస్టాండ్ సమీపంలోని పహిరి గోడ అసుకొని ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు ప్రస్తుతం తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. కొళాయిల చుట్టూ పాచి పట్టి అపరిశుభ్రంగా మారడం పట్ల యాత్రికులు, స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో తాగునీటి కొరతతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఇక్కడ ఏర్పాటు చేసిన తాగునీటి కొళాయిలు మరమ్మత్తుల లేకుండా . కొళాయిల చుట్టూ పచ్చని పాచి, చెత్త పేరుకు పోవడంతో శుభ్రత పూర్తిగా లోపించిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు, ప్రయాణికులు వచ్చే ఈ ప్రాంతంలో ఇలాంటి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడటం స్థానికులు విమర్శిస్తున్నారు. పాచి పట్టిన కొళాయిల వద్ద నీరు తాగడానికి ప్రజలు వెనుకాడుతున్నారని ఇది ఆరోగ్యపరమైన సమస్యలకు కూడా దారి తీసే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మున్సిపల్ శాఖ అధికారులుగానీ, దేవస్థానం అధికారులుగానీ, ఇప్పటి వరకు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని యాత్రికులు విమర్శిస్తున్నారు.పరిసర ప్రాంతాన్ని శుభ్రపరచి, పాచి తొలగించి పరిశుభ్రతను మెరుగుపరచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు భక్తులు కోరుతున్నారు

# కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



విద్యార్థి దశలో కెరీర్ గైడెన్స్ పాత్ర కీలకమని ప్రిన్సిపాల్ వెంకటరమణ అన్నారు. చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఈ రోజు వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ ట్రైనర్ ప్రముఖ మానసిక వైద్యులు డా. కిషోర్ కుమార్ విద్యార్థులకు కెరీర్ పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో చేరుకోవాల్సిన లక్ష్యాలపై స్పష్టత పొందుతారని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఎలాగో తెలుసుకుంటారని, తమ ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా సరైన కెరీర్ ఎలా ఎంచుకోవాలో అవగాహన కలుగుతుందని తెలిపారు.అలాగే ప్రముఖ మిమిక్రీ కళాకారులు విజయ్ కుమార్ పిల్లలతో మాట్లాడే బొమ్మ ద్వారా వారిని విద్యార్థి యొక్క ఆవశ్యకతను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శన అందరినీ ఆక్కటుకున్నది.అనంతరం అనంతప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి విలువైన అవగాహన కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించినందుకు వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. పైడి అంకయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు .

# తమిళనాడు మాజీ సీఎంకు ఘన స్వాగతం

ప్రజాభూమిప్రతినిధి - నగరి



శ్రీవారి దర్శనానికి నగరి మీదుగా తిరుమలకు వెళుతున్న తమిళనాడు మాజీ సీఎం ఎడప్పాడి కె. పళనిస్వామి. గురు వారం నగరి పట్టణంలోని బైపాస్ ఓం శక్తి గుడి సర్కిల్ వద్ద ఏఐఏ డీఎంకే నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి వి.ఆంబ్రోస్ విల్సన్ ఆధ్వర్యంలో ఆయనను శాలువా తో సత్కరించారు. ఏఐఏడీఎంకే నగరి నాయకులు తమిళనాడు ఎన్నికల్లో మీరే సీఎం అంటూ నినాదాలు చేశారు.నాయకులు మాజీ సీఎంకు ఏపీలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా ఆయన స్పందించి పార్టీ నాయకులు ను పార్టీ కార్యాలయంలో నన్ను కలవాలని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఏఐఏడీఎంకే చిత్తూరు జిల్లా కార్యదర్శి.ముత్తు కుమరన్. పెరియస్వామి .పాండు. శంముగం నాయుడు. మూర్తి. సంబంధం.సురేష్. సుబ్రహ్మణ్యం. గోపి. కైలాసం.పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు-- సుస్థిర జీవనోపాదులే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు ఈ--నారీలు, సి.ఆర్.పి. విఓఏలకు శిక్షణ మహిళా సంఘాల సభ్యులకు సుస్థిర జీవనోపాధులు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఏపీఎం మునెయ్య పేర్కొన్నారు. గురువారం ఈ--నారీలు, సి.ఆర్.పి.లు, విఓఏలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 16 నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు మండలంలోని మహిళా సంఘాల ప్రతి సభ్యురాలు మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక కార్యకలాపాలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయ సాధనలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వాకాటి కరుణ, ఆదేశాల మేరకు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.యన్. శోభన్ బాబు ఆధ్వర్యంలో ఈ సర్వే చేపట్టబడుతున్నట్లు వివరించారు. సభ్యులు ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉపాధి కార్యక్రమాలు, ప్రాథమిక పెట్టుబడి, నెలవారీ ఆదాయం/అమ్మకాలు ఖర్చులు నికర ఆదాయం తదితర అంశాలను సేకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాబోయే సంవత్సరంలో కొత్త వ్యాపారాలు ప్రారంభించాలనే ఆసక్తి ఉన్నవారిపై కూడా వివరాలు నమోదు చేయనున్నట్లు చెప్పారు. ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబంలో కనీసం ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే ప్రభుత్వ సంకల్పం ఉందని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారంతోనే సరైన ప్రణాళికలు రూపొందించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయగలమని అన్నారు. కావున సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ సమగ్రంగా, నిజమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ--నారీలు, సి.ఆర్.పి.లు, విఓఏలు, సీసీలు మరియు అకౌంటెంట్లు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 13 ఫిబ్రవరి 2025


# రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షేత్ర స్థాయి పర్యటన



## - జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



ప్రజభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల అమలు పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, రైల్వే కోడూరు నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించారు. తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ తో కలిసి వివిధ ప్రాంతాలను సందర్శించి సంబంధిత శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పర్యటనలో భాగంగా కడప--రేణిగుంట జాతీయ రహదారి పరిధిలోని కుక్కలదొడ్డి, ఉప్పరపల్లి ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకొని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను నాణ్యతతో పాటు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా చర్యలు పాటిస్తూ రవాణా సౌకర్యాలు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం శెట్టిగుంటలో ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన కలెక్షన్ పాయింట్ ను పరిశీలించి, రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపర్చే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉప్పరపల్లి వద్ద పండిస్తున్న వాటర్ మెలన్ (కర్బూజ) తోటలను సందర్శించి రైతులతో పంట సాగు విధానాలు, దిగుబడి, మార్కెట్ పరిస్థితులపై చర్చించారు. అలాగే అరటి సాగు తోటలను పరిశీలించి సాగు పద్ధతులు, నీటి వినియోగం, దిగుబడులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు లాభసాటి పంటలను సాగు చేయడానికి ఆసక్తి చూపాలని, ఉద్యానవన శాఖ సలహాలను పాటించాలని సూచించారు. పర్యటనలో భాగంగా శెట్టిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్య సేవలు సమర్థంగా అందుతున్నాయా, ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అనే అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. అవసరమైన సదుపాయాలు, పరిశుభ్రత, సేవల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన అభివృద్ధి పనులు, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి అంశాలపై జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉద్యానవన శాఖ అధికారి దశరధరామిరెడ్డి, డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, రైల్వే కోడూరు తహసీల్దార్ అమరనాథ్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
హక్కులను సాధించుకునేంతవరకు పోరాడుతాం

# హక్కులను సాధించుకునేంతవరకు పోరాడుతాం

## - సమ్మెలో బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలపై కన్నెర్రా చేసిన కార్మిక సంఘాలు



ప్రజభూమి ప్రతినిధి - సత్యవేడు:
కార్మిక హక్కులను సాధించుకోవడమే ధ్యేయంగా కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు ఏఐటీయూసీ, ఐఎటి యుసి, రైతు సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం సత్యవేడులో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, ఎఐటియుసి జిల్లా నాయకులు ఆంబాకం చినరాజు ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి ప్రారంభమై గాంధీ రోడ్డు,నేతాజీ రోడ్డు గుండా కొనసాగి మరల గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని ముగించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఆంభాకం చినరాజు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. విశాఖ ఉక్కు తో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను ఆపాలని పేర్కొన్నారు. కనీస వేతనం 30 వేలు రూపాయలు చెల్లించాలి. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి. రైతు పంటలకు గిట్టుబాటు ధర,కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, రుణాలు ఇవ్వాలి చెప్పుకొచ్చారు. ఉపాధి హామీ పథకంలో మార్పులను రద్దు చేసి 200 రోజులు పని దినాలు కల్పించాలి,సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి. కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్, టైం స్కేల్ తదితర ఉద్యోగులని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికన్నా కేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కడుపు కొట్టి బడా వ్యాపారులకు దోచిపెట్టడం మాని కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లేకుంటే హక్కులను సాధించుకునేంత వరకు పోరాడుతామని కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.ముని రాజ ,కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణాచలం, సిఐటియు అనుబంధ సంఘాలు గ్రీన్ అంబాసిడర్,అంగన్వాడి,ఆశ,భవన నిర్మాణ కార్మిక సంఘం,పారిశుద్ధ్య కార్మిక సంఘం,డప్పు కళాకారుల సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం,మధ్యాహ్న భోజన పథక సంఘం,హాస్పిటల్ సానిటర్ వర్కర్స్ సంఘం,యువజన సంఘం,ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్మిక సంఘం, ఏఐటీయూసీ సంఘం, ఐఎఫ్టియు, ఏఐవైఎఫ్ సంఘం మరియు ఇతర వామపక్ష కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేశారు.

# క్రమశిక్షణ కమిటీ సమావేశం




ప్రజభూమి ప్రతినిధి
- తిరుపతి కలెక్టరేట్:
తిరుపతి కలెక్టరేట్ మీటింగ్ హాల్లో జరిగిన జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశనికి అధ్యక్షత వహించిన రోనంకి గోవింద రావు జాయింట్ కలెక్టర్, తిరుపతి జిల్లా డాక్టర్ ఎన్టీఆర్ వైద్యా సేవ హాస్పిటల్ కు సూచనలు క్రింది విధంగా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ఐ వి ఆర్స్ కాల్స్ ద్వారా నేరుగా ప్రజలకు వైద్యాసేవ సేవలు పనితీరు పర్యవేక్షణ చేస్తుంది వచ్చిన ఫీడ్ బాక్ ద్వారా హాస్పిటల్స్ పనితీరు మెరుగుపరచు కోవాలని ఆదేశించారు. అలాగే వైద్యాసేవలో అర్హత ఉన్న అందరికి ఉచిత వైద్యాసేవలను అందించాలని దిశా నేర్దేశం చేసారు. పీఎం జే వై ద్వారా అర్హత ఉన్న అందరికి వైద్యం అందించాలని,హెల్త్ కార్డు లేని పేదలకు సీఎం సి ఒ ద్వారా ఆధార్ కార్డు ద్వారా ఉచిత వైద్యాసేవాలను అందిస్తున్నట్లు అవగాహన కల్పించాలి అని చెప్పారు. ఆసుపత్రులలో రోగులకు నాణ్యమైన భోజన వసతి మరియు ఆసుపత్రుల లో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. జిల్లా సమన్వయా అధికారి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మరియు జిల్లా మేనేజర్ శివకుమార్ లీడర్స్ మరియు స్విమ్స్ నుండి, ఎస్ వి ఆర్ ఆర్ సీస్ ఆర్ ఎం ఓ, గవర్నమెంట్ మీటర్నిటీ హాస్పిటల్, అమర హాస్పిటల్, సాయిసుధ హాస్పిటల్, శ్రీ రమాదేవి హాస్పిటల్, సంకల్ప హాస్పిటల్, డి బి ఆర్ అండ్ ఎస్ కె హాస్పిటల్ మెడ్ కో లు మొత్తం 38 హాస్పిటల్ సిబ్బంది సమావేశానికి హాజరు అయ్యారు.

# ద్విచక్రవాహనం అదుపుతప్పి కాలువలో పడి యువకుడు మృతి





ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ వెస్ట్ వరత్తూరు బస్ స్టాప్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందిఈ ప్రమాదంలో వరదయ్య పాలెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన పి. బాబు (34) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం మృతుడు పి. బాబు, తండ్రి పి. రామ్మూర్తి, వృత్తి కూలి. ఆయన భార్య ప్రస్తుతం మూడు నెలల గర్భిణి కాగా, ఆమె శ్రీకాళహస్తి మండలం కనపర్తి గ్రామంలోని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ దంపతులకు ఇప్పటికే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం రాత్రి తన గ్రామంలో భోజనం చేసిన అనంతరం, భార్యతో ఫోన్‌లో మాట్లాడిన బాబు రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో తన మోటార్‌సైకిల్ హీరో ఎక్స్‌ట్రీమ్ రిజిస్ట్రేషన్ నంబర్ ఞా39 రాజీ 5906 పై కానపర్తి గ్రామానికి బయలుదేరాడు రాత్రి సుమారు 11 గంటల సమయంలో వెస్ట్ వరత్తూరు గ్రామ బస్ స్టాప్ సమీపంలోని వరత్తూరు కాలువపై ఉన్న వంతెనపై వెళ్తుండగా, బైక్ అదుపుతప్పి వంతెన సిమెంట్ స్తంభాలను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాబు రోడ్డుపై నుంచి కింద కాలువలో పడిపోయి నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న బి. ఎన్ కండ్రిగ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ తెలిపారు.


# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి తిరునిన్రావుర్ గొడుగులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి గురువారం 6 గొడుగులు కానుకగా అందాయి. తిరునిన్రావుర్‌కు చెందిన శ్రీ భాష్యకార కైంకర్య ట్రస్టు వ్యవస్థాపక ట్రస్టీ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ గొడుగులను తీసుకొచ్చారు. ఆలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఈ గొడుగులను టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు జి. భానుప్రకాష్‌రెడ్డి, చంద్రగిరి ఎం.ఎల్.ఏ పులివర్తి నాని, జేఈవోలు వి.వీరబ్రహ్మం, డా. ఎ.శరత్, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మీకి అందించారు.

# రోడ్డు ప్రమాద నగదు రహిత చికిత్సా పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో అమలు చేయండి

- రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవండి
- భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ
- మోదీ సర్కార్కు ధన్యవాదాలు తెలిపిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో
చండీగఢ్,అస్సాం,పంజాబ్, ఉత్తరాఖండ్,హర్యానా, పుదుచ్చేరి ఆరు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలవుతున్న "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సా పథకాన్ని" ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అమలు చేసి,రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఢిల్లీ పార్లమెంటు శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు. గురువారం ఢిల్లీ, లోక్ సభలో "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని" ఆంధ్రప్రదేశ్లో అమలు చేయాలనీ సభకు విన్నవించారు. అంతేకాకుండా ఆ పథకానికి సంబంధించిన సమాచారాన్ని కోరారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ లోక్ సభ ముందుకు తెచ్చిన అంశాలను పరిశీలిస్తే. గత ఐదు సంవత్సరాలలో నివేదించబడిన రోడ్డు ప్రమాదాల సంఖ్య ఎంత. అమలు చేయబడిన రోడ్డు ప్రమాద బాధితుల కోసం నగదు రహిత చికిత్స పథకం వివరాలు.దాని కింద ప్రయోజనం పొందిన బాధితుల సంఖ్య. ప్రభుత్వం అదనపు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెప్పిన నగదు రహిత చికిత్స పథకాన్ని విస్తరించేందుకు ప్రతిపాదిస్తుందా. అయితే, అటువంటి విస్తరణకు టైమ్‌లైన్‌లతో సహా దాని వివరాలను కోరగా. సానుకూలంగా స్పందించిన కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ మంత్రి నితిన్ జైరామ్ గడ్కరీ. లిఖిత పూర్వక సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడించారు. మోదీ ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టి,ఆరు రాష్ట్రాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం"రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలుస్తోందని కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల మంత్రిత్వశాఖ తనకు అందించిన లిఖితపూర్వక సమాధానంలో వివరించినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ తెలిపారు. ప్రమాదం జరిగిన 7 రోజుల్లోనే బాధితుల వైద్యానికి ?1.5 లక్షల వరకు ఆర్థిక సహాయాన్ని అందించి బాధిత కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతుందన్నారు. రహదారుల పై సంభవించే అన్ని రకాల మోటారు వాహనాల రోడ్డు ప్రమాదాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 6,840 మంది ప్రయోజనం పొందారని. అటువంటి రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ఆంధ్రప్రదేశ్లో కూడా అమలు చేయాలని తాను కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలియజేశారు. మోటారు వాహనాల చట్టం, 1988 సెక్షన్ 162 కింద చట్టబద్ధమైన ఆదేశం అనుసరించి, రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం దేశంలోని ఆరు రాష్ట్రాల్లో అమలవుతోందన్నారు. ఈ చట్టబద్ధమైన పథకం ఏదైనా ఇతర కేంద్ర రాష్ట్ర స్థాయి పథకాల కంటే ప్రాధాన్యతను కలిగి ఉంటుందనీ. ఈ పథకం రెండు ఉన్న టెక్నాలజీ ప్లాట్‌ఫారమ్‌ల అమల్గామేషన్ ద్వారా విజయవంతంగా అమలవుతోందన్నారు. ప్రమాదాల నివేదికల కోసం పోలీసు అధికారులు ఉపయోగించే ఈ డి ఏ ఆర్ (ఎలక్ట్రానిక్ డీటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్) టి ఎం ఎస్ 2.0 (ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) చికిత్స, క్లైమ్ సమర్పణ , చెల్లింపుల ప్రాసెసింగ్ కోసం ఆస్పత్రులు ఉపయోగించే నేషనల్ హెల్త్ అథారిటీ ఎన్ హెచ్ ఎ ఆస్పత్రులకు రీయింబర్స్‌మెంట్ మోటారు వాహన ప్రమాద నిధి ఎంవిఏఎఫ్ ద్వారా జరుగుతోందనీ, ఇది నేరస్థుల మోటారు వాహనం బీమా చేయబడిన సందర్భాలకు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీల నుండి, ఇతర-బీమా చేయని సందర్భాలకు బడ్జెట్ మద్దతు ద్వారా అందించబడుతుందనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. తన అభ్యర్ధనను మన్నించి, తాను కోరిన వివరాలను అందించిన భారత ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

## -జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. వి. బాలకృష్ణ నాయక్



ప్రజభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:
తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17, 2026న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. వి. బాలకృష్ణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ కారణం చేతనైనా మందు తీసుకోలేకపోయిన పిల్లల కోసం ఫిబ్రవరి 24, 2026న మాప్-అప్ డే నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా డా. వి. బాలకృష్ణ నాయక్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. రెడ్డి ప్రసాద్ జూమ్ సమావేశం నిర్వహించి, తిరుపతి జిల్లాలోని అన్ని మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, సంబంధిత ఆరోగ్య సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. సమావేశంలో క్రింది అంశాలపై సమగ్రంగా వివరించారు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత లక్ష్యాలు, 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీ, పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలు పాఠశాలకు వెళ్లని పిల్లలు, ఇద్దరినీ పూర్తిగా కవర్ చేయడం వయస్సు ఆధారంగా సరైన మోతాదు ఇవ్వడం ఔషధ వినియోగ విధానం, ప్రతికూల ప్రభావాల పర్యవేక్షణ మరియు తక్షణ నిర్వహణ, రోజున పాటించాల్సిన రికార్డు నిర్వహణ, నివేదికలు సమర్పణ, పర్యవేక్షణ విధానం, డా. వి. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, "జిల్లాలో ఒక్క పిల్లవాడు కూడా మిగలకుండా 1-19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలికకు అల్బెండజోల్ మాత్ర అందేలా అన్ని మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని సూచించారు. డా. రెడ్డి ప్రసాద్ గారు మాట్లాడుతూ, "మందును ఖాళీ కడుపుతో ఇవ్వకూడదు. పిల్లలు నమిలి మింగేలా పర్యవేక్షించాలి. ఏవైనా స్వల్ప అసౌకర్యాలు లేదా ప్రతికూల లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలి" అని తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ మరియు వార్డు స్థాయి ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని ఘనవిజయంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.

# నాయుడుపేటలో కదం తొక్కిన కార్మికులు

## నాయుడుపేలో సమ్మె విజయవంతం



ప్రజాభూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం దేశవ్యాప్త జరిగిన సమ్మెలో భాగంగా నాయుడుపేట పట్టణంలో కార్మికులు కదం తొక్కి సమ్మెను విజయవంతం చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అంగన్వాడి,ఆశా, మధ్యాహ్నం భోజన సంఘం,లారీ, ఆటో,భవన నిర్మాణ కార్మిక సంఘం,మేనకూరు ఇండస్ట్రియల్ కారిడార్,వీఆర్ఏ,ఎలక్ట్రికల్, యూనియన్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం,హమాలి తదితర కార్మిక సంఘాల నుంచి కార్మికులు భారీగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా సిఐటియు జిల్లా నాయకులు ఆర్ లక్ష్మీ మాట్లాడుతూ ఈ లేబర్ కోడ్లు అమలయితే ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానం నుండి 12 గంటల పని విధానానికి మారుతుందని తెలిపారు. చికాగోలో జరిగిన పోరాటం ఈ 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించడానికి జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కార్మికులు యాజమాన్యాలపై కేసులు పెట్టకుండా ఈ చట్టాలు నిరోధిస్తున్నాయన్నారు. ఈ చట్టాలు అమలకు కార్మికులు, ప్రజలు సహకరిస్తే భవిష్యత్తులో మన భావితరాల బ్రతుకు దుర్భలమవుతుందన్నారు. సిఐటియు మండల కార్యదర్శి శివకవి ముకుందా మాట్లాడుతూ పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా ఈ చట్టాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులకు యూనియన్లు ఏర్పాటు చేసుకొని వారి కష్టాలు పరిష్కరించేందుకు వీలు లేకుండా లేబర్ కోడ్స్ ఉన్నాయని తెలిపారు. మహిళలకు నైట్ షిఫ్ట్ లు, 12 గంటల పని విధానం, కాంట్రాక్టు విధానం వంటివి ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా ఈ చట్టాల అమలును రద్దు చేయకుంటే వ్యవసాయ బిల్లు రద్దుకు పోరాడిన విధంగా అన్ని సంఘాలు పక్షాలను కలుపుకొని దేశవ్యాప్త ఉద్యమం మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు మహేష్ బాబు, అబ్దుల్లా,శంకర్,మస్తాన్ రెడ్డి, కాలేషా,సతీష్ మధ్యాహ్న భోజన నాయకులు విజయమ్మ,ఆశా నాయకులు సుజాత,అప్సాన,భవన నిర్మాణ నాయకులు,ఇండస్ట్రియల్ కారిడార్,హమాలి,ఎలక్ట్రికల్ యూనియన్ తదితర రంగాల నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దుచేయాలంటూ రోడ్డెక్కిన కార్మికులు




ప్రజాభూమిప్రతినిధి
- నగరి
కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ల అమలు ప్రక్రియను రద్దు చేయాలని కోరుతూ కార్మికులు ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో రోడ్డెక్కారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా నగరిఓ స్థానిక ఓం శక్తి ఆలయం వద్ద నుంచి టవర్‌క్లాక్ సెంటర్ వరకు, విజయపురం మండలం కేంద్రం విజయపురంలో ఎంపీడీవో కార్యాలయం నుంచి బస్టాండు వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ర్యాలీ నిర్వహించారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ కార్పొరేట్ల సేవలో నిమగమైన కేంద్ర ప్రభుత్వం కష్టజీవులకు, కార్మికులకు నష్టం చేకూర్చేలా కొత్తగా 4 లేబర్ కోడ్లను ప్రవేశపెట్టిందని, ఇవి అమలు జరిగితే కనీస వేతనాలు, ఉద్యోగ భద్రతకై ప్రశ్నించే హక్కు కూడా కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. స్కీం కార్మికులైన ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులకు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించు కోవాలని కోరారు. ఆటో, హమాలీ, భవననిర్మాణ కూలీలైన అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలు అమలు చేసి న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పని చేయు శానిటేషన్ కార్మికులను సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, హాస్పిటల్స్ శానిటేషన్ కార్మికులకు, గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన జీవోలు 680, 549 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి చెందమారై, వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి మురళి, హంస, కస్తూరి, భాష, రవి, శేఖర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



తిరుమల శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర గురువారం తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి వైభవంగా ప్రారంభమైంది. శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గరుడ సేవను పురస్కరించుకుని ఈ హారాన్ని స్వామివారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వి. వీరబ్రహ్మం, డా. ఎ. శరత్, సివిఎస్వో కే. వి. మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ టీటీడీ స్థానిక ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న క్రమంలో తిరుమల శ్రీవారి ఆలయం నుంచి గరుడసేవ నాడు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన లక్ష్మీకాసుల హారాన్ని అలంకరించేందుకు



ఊరేగింపుగా తీసుకెళుతున్నట్టు తెలిపారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వాహన సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సందర్భంగా టిటిడి నుండి దాదాపు రూ. 6.40 కోట్లు విలువగల 4 కేజీల డైమండ్ మోపుగల 6 పేటల బంగారు యజ్ఞోపవీతము స్వామి వారికి అందించినట్లు తెలిపారు. ముందుగా శ్రీవారి లక్ష్మీకాసులహారం తిరుమల ఆలయ పెష్కార్ రామకృష్ణ తిరుమల శ్రీవారి ఆలయం నుంచి తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనానికి తీసుకొచ్చారు. ఈ లక్ష్మీహారం శోభాయాత్ర తిరుపతిలోని టీటీడీ పరిపాలనా భవనం నుండి ప్రారంభమై శ్రీ కోదండరామ స్వామి, రామచంద్ర పుష్కరిణి మీదుగా మహతి ఆడిటోరియం మీదుగా శ్రీనివాసమంగాపురానికి చేరుకుంది. భజనలు, కోలాటాలతో కోలాహలంగా యాత్రసాగింది. భక్తులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పాలకమండలి సభ్యులు జి.భానుప్రకాశ్ రెడ్డి, పనబాక లక్ష్మీ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, విజివోలు రామ్ కుమార్, గిరిధర్, ఇతర అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పెద్ద రాయల చెరువు బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఏపీ అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం



సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం లో పెద్ద రాయల చెరువు తెగి కోతకు గురై తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ సమావేశంలో కోరారు. అసెంబ్లీలో గురువారం తనకు మాట్లాడే అవకాశం ఇచ్చిన స్పీకర్ కు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతూ సత్యవేడు నియోజకవర్గం కేవిబి పురం మండలం లో గత నవంబర్ నెలలో పెద్ద రాయల చెరువు తెగి ఒక భయంకరమైన విపత్తు వచ్చిందన్నారు. చెరువు తెగి వచ్చిన భారీ వరదలు వల్ల దిగువన సుమారు వెయ్యి కుటుంబాలు ఉన్న హరిజనవాడ, గ్రామం పూర్తిగా నీటిలో కొట్టుకుపోయిందన్నారు. వెంటనే స్పందించి గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ రెవిన్యూ మంత్రి గారు, గౌరవ ఇరిగేషన్ మంత్రి గార్లకు సమాచారం ఇచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ ముంపు గ్రామాలను సందర్శించి తక్షణ సాయం గా ప్రతి కుటుంబానికి రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారని వివరించారు. అయితే ఈ చెరువు దిగువన ఉన్న సుమారు వెయ్యి ఎకరాల పంట భూమి భారీ కోతకు గురై సాగుకు యోగ్యంకాని భూమిలా మారిందన్నారు. ఇలా పంట భూములు నష్టపోయిన రైతులను గౌరవ ముఖ్యమంత్రి గారు, రెవిన్యూ, వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల మంత్రులు గుర్తించి ప్రభుత్వం ద్వారా అన్నదాతలను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకృతి వైపరీత్యం వల్ల వెయ్యి కుటుంబాలు ఉన్న హరిజన వాడలో 9 అడుగుల మేర వరద నీరు ప్రవహించడంతో వందలాది పశువులు నీటిలో కొట్టుకుపోయాయన్నారు. మన ప్రభుత్వం ద్వారా వాటన్నింటికీ నష్ట పరిహారం చెల్లించామన్నారు. అయితే రైతులకు మాత్రం ఇంకా సాయం అందించాల్సి ఉంది. తాను రెండు రోజుల క్రితం గ్రామానికి వెళ్తే రైతులు నన్ను నిలదీశారు.. గౌరవ ముఖ్యమంత్రి గారు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ మంత్రి గార్లు స్పందించి బాధిత రైతులను ఆదుకోవాలి. అలాగే తెగిపోయిన పెద్ద రాయల చెరువు ను ఈ సమ్మర్ లో పునర్ నిర్మించి రైతులను అన్నీ విధాలుగా ఆదుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.

# తీర ప్రాంత భద్రతపై మత్స్యకారులకు అవగాహన

## తూపిలిపాళెంలో సీఐఎస్ఎఫ్ 'వందేమాతరం' సైకిల్ ర్యాలీ బృందం పర్యటన



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు




సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ టీం 2026' (వీఎంసీసీ) సభ్యులు తుపిలిపాలెం మరియు వాలామేడు ప్రాంతాల్లో పర్యటించారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా, తీర ప్రాంత భద్రతపై అవగాహన కల్పించేందుకు ఈ భారీ సైకిల్ ర్యాలీని చేపట్టినట్లు బృందం సభ్యులు తెలిపారు. తూపిలిపాళెం సముద్ర తీరంలో ఉదయం వేళ చలి మంటల వద్ద సేదతీరుతున్న మత్స్యకారులతో సీఐఎస్ఎఫ్ బృందం ఆప్యాయంగా మమేకమైంది. ఈ సందర్భంగా మత్స్యకారులు వేటకు ఎంత దూరం వెళ_న్నారు? వేట సాగుతున్న తీరు,నిషేధ సమయంలో వారు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,జీవనోపాధి పరిస్థితులపై బృందం ఆరా తీసింది. అలాగే మత్స్యకార గ్రామాల్లో విద్యా, వైద్య సదుపాయాలు,పాఠశాలలు మరియు కళాశాలల దూరం వంటి అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ అధికారులు మాట్లాడుతూ.. విమానాశ్రయాలు,ఓడ రేవులు, అణు విద్యుత్ ప్లాంట్లు,మెట్రో స్టేషన్లు వంటి కీలక ప్రాంతాలకు సీఐఎస్ఎఫ్ రక్షణ కల్పిస్తుందని వివరించారు. ఈస్ట్ కోస్ట్ టీం కలకత్తా నుండి కొచ్చిన్ వరకు,వెస్ట్ కోస్ట్ టీం గుజరాత్ నుండి కొచ్చిన్ వరకు సుమారు 6000 కిలోమీటర్ల మేర ఈ సైకిల్ ర్యాలీ సాగుతుందన్నారు. మత్స్యకార యువతను బలగాలలో చేరేలా ప్రోత్సహించారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, శారీరక దృఢత్వం కలిగిన యువత ప్రవేశ పరీక్ష ద్వారా సీఐఎస్ఎఫ్ లో చేరవచ్చని,ఇందులో మెండుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పిల్లలను బాగా చదివించి దేశ సేవ వైపు నడిపించాలని కోరారు. అలాగే సముద్ర తీరాన్ని ప్లాస్టిక్ రహితంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వాలమేడు జడ్పీ హైస్కూల్ ను సందర్శించిన బృందం, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులకు క్రికెట్ కిట్లు (బ్యాట్, బాల్, ప్యాడ్స్), వాలీబాల్, ఫుట్ బాల్ మరియు బాలికలకు స్కిప్పింగ్ తాళ్లను బహుమతిగా అందజేశారు. సీఐఎస్ఎఫ్ కు,మత్స్యకారులకు మధ్య సమన్వయకర్తగా 'ఫిష్కాన్' డైరెక్టర్ అప్పంగారి జయపాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు (కాపులు) పాముంజి గోవిందయ్య, వావిల సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు కొండూరు వెంకటేశ్వర్లు, గోవిందయ్య, మస్తానయ్య, గోవిందు బ్రహ్మయ్య, రఘు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించవలెనని.... తాహ శిల్దార్ క్రాంతి కుమార్ కి వినతిపత్రము నందించిన అంగన్వాడి వర్కర్స్




ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

రాష్ట్రంలోని అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ మరియు, హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ క్రాంతి కుమార్ కి అంగన్వాడీల పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్ జాల సుకుమారి మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసి 4 లేబర్ కోడులను రద్దు చేయాలనీ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడీలకు 26 వేలు వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పదవి విరమణ పొందిన వారికి కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన 8వేతనం, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో సూచించారు. ధర్నాలు అంగన్వాడి వర్కర్స్ కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పట్టణ ప్రజలు- భక్తులు సహకరించండి -డి.ఎస్.పి నరసింహమూర్తి


ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా డి.ఎస్.పి కె నరసింహమూర్తి గురువారం శ్రీకాళహస్తి దేవస్థానంలోని బ్రహ్మగుడిలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు సందర్భం గా పట్టణం రద్దీగా ఉంటుందని పట్టణం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. తిరుపతి నుంచి వచ్చు బస్సులు ఏపీ సీడ్స్ సర్కిల్ వరకు మాత్రమే అనుమతించబడదన్నారు. తరువాత భక్తులు ఉచిత బస్సుల్లో దేవస్థానంకు రావచ్చు అన్నారు. తిరుపతి నుండి వచ్చే టూరిస్ట్ బస్సులు ఏపీ సీడ్స్ నందుగల పార్కింగ్ స్థలం నందుమాత్రమే పార్కింగ్ చేయవలెను అని తెలిపారు. ఇతర ఫోర్ వీలర్ వాహనములు, ఆటోలు మరియు ద్విచక్ర వాహనములు మార్కెట్ యార్డ్ నందు గల పార్కింగ్ స్థలం నందు మాత్రమే పార్కింగ్ చేయవలెను. నాయుడుపేట, చెన్నై, తడ, బి.యస్. కండ్రిగ మరియు పిచ్చాటూరు వైపు నుంచి శ్రీకాళహస్తికి వచ్చు వాహనములు శ్రీకాళహస్తి టౌన్ లో ఉన్న ధర్మరాజుల స్వామి గుడివద్ద గల పార్కింగ్ స్థలమునందు, ది స్కూల్ నందుగల పార్కింగ్ స్థలమునందు మాత్రమే పార్కింగ్ చేయవలెను. వివిఐపి వాహనములను శ్రీకాళహస్తి గుడి దగ్గర గల ఏపీ టూరిస్ట్ బస్టాండ్ పక్కన ప్రత్యేక స్థలమును కేటాయించామని,మహా శివరాత్రి రోజు పట్టణములోని మాఢ వీధులలో స్వామి వారి ఊరేగింపు సమయములో ట్రాఫిక్ మళ్లించుట చేయబడును. వాహన రాకపోకల, పార్కింగ్ స్థలముల యందు మార్పు బడిన సూచనల మేరకు పట్టణ ప్రజలు, భక్తులు శ్రీకాళహస్తి పట్టణ పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ప్రకాష్ కుమార్, రూరల్ సీఐ నాగరాజు,బి ఎన్ కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ తిమ్మయ్య, సీఐ సంజీవ్ కుమార్, ఎస్సైలు రవి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

## - కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి- ఏఐటీయూసీ నాయకులు




ప్రజాభూమి, వేంపల్లె

దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు మద్దతుగా స్థానిక నాలుగు రోడ్ల అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లు అమలు ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసి రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి. బాదుల్లా, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రభావతి, పులివెందుల నియోజకవర్గ ఏఐటీయూసీ అధ్యక్షుడు రామాంజనేయులు, కార్యదర్శి బ్రహ్మం లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్లు అమలైతే కార్మికుల కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికులైన ఆటో, హమాలి, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డుల ద్వారా పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆమ్‌ఆద్మీ పార్టీ నాయకులు రహమతుల్లా, అంగన్వాడీ యూనియన్ నాయకులు లలిత, శైలజ, లక్ష్మి, నాగేశ్వరమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలాజీ, నాగేశ్వరరావు, బుజ్జి, సిద్దయ్య, బాబా ఫక్రుద్దీన్, సుబ్బారావు, గంగయ్య, ఆర్‌కే వ్యాలీ ఐఐఐటీ సెక్యూరిటీ యూనియన్ నాయకుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి -ఆర్టీసీ డిపో ఎదుట నిరసన

ప్రజాభూమి,పులివెందుల



ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధర్వంలో బుధవారం ఆర్టిసి డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ జిందాబాద్, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటీకరణ,అవుట్సోర్సింగ్,కాంటాక్ట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రైవేట్ డ్రైవర్లతో నడిపే ఆలోచన విరమించుకోవాలన్నారు. అలాగే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా ఉద్యోగులకు ఏర్పడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీలో వెంటనే మూడు వేల కొత్త బస్సులు పదివేల ఉద్యోగ నియమకాలు చేపట్టి శ్రీ శక్తి పథకం మరింత విజయవంతం చేయా లని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు చమర్తికి ఆహ్వానం పలికిన నిత్యపూజయ్య ఆలయ కమిటీ

ప్రజాభూమి,సిద్దవటం:



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు ఆహ్వానం అందించామని ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య కోనలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు ఆహ్వానం అందించామని గురువారం ఆలయ పాలకవర్గ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ తెలిపారు భక్తులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేశామని వన్యప్రాణులు దృష్టిలో పెట్టుకొని వారి మనుగడ కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నామని భక్తులు మీ విలువైన వస్తువులు జాగ్రత్తగా పెట్టుకోవాలని పోలీసులకు అధికారులకు భక్తులు సహకరించి ప్రతి ఒక్కరూ స్వామివారి దర్శనం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఆలయ ఈవో శ్రీధర్ ఆలయ సిబ్బంది చంద్రపాల్గొన్నారు.

# అసెంబ్లీని ప్రత్యక్షంగా వీక్షించిన నారాయణ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు

ప్రజాభూమి, వేంపల్లె





ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలను నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు గురువారం ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ విషయాన్ని నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చైర్మన్ కొట్టె నారాయణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మంత్రి పితాని సత్యనారాయణ తదితరులు విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, భవిష్యత్ లక్ష్యాలు, కెరీర్ ప్రణాళికల గురించి తెలుసుకుని కష్టపడి చదివి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. శాసనసభలో జరిగిన చర్చలు, ప్రశ్నోత్తరాలు, బిల్లుల ఆమోద ప్రక్రియలను విద్యార్థులు ఆసక్తిగా గమనించారు. ఇంతవరకు టీవీలో మాత్రమే చూసిన అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై మరింత అవగాహన కలిగిందన్నారు. ఈ పర్యటన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందించడంలో తోడ్పడుతుందని నారాయణ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిల్లలకి ఆట వస్తువుల పంపిణీ

ప్రజా భూమి తొండూరు:



స్థానిక తొండూరు మండలంలోని ఊడవగండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నాడు "సుజలాన్-రెనమ్"సంస్థల వారు సంయుక్తంగా ఆట వస్తువులను పిల్లలకి పంపిణీ చేశారు. మాస్ ఎడ్యుకేషన్ అనంతపురం వారి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం చేశారు ఆయా సంస్థల ప్రతినిధులు సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఎదుగుదలతో పాటు శారీరక ఎదుగుదల ముఖ్యమని చరవాణి కి దూరంగా ఉంటూ చక్కగా ఆటలు ఆడితే మంచి ఆరోగ్యశీ కలుగుతుందని తెలిపారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందించినందుకు "సుజలాన్-రెనమ్"సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు సంస్థ ప్రతినిధులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా టాటా ఏఐఏ సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



దేశంలో అగ్రగామి జీవిత బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ 25 సంవత్సరాలు పూర్తి చేసుకుని 26వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వేంపల్లిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కడప రోడ్డులోని మహేష్ స్టూడియోలో టాటా ఏఐఏ లైఫ్ ప్లానర్ కాటం మహేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటం మహేష్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి కుటుంబానికి జీవిత బీమా, టర్మ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ అత్యవసరమని తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించేది బీమా పాలసీలేనని పేర్కొన్నారు. దేశంలో నెంబర్ వన్ సంస్థగా గుర్తింపు పొందిన టాటా ఏఐఏలో తక్కువ ప్రీమియంతో వివిధ రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ భవిష్యత్తును భద్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యుడు పసుపులేటి బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షుడు కెపి.వెంకట రమణ, శ్రీనివాసులు, సురేంద్ర, శ్రీను, బాబు, పుల్లయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల భద్రత, సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

- మహా శివరాత్రి సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి
- అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలి
- ఎగ్జిబిషన్లకు డెయిలీ ఫిట్‌నెస్ చెకింగ్ రిజిస్టర్ ఉండాల్సిందే
- అత్యంత నాణ్యంగా అన్న, ఇతర ప్రసాదాలు అందించాలి
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
జిల్లావ్యాప్తంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం క్యాంపు కార్యాలయం నుంచి దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ ఆలయాల ఈవోలు, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రతలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంతో పాటు జిల్లా వ్యాప్తంగా శివాలయాలకు పెద్దఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాల న్నారు. కృష్ణానదీ తీరంలోని దుర్గాఘాట్, పున్నమి ఘాట్, భవానీ ఘాట్, పవిత్ర సంగమం వంటి ప్రాంతాల్లో భక్తులు భారీ సంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరించే అవకాశం ఉన్నందున ఈ నెల 14, 15 తేదీల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఘాట్ల వద్ద, క్యూ లైన్లలో నిరంతరం పహారా కాయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిఘా ఉంచాలని పోలీసు శాఖకు సూచించారు. బ్యారికేడింగ్, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ఘాట్ల వద్ద నిరంతర పారిశుధ్య పనులు చేపట్టాలని, భక్తులకు తాగునీరు, మొబైల్ టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ అధికారులకు సూచించారు. విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని, వివిధ ఆలయాల్లో ముఖ్యంగా రద్దీ సమయాల్లో తొక్కిసలాట వంటి ఘటనలు జరగకుండా చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, అవసరమైన మందు లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. పండగ రోజుల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని, ఘాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. భక్తుల రక్షణను దృష్టిలో ఉంచుకొని 15 మంది శిక్షణ పొందిన గజ ఈతగాళ్లను మూడు షిఫ్టులలో ఘాట్ల వద్ద అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖాధికారిని ఆదేశించారు.

ఎక్కడైనా ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసినట్లయితే తప్పనిసరిగా వాటికి డెయిలీ ఫిట్‌నెస్ చెకింగ్ రిజిస్టర్లను నిర్వహించాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరక్కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని.. సీసీటీవీ, డ్రోన్లను కూడా ఉపయోగించాలని సూచించారు. కంట్రోల్ రూమ్‌లు కూడా ఏర్పాటు చేయాలన్నారు. మహిళా భక్తులు, చిన్నపిల్లలు, వయోవృద్ధుల భద్రతపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అన్న ప్రసాదంతో పాటు లడ్డూ ప్రసాదాలను అత్యంత నాణ్యతతో అందించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ ఎన్.షణ్ముగం, ఆర్డీవోలు కె.బాలకృష్ణ, కె.మాధురి, సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు అన్నదానం

**పేదలకు అన్నదానం చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు...**

**కళ్ళే లలిత వీధిలో 51నెలలు నుండి ప్రతి నెల నిత్యాన్నదానం..**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
పాయకాపురం,అన్నార్తులకు అండగాకళ్ళే లలిత ట్రస్ట్ ద్వారా పేదలకు ప్రతి నెల అన్నదానం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు .అజిత్ సింగ్ నగర్కళ్ళే లలిత వీధిలో గత 51నెలలు నుండి ప్రతి నెల పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు పాల్గొని స్వర్గీయ కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహిం చారు. సింగ్ నగర్ ప్రాంతంలో స్వర్గీయ కళ్ళే లలిత జ్ఞాపకార్థం, కళ్ళే లలిత వీధిలో ప్రతి నెల అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని,ట్రస్ట్ డైరెక్టర్లు సేవలు ఎనలేనిదని అన్నారు.స్వర్గీయ కళ్ళే లలిత భౌతికంగా దూరమైన నాటి నుండి ప్రతి నెల 12వ తేదీన క్రమం తప్పకుండా గత 51నెలలు నుండి పేదలకు సింగ్ నగర్ ప్రాంతంలోని కళ్ళే లలిత వీధి వద్ద అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. తమకు కలిగిన ఆర్థిక స్థోమత బట్టి పేదలకు ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని అన్నారు.కళ్ళే లలిత బ్రతికి ఉన్న రోజులలో పేదల ఆకలి తీర్చాలని తెలపడం జరిగిందని అందుకే ప్రతి నెల వారికి బోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. రానున్న రోజులలో కళ్ళే లలిత ట్రస్ట్ సేవలు ద్వారా పేదలకు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మిముప్పూరి హరీష్, ఎమ్.జశ్విన్,జి. ధ్రువన్,చందన సురేష్,ప్రసాద్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రహదారి విస్తరణలో స్థలం కోల్పోయిన వారందరికీ న్యాయం

**-10X10 స్థలాలు లాటరీ ద్వారా కేటాయింపు**




**-మిగిలిన వారికి టిడిఆర్ బాండ్లు**

**-స్థల పరిశీలనలు చేసిన చైర్మన్, కమిషనర్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్
హిందూపురం పట్టణంలో చేపట్టిన 70 అడుగుల రైల్వే రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ విస్తరణలో పూర్తిగా తమ స్థలాన్ని కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలు ప్రత్యేక చర్యలు ప్రారంభించారు. గతంలో మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా, పూర్తిగా స్థలం కోల్పోయిన వారికి మున్సిపల్ పరిధిలోని ఖాళీ స్థలాల్లో 10×10 అడుగుల స్థలం కేటాయించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ నిర్ణయాన్ని అమలు చేస్తూనే, తుది రోడ్డు విస్తరణలో ప్రభావితమైన మిగిలిన వారిని గుర్తించేందుకు అధికారులు స్థల పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం నూతన మార్కెట్ కాంప్లెక్స్ పరిసరాలు, పరిగి రోడ్‌లోని కొంతభాగం, అలాగే ఎన్టీఆర్ సర్కిల్ వద్ద స్టేట్ బ్యాంక్ భవనం సమీపంలోని ఖాళీ స్థలం వంటి ప్రదేశాలను అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ, రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన వారందరి రికార్డులు పరిశీలించి, అర్హులైన వారిని లబ్ధిదారులను ఖరారు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లాటరీ పద్ధతిలో 10×10 అడుగుల స్థలం కేటాయిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, మిగిలిన లబ్ధిదారులకు టిడిఆర్ బాండ్లు వేగవంతంగా జారీ చేసే ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.ఈ చర్యలతో రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి న్యాయం జరిగే దిశగా పురపాలక శాఖ ముందడుగు వేసినట్టుగా భావిస్తున్నారు.


## అక్షర బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా సీనియర్ విద్యార్థినీల వీడ్కోలు సమావేశం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న జడ్పిటిసి లతారెడ్డి, మాజీ సర్పంచ్ ఉమాదేవి
- కరస్పాండెంట్. విజయభారతి




ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని అక్షర బాలికల జూనియర్ కళాశాలలో సీనియర్ విద్యార్థినీల వీడ్కోలు సమావేశాన్ని కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ, ఎంపీడీవో కుళాయమ్మ, సీడీపీఓ సుజాత, పోలీస్ కానిస్టేబుల్ హరిత లు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థినీలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి మాట్లాడుతూ మహిళలు లక్ష్యసాధనకు కళాశాల దశ నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మాజీ సర్పంచ్ భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ మహిళల విద్య కుటుంబం, రాష్ట్ర అభివృద్ధికి కీలకమన్నారు. ఆడపిల్లలను ఉన్నత విద్యకు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అలాగే బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ మాట్లాడుతూ చదువుతో పాటు స్వయం ఉపాధి, రాజకీయాలు వంటి విభిన్న రంగాల్లో రాణించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఇతర అధికారులు మాట్లాడుతూ విద్యార్థినీలు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినీల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## రేనాటి సూర్యచంద్రులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డిల సేవలు చిరస్మరణీయం: మంత్రి కందుల దుర్గేష్

### వారి జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ అధికారిక క్యాలెండర్లో పొందుపరిచి గౌరవిస్తామని హామీ



అమరావతి ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి 49వ సెషన్ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మరియు ఇతరులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ సమాధాన మిచ్చారు. రేనాటి గడ్డపై జన్మించిన వీరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, దాతృత్వ శిఖరం బుడ్డా వెంగళరెడ్డిల సేవలను ప్రభుత్వం సముచిత రీతిలో గౌరవిస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 1857 సిపాయిల తిరుగుబాటుకు పదేళ్ల ముందే, భారత ప్రజల స్వేచ్ఛ కోసం బ్రిటీష్ పాలకులపై పోరాడిన ధీశాలి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. రేనాడు ప్రాంత ప్రజల కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. అదేవిధంగా 1866లో రాయలసీమలో సంభవించిన భయంకరమైన కరువు సమయంలో, తన యావదాస్తిని ప్రజల ఆకలి తీర్చడానికి ధారబోసిన మహానుభావుడు బుడ్డా వెంగళరెడ్డి అని గుర్తుచేశారు. ఆయన చూపిన చౌరవ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మ్యూజియంల ఏర్పాటు అనేది పురావస్తు ఆధారాలు, చరిత్రపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను జోడించి *వర్చువల్ రియాలిటీ మరియు ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి పద్ధతులలో చారిత్రక ఘట్టాలను భవిష్యత్తు తరాలకు అందించే అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే జయంతి, వర్ధంతి కార్యక్రమాల క్యాలెండర్‌లో ఈ ఇద్దరు మహానాయకుల వివరాలను పొందుపరుస్తామని, వారిని తగు రీతిలో గౌరవించుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈ మహనీయుల సేవలపై కూటమి ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉందని, వారి కీర్తిని పది కాలాల పాటు నిలిపేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ గారు పునరుద్ఘాటించారు.

## ధర్మవరం పట్టణంలో టెక్స్టైల్స్ షాపు కార్మికులకు ఈ-శరం కార్డుల పంపిణీ చేసిన హరీష్ బాబు



**ప్రధానమంత్రి మోదీ సంకల్పం సాకారం**

**కార్మికుల భద్రతకు ఈ-శరం కార్డులు**

**కూలీల నుంచి చిన్న వ్యాపార కార్మికుల వరకు అందరికీ రక్షణ ఈ-శరం పథకం**

**అసంఘటిత కార్మికుల కోసం మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన రక్షణ కవచం**

**సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ శ్రామిక పథకాలు:హరీష్ బాబు**

ప్రజాభూమి, ధర్మవరం
ధర్మవరంలోని టెక్స్ టైల్స్ దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికుల రంగానికి చెందిన వివిధ వృత్తుల్లో శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శరం కార్డులను మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు స్వయంగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ,.. దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల జీవన భద్రత, ఆర్థిక రక్షణ మరియు భవిష్యత్ సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శరం పథకం కార్మికుల జీవితాల్లో కీలక మార్పు తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్డు కేవలం టెక్స్టైల్స్ షాపుల్లో పనిచేసే కార్మికులకే కాకుండా కూలీలు, రైతు కార్మికులు, ఆటో డ్రైవర్లు, నిర్మాణ కార్మికులు, హోటల్ మరియు షాపు వర్కర్లు, గృహ సేవకులు, చిన్న వ్యాపారాల్లో పనిచేసే కార్మికులు సహా అన్ని అసంఘటిత రంగాలకు చెందిన శ్రామికులకు ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు. సమాజ అభివృద్ధికి తమ కష్టంతో తోడ్పడుతున్న ఈ వర్గాల కార్మికులకు ఇప్పటి వరకు సరైన భద్రత, గుర్తింపు లేకపోయిన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం మార్చిందని ఆయన అన్నారు. ఈ-శరం కార్డు ద్వారా కార్మికులకు ప్రమాద బీమా రక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత, అత్యవసర పరిస్థితుల్లో సహాయం, ఉద్యోగ మరియు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు లభిస్తాయని, అలాగే ప్రధానమంత్రి శ్రామిక యోగి మానధన్ వంటి పథకాల ద్వారా వృద్ధాప్యంలో నెలవారీ పెన్షన్ పొందే అవకాశమూ ఉంటుందని ఆయన తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు ఒక అధికారిక గుర్తింపును కల్పించి, వారి వివరాలను జాతీయ స్థాయి డేటాబేస్‌లో నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాల లబ్ధి నేరుగా వారికి చేరేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి శ్రామికుడికి భద్రత – ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ అనే లక్ష్యంతో పనిచేస్తోందని, దేశ అభివృద్ధికి వెన్నెముకగా నిలిచే అసంఘటిత కార్మికుల సంక్షేమమే నిజమైన సమగ్ర అభివృద్ధి అని హరీష్ బాబు అన్నారు. ఇంకా నమోదు చేసుకోని అర్హులైన ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈ-శరం కార్డు పొందాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందరూ పొందేలా ధర్మవరం ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. అసంఘటిత రంగ కార్మికుల జీవితాల్లో భద్రత, గౌరవం, ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు దేశ నిర్మాణంలో కీలకమైన మైలురాయిగా నిలుస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వస్త్ర వ్యాపారుల సంఘం ప్రెసిడెంట్ వెంకటేష్, సలీం భాష, శేషాద్రి బీ.ఎం భాష, గుండ్లపల్లి ధనుంజయ, మురళి, సుధాకర్, వస్త్ర వ్యాపారుల సంఘం సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మిక లోకం

**-దేశవ్యాప్త సమ్మెకు హిందూపురంలో భారీ మద్దతు**

**-అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం**


**-కార్మిక హక్కుల కోసం గళమెత్తిన సంఘాలు**




ప్రజాభూమి, హిందూపురం టౌన్
కార్మిక చట్టాలు రద్దు చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, కార్మిక, కర్షక సంఘాల పిలుపు మేరకు గురువారం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా హిందూపురం పట్టణంలో వేలాది మంది కార్మికులు మహా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ అధ్వర్యంలో ఆర్.అండ్.బి అతిథి గృహం నుంచి ప్రారంభమై ర్యాలీ గురునాథ్ టాకీస్, సద్భావనా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్ మార్గంగా ప్రైవేట్ బస్ స్టాండ్, కేఎల్ రోడ్డు మీదుగా తిరిగి అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుంది. పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కార్మికులు భారీగా చేరుకుని మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక చట్టాల రద్దు చేయొద్దు, ప్రైవేటీకరణ ఆపాలి, కనీస వేతనం పెంచాలి, ఔట్ సోర్సింగ్ విధానాలు రద్దు చేయాలి వంటి నినాదాలు చేశారు. కార్మిక హక్కులను పరిరక్షించాలని, నూతన కార్మిక కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సర్కిల్ లో జరిగిన కార్యక్రమానికి సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి రాము అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్ పి శ్రీనివాసులు, బ్యాంక్ అసోసియేషన్ నుండి ప్రసన్నకుమార్, ఈసీ మెంబర్ బాలకృష్ణ, అరుణ, అశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాధా, హిందూపురం పట్టణ నాయకులు మమత, శిల్ప, అంగన్వాడి సంఘం ప్రాజెక్టు అధ్యక్షురాలు అరుణ, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకటరామిరెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణలు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా లేబర్ కోడ్లను అమలు చేస్తోందని, దీంతో ఉద్యోగ భద్రత దెబ్బతింటోందని అందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రజారంగ సంస్థల ప్రైవేటీకరణపై తీవ్రంగా విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో అర్‌ఎల్‌ఎఫ్పీ నాయకులు జరచంద్ర, లక్ష్మి కాంత్, అంజయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహమూర్తి, మల్లయ్య, మురళి, సివిల్ సప్లైస్ నుండి శ్రీరాములు, కెవిపిఎన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మల మెడికల్ రెప్స్ సుబ్రమణ్యం, లేపాక్షి మండల సిఐటియు కన్వీనర్ కృష్ణమూర్తితో పాటు వేలాది మంది కార్మికులు పాల్గొన్నారు.



కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం...కార్మిక సంఘాలు చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా ఏపీ జేఏసీ అమరావతి శ్రీ సత్యసాయి జిల్లా శాఖ తరపున జిల్లా వ్యాప్త ంగా నల్ల రిబ్బన్లు ధరించి నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట జగరిగిన కార్యక్రమంలో జిల్లా చైర్మన్ మైనుద్దీన్ మాట్లాడుతూ, కార్మిక సంఘాలు ఎన్ని అభ్యర్ధనలు చేసినా సార్వతిక సమ్మెలు చేసిన అమలు చేస్తున్న లేబర్ కోడ్ వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నివ్వడంతో అందుకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీజేఏసీ నాయకులు రమణారెడ్డి, బి. లోకేష్, సత్యనారాయణ, డి. చౌడప్ప, కే శ్రీనివాసులు, రుక్మిణి, సుభాషిణి, పి. భార్గవ్ చౌదరి, సి.షరీఫ్, టి. మల్లికార్జున, సి.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. తూమకుంట పారిశ్రామిక వాడలో....హిందూపురం రూరల్ మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో తూముకుంట కార్మిక సంఘం ఆధ్వర్యంలో వందలాది మం ది కార్మికులు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశ్రా మిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యక్షులు పి బాబు, విప్రో కార్మిక సంఘం నాయకులు సుధాకర్, రోల్ వెల్ కార్మిక సంఘం నాయకులు సత్తి, చిన్నపయ్య, హరీష్ రెడ్డి పవర్ గేర్ కార్మిక సంఘం నాయకులు తిప్పేస్వామి అనంద్ తదితరులు పాల్గొన్నారు.



ఎఐటియూసి ఆధ్వర్యంలో....దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ఇందిరా పార్క్ నుండి చిన్న మార్కెట్, వరిగి బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలి. నూతన కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.6 లక్షలు కల్పించాలి, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు, పూర్తి ఉద్యోగ భద్రత ఇవ్వాలి. ఆర్పీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. కొత్తగా తెస్తున "బుక్ కీపర్స్" విధానాన్ని రద్దు చేయాలి. 12 గంటల పని విధానాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి. బాబు, తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చలపతి, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంపూర్ణమ్మ, ఉపాధ్యక్షురాలు దేవి, ఏఐవైఎఫ్ జిల్లా అర్గనైజింగ్ కార్యదర్శి కమల్ బాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాబీరా, అర్పీల యూనియన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి కార్యదర్శి ఆసియా భాను లక్ష్మీ నాగవేణి సుమతి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగపు అధ్యక్షుడు మారుతి, వరదరాజులు, మంజు, శానిటేషన్ విభాగపు అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్దగిరి సురేష్, కోశాధికారి ఈరప్ప, ఉపాధ్యక్షురాలు లలితమ్మ, లక్ష్మీదేవి, ఆటో యూనియన్ అధ్యక్షుడు సమీవుల్లా, కార్యదర్శి నౌషాద్, ఉప కార్యదర్శి జియా ఉపాధ్యక్షుడు జిలాన్, ఆశా యూనియన్ నాయకురాలు జయమ్మ, పద్మావతి, భాగ్యమ్మ, పరిగి మండల కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షులు రామాంజనప్ప, ఏఐటీయూసీ తాలూకా నాయకులు చాంద్ భాషా, శ్రీనివాసులు, లింగప్ప, నాగేంద్ర, మహబూబ్ జాన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అరటి లోడుతో వెళ్తున్న వాహనం బోల్తా



ప్రజాభూమి, పుట్లూరు
పుట్లూరు మండల పరిధిలోని మడుగుపల్లి - మడ్డిపల్లి అటవీమార్గంలో అరటికాయల లోడ్ తో వెళ్తున్న ఐచర్ వాహనం గురువారం బోల్తా పడింది. మడుగుపల్లి నుంచి మడ్డిపల్లి వైపు వస్తున్న సమయంలో మడుగుపల్లి ఆవులగుట్ట వద్ద ఘటన చోటుచేసుకుంది.
అయితే ప్రమాదం ఎలా సంభవించిందన్న పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

### భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా

# బలివే ఉత్సవాలకు పటిష్ట చర్యలు చేపట్టండి



- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాల నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ని కోరిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని

ప్రజాభూమి ప్రతినిధి – పెదవేగి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే పుణ్యక్షేత్రం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ దైవ పుణ్యక్షేత్రం బలివే అని, రానున్న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి తెలంగాణ ప్రాంతం నుంచి కూడా భక్తులు స్వామివారి దర్శనానికి రానున్న నేపథ్యంలో శివరాత్రి ఉత్సవాలను ఎటువంటి ఆటంకం లేకుండా ఘనంగా నిర్వహించేలా అన్ని విభాగాల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, గతంలో జరిగిన పొరపాట్లను సమీక్షించుకొని వాటిని పునరావృతం కాకుండా ఆయా శాఖల అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలని సూచించారు. శివరాత్రి బందోబస్తు నిమిత్తం అదనపు బలగాలను కూడా కేటాయించాలని ఇటీవల ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ని కూడా కోరడం జరిగిందని అదేవిధంగా బలివే పుణ్యక్షేత్రం వద్ద బందోబస్తును పటిష్టంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ని కూడా కోరడం జరిగిందని తెలిపారు.. ప్రభుత్వ అధికారుల నుంచి సిబ్బంది వరకు , అలాగే వాలంటీర్లు సహా ప్రతి ఒక్కరూ కూడా తమ గుర్తింపు కార్డులను సుస్పష్టంగా ధరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందని, పార్కింగ్ కేటాయింపుల విషయంలో భక్తులకు త్రాగునీరు, ప్రసాదాల పంపిణీ అంశంలో అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణ అంశంలో, ఎక్కడా కూడా రద్దీ ఏర్పడకుండా ఉత్సవాలు నిర్వహించే అంశంలో ఈ విధంగా ప్రతి అంశంలో ముందస్తుగా ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వివిధ శాఖల అధికారులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఏలూరు జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, పెదవేగి ఎమ్మార్వో భ్రమరాంబ, పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీసీఎస్‌లో 15 ఉద్యోగాలతో సత్తా చాటిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ముంబైకి చెందిన టీ సి ఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసు)స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల, సత్రంపాడు. చెందిన 15 మంది విద్యార్థులు, ఎంపికైనట్లు ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు తెలిపారు, డిగ్రీ అర్హత తో ఉద్యోగాలకుఎంపికైనవిద్యార్థులకు 220000 రూపాయల వార్షిక వేతనం లభిస్తుందనీ టీ సి ఎస్ కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వర రావు మాటాడుతూ కంపెనీ ఏదైనా ఉద్యోగ సాధనలో ఆదిత్య విద్యార్థులు ముందుంటారనీ. డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండి విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్, సాఫ్ట్ స్కిల్స్‌లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో రానున్న ఎంపిక లో విద్యార్థులు మరిన్ని మల్టీ నేషనల్ కంపెనీలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు సాధించాలని వంగ వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన 15 మంది విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లిమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లిమిల్లి సుగుణ రెడ్డి అకడ మిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు, అధ్యాపక, అధ్యాపకేతరబృందం అభినందించారు.

## శ్రీ భీమేశ్వర స్వామి వార్ల హుండీలు లెక్కింపు



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

ద్రాక్షారామంలో శ్రీమాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో గల హుండీల లెక్కింపు నిర్వహించారు. 27-11-2025 నుంచి 12-02-2026 వరకూ 78 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం రూ26 లక్షల 59 వేల 90 రూపాయలు ఆదాయం రాగా ఇందులో అన్నదానం హుండీ ద్వారా 87వేల 526 రూపాయిలు వచ్చినట్లు దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈలెక్కింపు కార్యక్రమాన్ని అంగర గ్రూప్ టెంపుల్స్ కార్య నిర్వహణ అధికారిణి ఎం.శ్రీదేవి ఓదురు గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి వి.శ్రీనివాస్, గంగవరం గ్రూప్ టెంపుల్స్ కార్యనిర్వాహణాధికారి వి. బాలకృష్ణ సమక్షంలో నిర్వహించగా ఆలయ అర్చకులు, సిబ్బంది సేవా సిబ్బంది, భక్తులు, ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్ , ద్రాక్షారామ సొసైటీ చైర్మన్ ముప్పనపల్లి గణేష్, దవులూరి రామకృష్ణ, అల్లం రామకృష్ణ ఆళ్ల బుజ్జి , సలాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భీమేశ్వర స్వామి సన్నిధిలో తెలంగాణ రిటైర్డ్ డిజిపి జితేంద్ర

ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి తెలంగాణ రిటైర్డ్ డిజిపి డాక్టర్ జితేంద్ర దంపతులు విచ్చేసారు. ఈ సందర్భంగా వీరు శ్రీ భీమేశ్వర స్వామి వారిని, మాణిక్యంబా అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వేద ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేసారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీలు

ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు



కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేస్తూ భారీ ర్యాలీలు నిర్వహించారు. ముందుగా ఆయా పార్టీల కార్యాలయాల నుంచి వేలేరుపాడు ప్రధాన కూడలి వరకు భారీ ర్యాలీ లు నిర్వహించారు. అనంతరం మడకం భద్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న కార్మిక సంఘాల చట్టాలను కేంద్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా రద్దుచేసి లక్షల కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు వారి మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని వాపోయారు. కార్పొరేట్ కంపెనీలకు కాపు కాస్తు పేద కుటుంబాలకు నష్టం చేకూరుస్తున్నారని అన్నారు. భవిష్యత్తరాలకు పునాది లేని పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి ఒంటెద్దు పోకడలు పోతున్న కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కారం దారయ్య, బాడిశ రాము, సన్నేపల్లి సాయిబాబు, పిట్ట ప్రసాద్, ఎర్ర మధు, మడివి కామయ్య, బంధం అర్జున్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ నాయకులు గడ్డాల ముత్యాలరావు, సిరికొండ రామారావు, వీరస్వామి, అంగన్వాడి, ఆశ, మిడ్ డే మీల్స్, ఆటో, కారు సంఘాల నాయకులు కౌలూరి సైదా, చందా రమాదేవి, పిట్ట రమాదేవి, పత్రా లీలావతి, జి వెంకటేశ్వరి, కారం కుమారి, సీతామహాలక్ష్మి, పిట్ట సీత, ఊకె వెంకమ్మ, సోడే చిన్నమ్మి, కమ్మచిచ్చు రమేష్, బజారు, పాషా, బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ నాయకుల భౌతిల్యం తేలేదీ నేడే!





- తెలంగాణలో ఎన్నికలు ఆంధ్రాలో ఉరుకులు పరుగులు!
- సభ్యుల తలరాతను మార్చేది ఆంధ్ర వాటర్!
- మేయర్ స్థానం దక్కేదీ ఎవరికి ?

ప్రజా భూమి ప్రతినిధి – జీలుగుమిల్లి

ప్రప్రదముగా తెలంగాణలోని అశ్వరావుపేటలో మున్సిపల్ ఎన్నికలు రసవత్రంగా జరుగుతున్నాయి. రాజకీయ పార్టీలు ప్రసారాలు నువ్వా నేనా అన్నట్టుగా సాగించాయి. కనీసం వెయ్యి రూపాయలు నుండి పదివేల రూపాయలు, వెండి నాణేలు, బంగారపు బిళ్ళలు ఎవరికి వారు వాటర్ లను ఆకర్షింప చేసుకున్నారు. ప్రప్రథముగా మున్సిపాలిటీ ఎన్నికలు జరగడంతో కాంగ్రెస్ పార్టీ, బి ఎస్ ఆర్ పార్టీలు ప్రతిష్టాష్టముగా తీసుకున్నాయి. 22 వార్డులు గాను 600 నుండి 700 మంది వాటర్ నమోదయున్నారు. కనీసం అభ్యర్థి గెలుపునకు 350 ఉంటే స్థానం దక్కించుకున్నట్లే. మేయర్ స్థానం మహిళలకు కేటాయించడంతో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు కూడా ఎంతో ప్రతిష్టంగా తీసుకున్నాయి. వీటన్నిటికీ తీసుకొని విధంగా ఆంధ్ర వాటర్ల ప్రభావం అధికంగా ఉంది. తెలంగాణకు సరిహద్దు గ్రామాలైన తాటి ఆకుల గూడెం, పాపిడి గూడెం, ఊట్లపల్లి , నారావారి గూడెం, చీపిరి గూడెం గ్రామాలలోని వాటర్ ప్రభావం కూడా అధికంగా ఉన్నాయి. తక్కువ ఓట్లతో ఊశీడడంతో ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ మేయర్ అభ్యర్థిగా జూపల్లి శశికళ, టిఆర్ఎస్ అభ్యర్థిగా కస గాని పద్మ ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పేట మొత్తంలో 16,850 ఓటర్లు ఉండగా, 12,000 మంది ఓటర్లుగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.26% పోలింగ్ నమోదయి ఉంది. ఎవరికి వారు కోటి రూపాయలు కుమ్మరించారు.

**"అశ్వరావుపేట మున్సిపాలిటీ పైన కోట్లాది రూపాయలు బెట్టింగ్"**

అశ్వరావుపేట మున్సిపాలిటీ పైన చైర్మన్ పదవి కంటే 22 వార్డులు పైన అత్యధికంగా బెట్టింగులు సాగుతున్నాయి. కాంగ్రెస్ గెలుపు కన్నా, వార్డులు పైనే దృష్టి పెట్టడంతో ఎవరికి వారి అయోమయంలో పడ్డారు. ఏది ఏమైనా కోట్లాది రూపాయలు చేతులు మారాయి. గెలుపు ఎవరిదో ఓటమి ఎవరిదో నేడే తేలిపోయేది.

# అభివృద్ధికి చిరునామా బండారు సత్యానందరావు

### నాలుగు మండలాల్లో నాలుగు రోజుల్లో రూ.30 కోట్ల పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 7, 8, 9, 10 తేదీలలో ఆలమూరు, రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాల్లో సుమారు రూ.30 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. మండలాల వారి జరిగిన అభివృద్ధి, శంకుస్థాపన వివరాలు ఆయన మాటల్లో ఆలమూరు మండలంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.3.88 కోట్ల వ్యయంతో 18 సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.1.08 కోట్లతో మూడు వెల్నెస్ సెంటర్లకు భూమిపూజ చేశారు. ఆర్, బి నిధులతో రూ.3.85 కోట్లతో పూర్తి చేసిన కొత్తూరు–నర్సిపూడి రహదారిని ప్రారంభించారు. రావులపాలెం మండలంలో రూ.3.60 కోట్లతో సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.2.16 కోట్లతో ఆరు వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈతకోటలో రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ప్రారంభించారు. ఆత్రేయపురం మండలంలో రూ.3.72 కోట్లతో రహదారులు, డ్రెయిన్ల నిర్మాణానికి, రూ.3.24 కోట్లతో వెల్నెస్ సెంటర్లకు శంకుస్థాపనలు నిర్వహించారు. వెలిచేరు గ్రామంలో రూ.59 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్‌ను ప్రారంభించారు. కొత్తపేట మండలంలో రూ.3.57 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అదనంగా రూ.1.80 కోట్లతో నాలుగు వెల్నెస్ సెంటర్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతులు బలోపేతం చేయడం, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడం, ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలపై జిల్లా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మాసాబత్తుల ఆనందరావు అభినందనలు తెలిపారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు

ప్రజా భూమి ప్రతినిధి – కాకినాడ

కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఫిబ్రవరి 12, గురువారం నాటి " జాతీయ సార్వత్రిక సమ్మె " లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ యూనియన్లకు చెందిన, జిల్లాలో వివిధ బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులు పాల్గొన్నారు. మిగిలిన యూనియన్లు వీరికి మద్దతు పలికాయి. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన బ్యాంక్ ఉద్యోగులు కాకినాడ మెయిన్ రోడ్డులో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి కోఆర్డినేషన్ కమిటీ సెక్రెటరీ కె. ఆదినారాయణమూర్తి మాట్లాడుతూ ఉద్యోగుల సంఘాల హక్కులను హరించివేసే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరణ చేయరాదని, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచాలని, ఖాతాదారులకు సర్వీస్ చార్జీలను తగ్గించాలని, వెంటనే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ ఉద్యోగులందరు కలెక్టర్ ఆఫీసు వరకు కేంద్ర కార్మిక సంఘాలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు సంఘాల నాయకులు, శ్రీనివాసరావు, దుర్గాప్రసాద్, శ్యామ్ కుమార్, జేఎస్వి శ్రీనివాస్, ప్రభాకర్, హిమకిరణ్, సుబ్రమణ్యం, తదితరులు శ్రీధర్, వీ రాస్వామి, రామ్ జీ, రంజిత్, పాల్గొన్నారు.




## ప్రశాంతంగా కార్మికుల సమ్మె




ప్రజాభూమి – బుట్టాయగూడెం

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు మండలంలో సమ్మె ప్రశాంతంగా జరిగింది. సమ్మె సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు గురువారం బుట్టాయిగూడెంలో సందర్భంగా బుట్టాయగూడెం లో ర్యాలీ, ప్రదర్శన, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ తెల్లం రామలక్ష్మి, ఐఎఫ్టియు మండల నాయకురాలు కె.మారమ్మ ల అధ్యక్షతన భారీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం నాగమణి, రైతు కూలి సంఘం మండల నాయకుడు కారం రాఘవ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి వచ్చిన తర్వాత కార్మికులు స్వాతంత్ర పోరాటా అనంతరం పోరాడి సాధించుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి, బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. వెంటనే లేబర్ కోడ్స్ లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రచారం కోసం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న లేబర్ కోడ్స్ లో కార్మికులకు ఉపయోగపడే అంశాలు లేవని, ప్రభుత్వ ప్రకటనలన్ని అబద్ధపు ప్రచారాలని ధ్వజమెత్తారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడు పోయిందని విమర్శించారు. ఈ లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులకు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, పని గంటలకు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకుడు తగరం బాబురావు, తామా ముత్యాలమ్మ, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకులు ఉడత. వెంకటేష్, సుజాత, సీత,పోసమ్మ, అనురాధ, భూదేవి,ఆకాశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు జిల్లా యంత్రాంగం బాసట

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ



ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉదారతతో ఇద్దరు చిన్నారులకు ఆసరా దొరికింది. డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ వద్దకు చేరిన ఇద్దరు చిన్నారులకు అండగా నిలబడేందుకు జిల్లా అధికార యంత్రాంగం మానవత్వంతో ముందడుగు వేసింది. పిల్లలకు గూడు కల్పించేందుకు ఇంటి స్థలాన్ని ఇచ్చేందుకు నడుం బిగించింది. పిఠాపురం నియోజకవర్గం మాదాపూర్ గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులు ఇద్దరును కోల్పోయిన చిన్నారులు గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇద్దరు చిన్నారులకు జిల్లా అధికార యంత్రాంగం అండగా నిలుస్తుందిన్నారు. చిన్నారులు ఇద్దరు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన వంతు బాధ్యతగా ఇద్దరు చిన్నారులకు ప్రతినెల రూ.5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ప్రకటన చేయడం జరిగింది అన్నారు. పిల్లలకు శాశ్వతం నివాసం కల్పించేందుకు జిల్లా అధికార యంత్రం నుంచి వెంటనే ఇంటి పట్టాను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా త్వరితన ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా సమంత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. పిల్లలు చదువుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం నాటికి ఇంటి పట్టా అందించేందుకు చర్యలు ఎమ్మార్వో,ఎంపిడివో చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఎంపీడీవో కే.స్వప్న, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రంపలో జరగబోయే శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీపీ



ప్రజాభూమి ప్రతినిధి – రంపచోడవరం

రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి రంప కొండ మీద శివరాత్రి కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించుట జరిగింది. అటవీశాఖ జదీజు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రంప వాటర్ ఫాల్స్ కోసం వచ్చే పర్యాటకుల నుండి వసూలు చేసే రుసుములో శివరాత్రి జాతరకు 50% నిధులు, శివాలయ అభివృద్ధి మరియు సిబ్బంది జీతభత్యాల కోసం 50% నిధులు ఖర్చు పెట్టాలని గతంలో తీర్మానించుకోవడం జరిగిందని కానీ ఆ మేరకు అటవీశాఖ అధికారులు నిధులను విడుదల చేయకపోవడం వలన ప్రస్తుతం జాతర నిర్వహణ కష్టసాధ్యంగా ఉన్నదని జాతర కమిటీ వారు ఎంపీపీకి తెలియజేసినారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు. అలాగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని రంప శివరాత్రి ఉత్సవాలకు ఉన్న గొప్పతనాన్ని మనమంతా కలిసి మరింత గొప్పగా ఈ జాతర మహోత్సవాల నిర్వహణ కోసం కృషిచేద్దామని ఆమె అన్నారు

# ప్రజాభూమి

## జనరల్ 14

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026


# సిఐటియు ఆధ్వర్యంలో కదం తొక్కిన కార్మికులు

ప్రజా భూమి ప్రతిని-చింతూరు

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం చింతూరు లో ఏర్పాటు చేసిన సభ కారం సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.గిరిన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ సమ్మెను ఉద్దేశించి మాట్లాడినారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్లు ప్రవేశపెట్టి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పని గంటల విధానాన్ని మార్చి వేసి దోపిడీ వ్యవస్థను ప్రవేశ పెట్టేందుకే లేబర్ కోడ్లను ముందుకు తెస్తుందన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పేరు మార్చుతూ జి రామ్ జి పేరుతో ఉపాధి పథకాన్ని ఆర్ఎస్ఎస్ కబంధ హస్తాల్లో బంధించే ప్రయత్నం చేస్తుందని దీనికి ప్రతి ఒక్కరు వ్యతిరేకించి ప్రజా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా ఏళ్ల తరబడి వెట్టిచాకిరి చేయిస్తూ బానిసలుగా కార్మికుల బ్రతుకులు




మారుస్తుందని ప్రశ్నించే గొంతుకలను నొక్కేసే విధంగా ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని ఇటువంటి ప్రభుత్వానికి పోరాటాల ద్వారానే గుణపాఠం చెప్పాలన్నారు. మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు మడివి శ్రీదేవి మాటాడుతూ మోడీ పాలనలో కూటమి ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచుతూ ఉందని విద్యుత్ బిల్లులు సవరణ పేరుతో భారం మోపుతుందన్నారు. రోజు రోజుకు నిత్యాసర వస్తువులు పెరుగుతున్నాయని మహిళలకు కూటమి ప్రభుత్వం 18 వేల రూపాయలు అధికారంలోకి వస్తే ఇస్తామని చెప్పిన హామీ మరిచిందన్నారు. 50 ఏళ్లకే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి పింఛను అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరములు కావస్తున్న నేటికీ అమలు చేయలేదన్నారు. యూటీఎఫ్ జిల్లా నాయకులు పండా కృష్ణయ్య మాట్లాడుతూ రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా ఎరువుల సబ్సిడీ కూడా నామమాత్రం గానే ఇచ్చిందని ప్రైవేటీకరణ పేరుతో నేడు విద్యా రంగాన్ని భ్రష్టు పట్టించిందన్నారు. పిల్లలను ప్రభుత్వ బడిలోనే చదివించాలని యు టి ఎఫ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వ బడిలోనే చదవాలి విద్యలో ఎదగాలని కార్యక్రమం ప్రారంభించిందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చదివిస్తూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విద్యాభ్యాసం ఎలా జరుగుతుందో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తూ పాఠశాలలలో తరచూ వెళ్లి పరిశీలించాలన్నారు. అనంతరం ఎర్రంపేట ఆర్టీసీ బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్, అంబేద్కర్ సెంటర్ ఇందిరా , రాజీవ్ సెంటర్ వరకు 400 మంది మహిళలు సిఐటియు జెండాలు పట్టుకొని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొట్టం రాజయ్య, మడకం చిన్నయ్య, మహిళా సంఘం నాయకులు మల్లం సుబ్బమ్మ, అంగనవాడి రంగం, ఆశ వర్కర్స్ రంగం, వెలుగు వివో ఏ రంగం, స్కూల్ శానిటేషన్, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం, విఆర్ఓ రంగం, జిసిసి రంగం నుండి నాయకులు సోడి దుర్గారావు, నూక రత్నం, రవ్వ వీరమ్మ, పుష్ప, సురేష్, రాములమ్మ, కుంజ రామయ్య, సోడి సుబ్బయ్య, స్వామి పాల్గొన్నారు.

## దైవానుగ్రహం భక్తుల జీవితాలను సన్మార్గంలో నడిపిస్తుంది

మన ఊర్రు మన దేశం, ధర్మవీర్ సంస్థ ఆధ్వర్యంలో శివాలయాలకు పూజ సామాగ్రి వితరణ



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

భగవంతుని ఆశీస్సులు జీవితంలో సుఖ సంతోషాలు, మానసిక ప్రశాంతత, మరియు కోరికల నెరవేర్పుకు మూలం, భక్తితో చేసే నిత్య పూజలు, ఆలయ దర్శనాలు, మరియు ధార్మిక ఆచరణల ద్వారా ఆశీర్వాదాన్ని పొందవచ్చు. ఈ దైవానుగ్రహం భక్తుల జీవితాలను సన్మార్గంలో నడిపి, కష్టాల నుండి రక్షణ కల్పిస్తుందని, ధర్మవీర్ సంస్థకు చెందిన విజయ్, మన ఊర్రు మన దేశం సంస్థకు చెందిన నాగర్జున రాజు అన్నారు. మహా శివరాత్రినీ పురస్కరించుకొని రాజమండ్రి మన ఊరు మన దేశం, ధర్మవీర్ సంస్థల ఆధ్వర్యంలో నాలుగు.ముంపు మండలాలు అయిన విఆర్ పురం. కూనవరం. చింతూరు, ఎటపాక ఏజెన్సీ ప్రాంతా శివాలయాలకు మరియు చత్తీస్గడ్ రాష్ట్రం కుంటప్రాంతానికి కూడా రుద్రాక్షలు, తేనే, కాశి గంగాజలం, విభూది, పూజ సామాగ్రి ధర్మవీర్ సంస్థకు చెందిన విజయ్ మన ఊరు మన దేశం సంస్థ నాగర్జున రాజు ఈ సామాగ్రిని వితరణ అందించారు. ఈకార్యక్రమంలో నాలుగు మండలాల మరియు కుంట గ్రామ హిందూ ధర్మ ప్రతినిధులు నోముల శ్రీనివాస్, సవలం రాజేంద్రప్రసాద్, కట్టా సత్యనారాయణ, గోపాలకృష్ణ నాయుడు, తీగల కవిత దంపతులు శివాలయాల ఆలయ చైర్మన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మందపల్లి మందేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు

-సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ బాబు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో ఈనెల 13వ తేదీ గురువారం నుంచి18వ తేదీ బుధవారం వరకు శ్రీ ఉమా మందేశ్వర స్వామి, శ్రీ ఉమా బ్రహ్మేశ్వర స్వామి, శ్రీ ఉమా నాగేశ్వర స్వామి వార్ల వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని దేవస్థానం సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మేళ తాళాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో స్వామి వారి గ్రామోత్సవం, రాత్రి 10 గంటలకు శ్రీ స్వామి, అమ్మవార్ల దివ్య కళ్యాణం దేవస్థానం అర్చకులు, వేదపండితులచే అత్యంత వైభవంగా నిర్వహించ బడుతుందని చెప్పారు. 14వ తేదీ శనివారం అమావాస్య ముందు వచ్చే శని త్రయోదశి పర్వదినం, అలాగే 15వ తేదీ ఆదివారం మహా శివరాత్రి పర్వదినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ పర్వదినాలలో భక్తులు శ్రీ స్వామి వారికి తైలాభిషేకాలు జరిపించుకొని, శ్రీ స్వామి వార్లను, అమ్మవార్లను దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శిగా తోట రామకృష్ణ నియమకం

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు తోట రామకృష్ణను వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఈయన నియామకం సందర్భంలో పలువురు ఆయనను అభినందించారు.

# సార్వత్రిక సమ్మెలో కదం తొక్కిన కార్మికులు

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. మండల కేంద్రం రేకపల్లిలో గల స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి రేకపల్లి జంక్షన్ వరకు భారీ ఎత్తున అసంఘటిత రంగ కార్మికులు ర్యాలీ నిర్వహించారు రేఖపల్లి సెంటర్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నాయకులు ప్రసంగించారు. ఏదైతే అసంఘటిత రంగ కార్మికులకు రావలసిన న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి వారు పండించిన పంటలకు గిట్టుబాటు కల్పించాలని సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కార్యకర్తలు అసంఘటి తరంగా కార్మికులు అంగనవాడి ఆయా రంగాల




సెక్టార్ల పనిచేస్తున్న వివిధ రంగాల అంగన్వాడి ఆశ వెలుగు వారు పాల్గొన్నారు. ఈ సమ్మెకు సి పి యం జిల్లా నాయకులు సున్నం రాజులు మద్దతు తెలిపారు. ఆదివాసి గిరిజన సంగం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, అధ్యక్షులు కారం సుందరయ్య, రైతు సంఘ నాయకులు పంకు సత్తిబాబు, కుంజ. నాగిరెడ్డి ఆశ మండల నాయకులు నూతన, రవణమ్మ, కూర ముత్తమ్మ, శానిటేషన్ నాయ కులు వరలక్ష్మి, వీవోఏ నాయకులు దుర్గ, ఫీల్డ్ అసిస్టెంట్స్ నాయకులు చిలకం శంకరయ్య, ఎం డి ఎం నాయకులు గొంది జ్యోతి, డైలీవెజ్ వర్కర్స్ నాయకులు సోడి దుర్గారావు, ప్రజా సంఘాల నాయకులు పొడియం శ్రీరామూర్తి, గుండిపూడి. లక్ష్మణ్ రావు, కమ్మ చిచ్చు సత్యనారాయణ పీసా నాయకులు సారా పాండురాజు వేటగాని సూరిబాబు, కుంజ నాగిరెడ్డి నాల్లారపు ప్రకాష్ రావు, భారీ సంఖ్యలో అసంఘటిత రంగ కార్మికులు, వివిధ సెక్టార్ల ప్రతినిధులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## రవణం సూర్య ప్రభావతి కుటుంబాన్ని పరామర్శించిన కుంచే రమణారావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

డా.బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అమలాపురం పట్టణం.ఇటివల కాలంలో మృతిచెందిన రవణం సూర్య ప్రభావతి లక్ష్మీకుమారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు మరియు వేగిరాజు సాయిరాజు, తోట శ్రీను,అరిగెల బుజ్జి,రవణం చిట్టిబాబు, గిడుగు భాస్కర్ రావు,మాజీ సర్పంచ్ నక్క సంపత్ కుమార్, నేరేడుమెల్లి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు దాసరి అంజి, విప్పర్తి రమేష్,వి.బాలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదేవరపేటలో 17న మెగా వైద్య శిబిరం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

తాళ్లపూడి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అద్వర్యంలో ఈ నెల 17న అన్నదేవరపేటలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత చైర్మన్ సింహాద్రి జనార్దన్ రావు వెల్లడించారు. ఈ మేరకు కరపత్రిక, బ్యానర్ ను ఆవిష్కరించారు. మానవత సేవ సంస్థ మరియు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఈనెల 17న అన్నదేవరపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా గల అబ్దుల్ కలాం హైస్కూల్లో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ల రద్దు డిమాండ్‌తో దేశవ్యాప్త సమ్మె

## రావులపాలెంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహారం.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఆర్టీసీ, ఎల్ఐసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా జరిగింది. రావులపాలెం ఎంఆర్వో కార్యాలయం వద్ద సభ నిర్వహించి, అక్కడి నుంచి జాతీయ రహదారిపై భారీ ర్యాలీగా కళా వెంకటరావు సెంటర్ వరకు చేరుకుని మానవహారం నిర్వహించారు. సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, యుటిఎఫ్ నాయకులు బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు రామిరెడ్డి, అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షులు వెంకటలక్ష్మి, వీఓఏల జిల్లా అధ్యక్షులు పాము వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక హక్కులను కుదించే విధంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను నాలుగు




కోడ్లుగా మార్చడం వెనుక కార్మిక రక్షణకు ఉన్న అంశాలను తొలగించడమే ప్రధాన ఉద్దేశమని ఆరోపించారు. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో సమ్మె నోటీసు కాలాన్ని 45 రోజులకు పెంచడం, సమ్మె చేసినట్లయితే జీతాల్లో కోతలు విధించడం, యూనియన్ గుర్తింపును రద్దు చేసే అవకాశాలు కల్పించడం వంటి నిబంధనలు కార్మిక వర్గంపై ఉరితాడు వేసినట్లేనని పేర్కొన్నారు. కార్మికుల పోరాటాలను అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టబద్ధ హామీ ఇవ్వాలని, కౌలు రైతులకు రుణాలు అందించాలని, ఉపాధి హామీ పథకంలో 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పోరాటంలో ఐక్యంగా పాల్గొన్న కార్మికులకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మిడ్‌డే మీల్ సిబ్బంది, ఇసుక ర్యాంప్ కార్మికులు, కొబ్బరి సంఘం నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో సమ్మె విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని రామచంద్రపురంలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు, ఐఎఫ్టియు 2, ఆర్టీసీ, రైతు కూలీ సంఘం, ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు.ఈమేరకు గురువారం మార్కెట్ సెంటర్ నుండి భారీ ర్యాలీతో రాజగోపాల్ సెంటర్ కు చేరుకుని అక్కడ మానవహారం చేసి అక్కడ నుంచి పాత బస్టాండ్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈసర్భూా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, ఏఐటీయూసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సత్తిబాబు, ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, ఐ ఎఫ్ టు యు 2 గ్రామ పంచాయితీ నాయకులు రాఘుల రఘువులు , రైతు కూలీ నాయకులు సత్తిబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరాజ్, అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు వీరలక్ష్మి, ఆశ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలక సుభాషిని, ఆర్ టి సి నాయకులు వరలక్ష్మి తదితరులు మాట్లాడుతూ కార్మిక వర్గం మెడకి ఉరితాళ్ళు వేసే విధంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకుని వచ్చి



కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చేందుకే ఈ కోడ్లను తీసుకువచ్చారని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను గురించి కార్మిక సంస్కరణ పేరిట నాలుగు లేబర్ కోడ్ ల గా కుదించడం వెనక ఉన్నా ముఖ్య ఉద్దేశం ఈ చట్టాల్లో కార్మికుల రక్షణకై ఉన్న కొద్దిపాటి అంశాలను కూడా తొలగించడమే అన్నారు .ప్రస్తుతం ఉన్న కార్మిక చట్టాలు సుదీర్ఘ పోరాటాల వలన సాధించుకున్నవేనని అనేక లోపాలు వాటిలో ఉన్న పని ప్రదేశంలో హక్కులు వేతనాలు సామాజిక భద్రత ఆరోగ్యం రక్షణ సంక్షేమం వంటి అంశాల ద్వారా ఎంతోకొంత రక్షణ కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.వీటన్నిటినీ తొలగించి యాజమాన్యాలకు మేలు చేయడమే ఈ లేబర్ కోడ్ల ఉద్దేశ్యమని వీరు అన్నారు. ప్రశ్నించే గొంతుకపై కత్తి పెట్టింది ఈ ప్రభుత్వం కార్మికుల సమ్మెకు సంబంధించి పారిశ్రామిక సంబంధాల కోడ్లో కొత్త నిబంధనలు పొందుపరిచారని అన్నారు .ఈ రూల్స్ ప్రకారం సమ్మె చేయాలంటే 14 రోజుల ముందు సమ్మె నోటిస్ ఇవ్వాలి కానీ ఇప్పుడు ఈ కోడ్ల ద్వారా 45 రోజులు ముందుగా సమ్మె నోటీసు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు .ఇప్పుడు కార్మికులు సమ్మె చేస్తే ఒక్కరోజు సమ్మెకు ఎనిమిది రోజులు జీతం కట్ అవుతుందని యూనియన్ నాయకులను జైల్లో పెట్టవచ్చు యూనియన్ గుర్తింపును, రిజిస్ట్రేషన్ ను రద్దు చేయవచ్చునని అంటే రానున్న కాలంలో పోరాటాలను అణచాలని పాలకవర్గాల కుట్రలో భాగమే లేబర్ కోడ్స్ అమలన్నారు.ప్రశ్నించే కార్మికుల గొంతుకుని నొక్కేయడమే ఈ కోడ్ ల ఉద్దేశం అన్నారు. స్కీం వర్కర్స్ కి కనీస వేతనాలు అమలు చేయాలని, అన్ని పంటలకు గిట్టుబాటు ధరలకు చట్టం చేయాలని, కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని అన్నారు. పాత ఉపాధి హామీ అమలు చేసి 200 రోజులు పని రోజుకు వేతనం 600 చెల్లించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్తిబాబు, సూర్య కుమారి, దుర్గ,జహార లక్ష్మి, వరలక్ష్మి, లెనినా, చంద్రకళ, రత్నకుమారి, నాగరాజు,బాబురావు, సుబ్బారావు, నాగభూషణం భీమశంకర్,ఏఐటియుసి నాయకులు రాము,జి రాజు, మీసాల గోపి, సింగంపల్లి అనిల్, సత్యనారాయణ, ప్రజానాట్య నాయకులు ఎం ప్రేమానందం, వీరబాబు, పిడిఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమశంకరం, ఐ ఎఫ్ టి యు నాయకులు చింతా రాజారెడ్డి, ఐఎఫ్టియు2 రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ మరియు నాయకులు ఎన్. గణేష్, రాంబాబు, ఆటో నాయకులు పార్థు, అంగన్వాడీలు వర్కర్స్ అండ్ హెల్పర్స్,ఆశా వర్కర్స్, మిడ్ డే మీల్ వర్కర్స్, ఆటో కార్మికులు, క్వారీ లారీ వర్కర్స్, ఆర్పీలు, గ్యాస్ డెలివరీ కార్మికులు, మున్సిపల్ వర్కర్స్ పంచాయతీ కార్మికులు లాయర్స్ ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## భీమనపల్లి చౌక దుకాణాలకు సరుకులు సమయానికి పంపిణీ చెయ్యాలి

-పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం



కార్డుదారులకు చౌక ధరల దుకాణాలను నిత్య వసర సరుకులు సమయానికి అందేలా చర్యలు తీసుకొని ఆహార భద్రత చట్ట ప్రకారం నిత్యవసరాల పంపిణీ జవాబుదారీ తనంతో నిర్వహించా లని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ డీలర్లకు సూచించారు గురువారం ఆయన స్థానిక మండల పరిధిలోని భీమన్నపల్లి చౌక ధరల దుకాణం నెంబర్ 12 ను తనిఖీ చేశారు మరియు అదే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డొక్కా సీతమ్మ మధ్యా హ్న పడి భోజనం వడ్డన ఏర్పా ట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ డీలర్లు స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం గమనించడం జరిగిందని వెంటనే ఇకపై సక్రమంగా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో చర్యలు తీసుకో వడం జరుగుతుందని హెచ్చరించారు. విక్రయాల నమోదులో లోపాలు నిర్దేశిత ధరల పట్టిక కొన్ని దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక స్పష్టంగా ప్రదర్శించక పోవడం గమనించడం జరిగిందన్నారు. కొన్ని చోట్ల తూకం యంత్రాలు సరిగా పనిచేయక పోవడం వల్ల వినియోగ దారులకు నష్టం కలిగే అవకాశం ఉన్నట్లు గుర్తించి సరి చేయించడం జరిగింద న్నారు. లోపాల పై సంబంధిత డీలర్లకు నోటీసులు జారీ చేస్తామని జిల్లా పౌర సరఫ రాల అధికారి తెలి పారు. కార్డుదారులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే క్యూఆర్ కోడ్ ద్వారా తెలియ జేయవచ్చున న్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం రుచికరంగా తాజాగా ఉంటుంది లేనిది విద్యార్థినీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం చిక్కి, రాగి జావా సరఫరా జరుగు తుంది లేనిది ఆరా తీశారు.